లలిత కోకిల
అగరు వత్తులు
వాడండి
ఎల్లప్పుడు వాడుటకు అనువైనవని పేరుగాంచినవి
ఎన్.కె.సుబ్బయ్యచెట్టి & సన్సు,
బెంగుళూరు-2.

Reg. No. M 1118

ఆంధ్రపత్రిక

నంపుటం 47 సంచిక 289

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

సోమవారం 23-1-1961 × × × THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

2 GOOD LIFCO BOOKS!

లిటిల్ లిఫ్‌కో డిక్షనరీ
(ఇంగ్లీష్-ఇంగ్లీష్-తెలుగు)
• 628 పేజీలు
• వెల రు. 3.50
• పోస్టుద్వారా రు. 4.65

లిఫ్‌కో ఆంగ్ల స్వబోధిని
(తెలుగులో)
• 504 పేజీలు
• వెల రు. 3.00
• పోస్టుద్వారా రు. 4.00

LIFCO, Madras-17; Damodaram & Co., Appah Bldgs., Madras-1; Venkatrama & Co., Vijayawada & Branches; and Higginbothams, Rly. Stalls.

వ్యవసాయంలో విప్లవం వస్తేగాని వర్తమాన పరిస్థితులు మారవు

జనాభా పెరుగుదలకు అనుగుణముగా వుత్పత్తి అధికం కావాలి

క్షుద్బాధా నివారణకు సహజన సమిష్టికృషి జరగాలని డాక్టరు సిద్దీ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, జనవరి 22: ప్రపంచము ఉద్బాధనుండి విముక్తి కావాలంటే జనాభా పెరుగుదలకు అనుగుణముగా ఆహారోత్పత్తి అధికము కావటం అవసరం అని ప్రపంచ ఆహార వ్యవసాయ సంస్థ ప్రతినిధి డాక్టరు అబ్దుల్ రజాక్ సిద్దీ ఆసియా-ఆఫ్రికా గ్రామ పునర్నిర్మాణ మహాసభలో చెప్పారు.

ఈ మహాసభ చర్చనీయాంశాలలో ప్రపంచ వ్యవసాయ సంస్థవారి క్షుద్బాధా నివారణ వుద్యమంకూడా వుంది.

డాక్టర్ సిద్దీ ఇంకా యిలా అన్నారు: "వ్యవసాయంలో విప్లవం వస్తే తప్ప వర్తమాన పరిస్థితులు త్వరలో మార్పు చెందవు. అందుకు జాతీయ, అంతర్జాతీయ సర్వదేశాల ప్రజలు, వ్యవస్థలు సమిష్టి కృషి చేయవలసివుంది. ఈ కృషి సమన్వయం లోపమే క్షుద్బాధా నివారణ వుద్యమం ప్రారంభ మైంది. ప్రపంచ జనాభా 300 కోట్లలో దాదాపు సగముమంది క్షుద్బాధతో, అర్ధాన్నముతో అవస్థపడుతున్నారు. ఈ శతాబ్దాంతమునకు ప్రపంచ జనాభా 600 లు నుంచి 700 కోట్లవరకు పెరుగవచ్చును. ఇందువలన ఈ సమస్యకు ప్రాధాన్యము ఎక్కువ అయింది. ఆకలి మనుష్యుల ప్రాణాలను తీయుటయే గాక వారిలో ఆత్మగౌరవాన్ని నశింప చేస్తున్నది. యుద్ధానంతరము స్వాతంత్ర్యము సంపాదించుకున్న లక్షలాది జనము ఆ స్వాతంత్ర్యము నిలబెట్టుకోవలసి వుంది.

జపాన్ ఒక హెక్టారు భూమిలో భారతదేశముకంటే మూడు, నాలుగు రెట్లు అధికముగా పండిస్తున్నది. యూరప్‌లో పాలు, మాంసము వుత్పత్తి—టెన్ అమెరికా సమీప ప్రాచ్య దేశాలకంటే నాలుగురెట్లు, ఆఫ్రికాకంటే 7 రెట్లు, దూరప్రాచ్యముకంటే 10 రెట్లు ఎక్కువగా వుంది. ఇటువల అభివృద్ధిలోకి వచ్చిన దేశాలు కూడా యూరప్‌లోకంటే శీఘ్రముగా వుత్పత్తిని అధికము చేయవచ్చు. ఆహార మిగుళ్లు స్వల్పముగా వున్నందున ఆకలి సమస్య పరిష్కారమునకు ప్రయోజనము పరిమితముగానే వుండగలదు. ఉత్తర అమెరికాలో నిల్వవున్న మిగులు 18 కోట్ల టన్నుల ధాన్యాలు ప్రపంచమునకు రెండు నెలలకు మాత్రము సరిపోతుంది. ప్రపంచములో ఆహార మిగులు సాలీనా కోటి టన్నుల వరకు వుంటోంది: ఇది దాదాపు 390 లక్షలమందికి ఒక సంవత్సరము సరిపోతుంది.

ఆకలి, దారిద్ర్యము జోడుగా వుంటూవుంటాయి. ఈ జోడును విడగొట్టాలి" అన్నారు.

ప్రపంచ ఆహార వ్యవసాయ సంస్థవారి క్షుద్బాధా నివారణ వుద్యమమును శ్రీ సిద్దీ వివరించారు.

పోలీస్ నౌకపైకి ఫ్రెంచి నౌక కాల్పులు

పారిస్‌కువార్తాప్రతినిధి అధిక్షేపణ

వార్సా, జనవరి 22: ఆల్జీరియన్స్ సమీపంలోవున్న ఒక పోలీస్ రవాణానౌకను దూసుకొనిపోయేటట్లు ఫ్రెంచి యుద్ధనౌక ఒకటి శతఘ్నులు ప్రేల్చటంపై పోలెండ్, ఫ్రాన్స్‌కు గట్టి అధిక్షేపణ తెలియజేసింది.

ఫ్రెంచి యుద్ధనౌక కాల్పివ తూటాలు, 2950 టన్నుల 'ఒలీవా' అనే ఈ పోలీస్ నౌక వెనకభాగంలో పడ్డాయనీ ఆ సమయంలో సాయుధులైన ఫ్రెంచి నావికులు ఒక అధికారి పర్యవేక్షణలో ఆ నౌకమీద ఉండి తనిఖీ చేస్తున్నారనీ పోలీస్ వార్తాసంస్థ పోస్ట్ తెలిపింది అని పోలీస్ వార్తాసంస్థ పోస్ట్ తెలిపింది.

పోలీస్ ప్రభుత్వ ఆధీనంలోని ఈ ఒలీవా నౌకను ఒక అర్ధగంట తరువాత అవతలికి దాటి పోనిచ్చారు.

ఈ సంఘటనను దర్యాప్తు జరిపించి, అంతర్జాతీయ న్యాయ సూత్రాన్ని ఇంత విపర్యాసంగా ఉల్లంఘించిన దోషులను కఠినంగా శిక్షించాలని పోలీస్ ప్రభుత్వం ఫ్రెంచి ప్రభుత్వాన్ని కోరినట్లు ఒకవేళ ఏదైనా సమస్య సంభవిస్తే పరిహారం కోరే హక్కు తమకు ఉంటుందని విశదం చేసినట్లు పోస్ట్ వార్తాసంస్థ పేర్కొన్నది.

కాసబ్లాంకా రాజ్యాలనుండి కివాకు ఆయుధాల సరఫరా

లుముంబా అనుచరులకు విదేశీ సహాయం అందుతున్నట్లు సమితి వర్గాల ధృవీకరణ

లియోపాల్డ్‌విల్లే, జనవరి 22: కివూ రాష్ట్రంలోని అరుకు కొద్ది రోజుల కితం ఆయుధాలతో నిండిన ఆరు శకటాలు పట్టినాయని నే డిక్కడి ఐక్యరాజ్యసమితి అధికారవర్గాలు వెల్లడించాయి.

ఈ ఆయుధాలు ఎక్కడినుండి సరఫరా అయ్యాయో ఖచ్చితంగా తెలియటంలేదు. కాని ఐక్యరాజ్య సమితివర్గాలు లుముంబా అనుకూలుడైన జనరల్ లుండులా దళాలకు విదేశీ ఆయుధ సహాయం అందుతున్న విషయాన్ని ధృవీకరించాయి.

ఈ ఆయుధ సహాయం కాసబ్లాంకా రాజ్యాలలో ఒకరాజ్యం నుండి అందిందని ఇక్కడి పరిశీలకులు భావిస్తున్నారు.

ఐక్యరాజ్య సమితి శ్రీ లుముంబాపిడుదలను సాధించి కాంగో పార్లమెంటును పునరుద్ధరించవలాని పక్షంలో స్టానిలీలోని లుముంబా అనుకూల ప్రభుత్వానికి సహాయం పంపించాలని ఇటీవల మాస్కోలో సమావేశమైన కాసబ్లాంకా రాజ్యాలు నిర్ణయించాయి.

కర్నల్ మొబుటూ దళాలకూ, మైనే షాంబే దళాలకు వెళ్లియం, దక్షిణ ఆఫ్రికా, పోర్చుగల్ దేశాలనుండి వస్తున్న సహాయాన్ని ఐక్యరాజ్య సమితి అరికట్టలేక పోయినందున తాను విదేశీ సహాయాన్ని విడిగా పొందవచ్చునని నే భావిస్తానని స్టానిలీ ప్రభుత్వానికి ఉంది.

ఈ పరిస్థితుల ప్రస్తుత పరిణామాలను ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ హామర్‌షెల్డ్ కు తెలియచేశారు.

ఓరియంటేల్ రాష్ట్రం నుండి ఈ సంవత్సరం ప్రతి కొనుగోలు చేయటానికి లియోపాల్డ్‌విల్లే కేంద్ర బ్యాంకు పంపిన 24 కోట్ల ఫ్రాంకులనూ స్టానిలీ ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. ఓరియంటేల్ రాష్ట్రంనుండి కొనుగోలు చేయవలసిన ప్రతి సంవత్సరం 100 కోట్ల ఫ్రాంకులుగా అంచనా వేయబడింది.

ఈ ధనాన్ని సైనికుల జీతాలకిందఇవ్వవచ్చునని, అలా జరుగటంవల్ల రాష్ట్రానికి ఆధారభూతమైన ప్రతిపంట వృథా అయిపోతుందనీ భయపడుతున్నారు.

లుముంబా బదిలీకి ట్యునీసియా అసమ్మతి

ట్యూనిస్, జనవరి 22: శ్రీ లుముంబాను లియోపాల్డ్‌విల్లే నుండి కటాంగాకు మార్చినందుకు ట్యునీషియాగా అధ్యక్షుడు శ్రీ హబీబ్ బారీ గ్విబా నిన్న తమ తీవ్ర అసమ్మతిని తెలియజేశారు.

శ్రీ కాళేశ్వరరావు జన్మదినోత్సవం

మంత్రులు, శాసనసభ్యుల శుభాకాంక్షలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 22: సభాపతి పద్మభూషణ్ డాక్టరు అయ్యదేవర కాళేశ్వరరావుగారికి నేటితో 80 సంవత్సరాలు నిండాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థలో పనిచేస్తున్న వీరికుమారుడు డాక్టరు ఎ. మోహన్‌రావు నైజీరియానుండి శెలవు మీద ఇక్కడే వున్నారు.

కొంతమంది మంత్రులు, పార్లమెంటు సభ్యులు, శాసనసభ సభ్యులు, ఇతరస్నేహితులు శ్రీ కాళేశ్వరరావును దర్శించి వారికి శుభాకాంక్షలు అందజేశారు. కేంద్ర మంత్రి డా॥ బెజవాడ గోపాలరెడ్డి కాళేశ్వరరావుగారికి శుద్ధగుదోవతుల జోడును బహూకరించారు.

శాన్‌ఫ్రాన్సిస్కోలో జనవరి 26

భారత స్వాతంత్ర్యదినముగా ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 22: శాన్‌ఫ్రాన్సిస్కోలో జనవరి 26 తేదీని భారత స్వాతంత్ర్య దినోత్సవ దినముగా పాటించవలసిందిగా ఆ నగర మేయరు శాన్‌ఫ్రాన్సిస్కో జిల్లా అధిపతిఅయిన శ్రీ జార్జి క్రిస్టోఫర్ వుత్తర్వు జారీచేశారు.

ఈ సందర్భము న శ్రీ క్రిస్టోఫర్ రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్‌కు, ప్రపంచ ఖ్యాతి నొందిన ప్రధానమంత్రి శ్రీ నెహ్రూకు అభినందనలు తెలియజేశారు.

ప్రచ్ఛన్నయుద్ధంవల్ల అమెరికన్లకు ఏటా 500 కోట్ల డాలర్ల లాభం

బెర్క్లీ (కాలిఫోర్నియా), జనవరి 22: ప్రచ్ఛన్నయుద్ధం పుణ్యమా అని ఏడాదికి 100 కోట్లడాలర్ల లాభం కళ్ళజూస్తూండడం అమెరికన్ పారిశ్రామికులు అంతర్జాతీయరంగంలో ఉద్రిక్తత కొనసాగాలని కోరుకొనడానికి ముఖ్య కారణమని నోబెల్ బహుమానంపొందిన రసాయనిక శాస్త్రవేత్త డా॥ లినస్ పాలింగ్ ఇక్కడ ఒక బహిరంగసభలో వ్యాఖ్యానించారు.

ఒక ప్రముఖపత్రిక భోగట్టాబట్టి అమెరికా రక్షణశాఖ వ్యయం 4100 కోట్లడాలర్లలో, 260 కోట్లడాలర్లు పారిశ్రామికవేత్తలకు లాభంగాను, తిరిగి అంతిసామ్రాజ్య ఉన్నత సైనికాధికారుల అత్యున్నతి పేరనాటకిందా పోతుందని తాను అంచనావేశానన్నారు.

ప్రపంచ వ్యాప్తంగా అమెరికన్ పారిశ్రామికులు పలిబుచ్చే అభిప్రాయాలపై ప్రచ్ఛన్నయుద్ధపు లాభాలప్రభావం కంటె లేకపోలేదని కూడా అణ్వస్త్రపరీక్షల వ్యతిరేకి అయిన డా॥ పాలింగ్ విమర్శించారు.



విదేశీరంగంలో దక్షిణాఫ్రికా జాతి విచక్షణకు సమైక్య ప్రతిఘటన

కొత్తగా పెడ్తున్న కళాశాలలు బహిష్కరించాలని నిర్ణయం

5 లక్షలభారతీయులలో అపూర్వఐకమత్యం

జోహానెస్‌బర్గ్, జనవరి 22: విశ్వవిద్యాలయవిద్యలో జాతివిచక్షణను ప్రవేశపెట్టాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని పతిఘటించటంలో దక్షిణాఫ్రికాలోని దాదాపు 5 లక్షలమంది భారతీయులు సమైక్యంగా పనిచేస్తున్నారు. ఈ ఆందోళనపై ఇక్కడి భారతీయులు చూపుతున్న ఇంతటి ఏకీభావ లోగడ ఏ సందర్భంలోను చూపినట్లులేదు.

దర్బాన్ అఘాతంలోని శాలిస్బరీ ద్వీపంమీద ప్రభుత్వం కొత్తగా ఏర్పాటుచేసిన భారత విశ్వవిద్యాలయ కళాశాలను బహిష్కరించాలని కోరుతూ దక్షిణాఫ్రికా భారతీయ నాయకులు డర్బన్ సమావేశంలో ఆమోదించిన తీర్మానాన్ని ఆచరణలో పెట్టటానికి సన్నాహాలు జరుగుతున్నాయి.

ప్రభుత్వం అనుసరిస్తున్న జాతివిచక్షణ విధానానికి అనుగుణంగా ఈ కళాశాలను నెలకొల్పటం జరిగింది. దీనిని పై నెలలో తెరువవలసి ఉంది. ఇకనుంచి భారతీయవిద్యార్థులు శ్వేతజాతుల విశ్వవిద్యాలయాల్లో ప్రవేశించకుండా ప్రభుత్వం బహిష్కరిస్తుంది. అయితే ఇదివరకే ఆ శ్వేతవిద్యాలయాల్లో చేరి తమ విద్యాభ్యాసాన్ని (కోర్సులను) పూర్తి చేసుకుంటున్న భారతీయవిద్యార్థుల విషయంలో మాత్రం మినహాయిస్తారు. కళాశాలల్లో కొత్తగా చేరదలిచే భారతీయ విద్యార్థులు ఈ నూతన భారతీయ విశ్వవిద్యాలయ కళాశాలలలోనే ప్రవేశించే వీలుంటుంది.

విడివిడిగా ఆఫ్రికన్ విద్యార్థులకు, మిశ్రమ జాలియులైన వర్ణజాతుల విద్యార్థులకు ప్రత్యేక కళాశాలలను ఇదివరకే స్థాపించివున్నారు. కేప్‌టౌన్‌లో వరి జాతుల కళాశాలను, కేప్, నెటాల్, ట్రాన్స్‌వాల్ రాష్ట్రాల్లో మూడు ఆఫ్రికన్ కళాశాలలను ప్రభుత్వం ఏర్పాటుచేసింది.

ఈ కొత్తరకం కళాశాలలను శ్వేతేతరులు తీవ్రంగా ప్రతిఘటిస్తున్నారు. పరిమాణంలో నేమి, ఇతర సదుపాయాలలో నేమి తెల్లవారి విశ్వవిద్యాలయాలతో పోలిస్తే ఇవి చాలా హీనంగా కనిపిస్తాయి.

శ్వేతేతరులు, శ్వేతజాతులకు శాశ్వతంగా హీనమనే ఉద్దేశ్యంతోనే శ్వేతేతరులకు చదువు చెప్పటానికి ప్రభుత్వం యత్నిస్తున్నదని శ్వేతేతరులైన విద్యావేత్తలు విమర్శించి ఉన్నారు.

ఆఫ్రికన్‌లు, వర్ణజాతీయులు తమ తమ కళాశాలలను ప్రతిఘటించిన దానికంటె ఇనుమిక్కిలిగా దక్షిణాఫ్రికా భారతీయులు ఇప్పుడీ నూతన భారతీయ విశ్వవిద్యాలయ కళాశాల పథకాన్ని ప్రతిఘటిస్తున్నారు.

ఈ నూతన భారతీయ కళాశాలను పూర్తిగా బహిష్కరించటమే పరిష్కారమార్గం. ఈ కళాశాలలో ఎవరూ ప్రవేశించగూడదని భారతీయులందరికీ గట్టిగా చెపుతున్నారు.

ఈ విషయాన్ని గురించి చర్చించేనిమిత్తం ఇటీవల డర్బన్‌లో జరిగిన సమావేశంలో మితవాద, వామపక్షాలకు చెందిన దాదాపు 60 భారతీయ సంస్థలనుంచి 200 మంది పైచిలుకు ప్రతినిధులు పాల్గొన్నారు. దక్షిణాఫ్రికా భారతీయులకు ఇంతటి ప్రాతినిధ్యంవహించిన సమావేశం డర్బన్‌లో ఎన్నడూ జరిగి ఉండలేదని భావిస్తున్నారు.

రెండు పోట రాజకీయ సంస్థలకు చెందిన నాయకులు ఒకే వేదికమీద నుంచి ప్రసంగించటం గొప్ప విశేషం. ప్రధానంగా వ్యాపారస్థులకు ప్రాతినిధ్యం వహించే మితవాది నెటాల్ భారతీయ సంస్థ అధ్యక్షుడు శ్రీ ఏ. యం. మూలా, వామపక్షమైన నెటాల్ భారతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ జి. యం. నాయకర్ ఈ సమావేశంలో ప్రసంగాలు చేశారు.

ప్రభుత్వం ఏర్పాటుచేసిన నూతన భారతీయ కళాశాల సలహామండలిలో పని చేయటానికి నిరాకరించవలసినదిగా భారతీయులను, భారతీయుల మిత్రులైన శ్వేతజాతులను కోరుతూ ఈ సమావేశం ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

ఆర్థికాభివృద్ధికి విదేశీ సహాయం అవశ్యకత

పదేళ్లతరువాత అవసరం వుండదని శ్రీ మొరార్జీ విశ్వాసం

న్యూఢిల్లీ, జనవరి 22: ఆర్థిక అభివృద్ధి నిమిత్తము విదేశీ సహాయం పొందనవసరంలేనిస్థితి పది సంవత్సరాల్లో లభించవచ్చునని ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీదేశాయి నేడు తమ ఆశాభావమును వెల్లడించారు.

అనేక అభివృద్ధి పథకాల అమలు నిమిత్తము భారతదేశము అనేక మిత్రదేశాల సహకారమును అర్థిస్తున్నదని ఆయన అన్నారు. నాల్గవ ప్రణాళిక పూర్తి అయ్యేనాటికి ఆర్థికస్థితి స్వయం సంపూర్ణము కాగలదని కేంద్ర ఆర్థిక మంత్రి చెప్పారు.

ప్రణాళిక వారోత్సవమును ముగిస్తూ జాతి గౌరవానికి భంగము కలుగనంతవరకు పరాయిదేశాల సహకారం పొందటంలో దోషమేమీ లేదని శ్రీ దేశాయి అన్నారు. ఇల్లా సహాయం పొందటమును సాధ్యమైనంత త్వరలో ఆపివేసి అవసరములో వున్న ఇతర దేశాలకు సహాయం చేయాలని భారతదేశము కాంక్షిస్తున్నట్లు కూడా కేంద్ర ఆర్థికమంత్రి చెప్పారు.

త్రిచూర్, జనవరి 22: ఇక్కడికి నాలుగుమైళ్ళ దూరంలో చేట్టి పూజా దగర జరిగిన బస్సు ప్రమాదములో ఒక స్త్రీతో సహా ఇద్దరు మరణించారు. 7 గురు గాయపడ్డారు.

సర్దార్ వల్లభ్‌భాయి భవన్

లక్షరూపాయల వసూలుకు నగరకాంగ్రెసు సన్నాహం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 22: సర్దార్ వల్లభ్‌భాయి పటేల్ భవన నిర్మాణమునకు గాను నగరకాంగ్రెసు సంఘము లక్షరూపాయలు వసూలు చేయాలని నిశ్చయించారు.

కెపిడబ్ల్యీరోడ్‌లో నిర్మించే ఈ మూడు అంతస్థుల భవనమును నగరకాంగ్రెసుసంఘ కార్యాలయముగా వినియోగిస్తారు. ఈ ఆస్తి అజమాయిషీకి ఒక ట్రస్టును ఏర్పాటు చేస్తున్నారు.

ఈ సందర్భములో నగర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బి. రామదేవ్ ఉదారముగా విరాళములు ఇప్పించవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఎలిజబెత్‌కు రాజపుతానా గ్రామీణుల సుస్వాగతం

పల్లెపట్టు ప్రజల సమస్యలపై బ్రిటిష్ రాణి ప్రత్యేక శ్రద్ధ

జైపూర్, జనవరి 22: బ్రిటిష్ రాణి రెండవ ఎలిజబెత్ నేడు ఎడింబరో ప్రభువుతో కలసి భారత గ్రామీణప్రాంతాన్ని సందర్శించారు. ఇక్కడికి ఎనిమిది మైళ్ళ దూరంలోఉన్న ఖంకారా గ్రామానికి రాజదంపతులు రాగానే అక్కడ చేరిన జానపద సమూహాలు బహ్మాండమైన స్వాగతం ఇచ్చాయి.

రాణికి స్వాగతమివ్వ వచ్చిన గ్రామీణులు రాజపుతానా సాంప్రదాయాను గుణంగా కన్నుల పండువైన రకరకంగుల మేలిమి దుకూలాలను, ఆభరణాలను ధరించారు. ప్రజాసమూహాలు అత్యధికం కావటంతో దారికి కట్టిన అడ్డంకులు కూడా పడిపోయాయి.

హర్షధ్వానాలతో జేజేలు పలుకుతున్న ప్రజా సందోహంమధ్య రాజదంపతులు మూడువందల గజాల మేర నడచి తమ కారునధిరోహించారు.

జానపదుల మధ్య నడిచే ఈ కార్యక్రమం అసలు కార్యక్రమంలో లేదు. తనకు స్వాగతమివ్వ వచ్చిన గ్రామీణులను చూడాలనే రాణికి మహత్తుగా వారిమధ్య సంచరించాలనేఇచ్ఛకలిగింది. అందుతో భద్రతాధికారులు హడావుడిగా ప్రజల మధ్యకు పరువిడి రాణికి దారి ఇవ్వవలసిందిగా అభ్యర్థించారు.

హృదయ పూర్వక ప్రేమానురాగాలతో గ్రామీణులిచ్చిన సుస్వాగతానికి రాణి ముద్దురాలయ్యారు. అనేక పర్యాయాలు చిరునవ్వులు చిందిస్తూ ఆనందపురస్సరంగా చెయి ఊపారు.

రాణి ఈ గ్రామంలోని సమాజ వికాస కేంద్రాన్ని సందర్శించారు. ఈ కేంద్రం వారు నిర్వహిస్తున్న పరిశ్రమల లోని ఉత్పత్తులు, వివిధ పురోభివృద్ధి కార్యక్రమాలు, పశుగణాభివృద్ధి మొదలగు అంశాలతో కూడిన ఒక సమూనా ప్రదర్శనను కూడా రాణి సందర్శించారు. ఈ పథకాలలో అధునాతన ప్రజారోగ్యసౌకర్యాలు, పశువుల పెంపకంలో శాస్త్రీయ రీతులు, భూసార పరిరక్షణ మున్నగునవి ఉన్నాయి.

ఈ గ్రామంలో మూడువందల కుటుంబాలు ఉన్నాయి. ఈ గ్రామం ఒక సహకార సంఘాన్ని కూడా నిర్వహిస్తూ ఉంది.

రాణి గ్రామంలోని కొన్ని మట్టి కుటీరాలనూ, దుకాణాలను సందర్శించారు. గుడిసెలలోని గ్రామీణస్త్రీలు గృహిణి మధ్యకు రావటం చూసి అత్యంతాశ్చర్యోత్సాహాలను పొందారు. మేలి ముసుగులో ఉన్న ఒక రాజస్థానపు యువతి రాణి అడిగిన అనేక ప్రశ్నలకు సమాధానం ఇచ్చింది. శ్రీమతి విజయలక్ష్మి పండిట్ దుబాసీగా పని చేశారు.

గ్రామీణుల దైనందిన జీవితంలో రాణి అత్యంత సక్తిని ప్రదర్శించారు. ఆయా గ్రామీణులకు ఎన్నెన్ని ఎకరాల భూమి ఉన్నదీ, ఆయా భూములు ఎంతపంట ఇస్తున్నదీ. జానపదులకు గల పశుసంపద, ఆ పశువులు ఎన్ని పాలు ఇస్తున్నదీ, గ్రామీణులు ఏవైనా కూరగాయలు పండిస్తున్నారా, వారు తమ తమ భూములను ఎలా సేద్యం చేస్తున్నారు మున్నగు అనేక విషయాలను రాణి తెలుసుకోవ గోరారు.

రాణి గ్రామమంతా తిరిగారు. ముచ్చటగా అలంకరింపబడిన ఎడ్లజత రాణిని ఆకర్షించింది. ఆ తరువాత రాణి గ్రామంలోని ఆరోగ్య కేంద్రాన్ని, పాఠశాలనూ సందర్శించారు.

గ్రామంలోని స్త్రీలు, శిశువుల సంక్షేమాన్ని పరిశీలిస్తూ ఉండే గ్రామసేవికి (గ్రామానికి అత్తెయ్యి) ని రాణి పరిచయం చేశారు. గ్రామంలో రెండు పారిశ్రామిక కేంద్రాలు ఉన్నాయనీ, ఇందులో ఒక కేంద్రం సబ్బులు తయారు చేస్తూఉందనీ, రెండవ కేంద్రం కసీవిందె దెదకును గాను గాదుతుందనీ రాణికి విన్నవించారు. గోమయం నుండి ఇంధన వాయువు ఉత్పత్తిచేసే రెండుకేంద్రాలు కూడా గ్రామంలో ఉన్నాయని రాణికి తెలియచేశారు.

రాణి గ్రామం నుండి బయలుదేరుతున్నపుడు జనసమూహాలలో అత్యంతానందోత్సాహోద్రేకాలు గోచరించాయి. వారి మధ్యలోనుంచి కొంత దూరం నడవాలని రాణి పట్టుపట్టారు. ఆ వెంటనే ఆమె రహదారిపై కొంతదూరం నడచి ఆ తరువాత గవర్నర్ గుర్‌ముఖ్ మహాల్ సింగ్‌తో కలసి కారును అధిరోహించారు.

ధనికుల్ని మరీ ధనికులుగా చేసే ప్రభుత్వ విధానం

హైదరాబాదు, జనవరి 22:- ధనవంతులు మరీధనవంతులు కావటానికే ప్రభుత్వం కృషి చేస్తున్నదని కేంద్ర రెవన్యూ పౌరవ్యయ శాఖమంత్రి శ్రీ బెజవాడ గోపాల రెడ్డి తెలియజేశారు.

ఇన్నిరకాల పన్నులు విధిస్తున్నప్పటికీ, ఏ వ్యాపారస్థుడూ గూడా పదేళ్ళవాటి తన పరిస్థితి కంటె ఇప్పుడు ఏమాత్రం తగ్గిపోలేదని చూపటానికి తన వద్దనున్న లెఖ్ఖలు ఉన్నాయని గత పార్లమెంటు లిఫ్ట్ హోటల్ వద్ద ఒక విందులో ప్రసంగిస్తూ ఆయన పేర్కొన్నారు.

ధనవంతులు మరింత ధనవంతులు కాకుండా, అదనపుఆదాయాన్ని మొత్తంమీద సమాజ శేయస్సుకు వినియోగింపజేయటానికే పన్నుల విధానం ఉద్దేశింపబడిందన్నారు.

స్వల్ప మూలధనంతో లాభకరమైన పరిశ్రమలు

మీ సిటీలోగాని లేక టౌనులోగాని రు. 10,000 నుండి రు. 50,000 ల మూలధనంతో ఒక పరిశ్రమను ప్రారంభించండి. దీర్ఘకాల వ్యవధి గడువుతో మెంటు అప్పు లభించును. ఏడు సంవత్సరములలో పూర్తిగా చెల్లించు వాయిదాపద్ధతిలో యంత్రసామగ్రి దొరుకును. మేము మీకు విదేశీయ సాంకేతిక సహాయ సమకూర్చగలము. మూలధనమునకు శీఘ్ర, ఎక్కువ లాభం, తర్వాత విస్తరణకు చక్కని అవకాశాలు గలవు. అనుభవం అవసరం. స్కీము కాపీకి రు. 10/- పంపండి.
Industrial Engineers & Co, Chintadripet, Madras 2

మీకు నమ్మకమైన నీలగిరి తైలం కావాలంటే
కేమిల్ బ్రాండ్ వాడండి
అది కల్తీలేనిది
Camel GRANDIS EUCALYPTUS OIL I.P.
S.d.Rao

క్రీడారంగం

దక్షిణ మండలంచే 4 వికెట్లకు 120

258 కి పాక్ "ఆల్ ఔట్": హైదరాబాద్ పోటీ వివరం

హైదరాబాద్, జనవరి 22: పాకిస్థాన్ క్రికెట్ జట్టుతో పోటీచేస్తున్న దక్షిణమండలంటీము నేడు (ఆట రెండవరోజు) మధ్యాహ్నభోజన విరామసమయానికి నాలుగువికెట్ల నష్టానికి 120 పరుగులు గావించింది.

నిన్న సాయంకాలం ఆట ఆరంభించేసరికి పాకిస్థాన్ మొదటి ఇన్నింగ్స్‌లో 258 పరుగులకు 'ఆల్ ఔట్' అయినది. రేపటితో పోటీ సమాప్తి.

ఇతే మైదానంలో కొత్తగా వేసిన 'టర్ఫ్ వికెట్' పై పోటీ జరుగుతున్నది. 20 వేలమంది ప్రేక్షకులు మ్యాచ్‌ని తిలకిస్తున్నారు.

పాకిస్థానీలు 258 పరుగులకే నాలెయ్యవ కలిగినవారంటే మొదటి వికెట్ జంట అయిన అలీముద్దీన్ (35) ఇమియాజ్ ఖట్ (26) కలసి 62 పరుగులు చెయ్యడం, కొద్ద సేపటలలో రెండు జంటలు ధైర్యంగా నిలబడడం కారణాలై వున్నవి.

రెండవ వికెట్ జంట అయిన షయీద్ అహమ్మద్ (27), జావిద్ బర్కీ (46) 48 పరుగులుకలపగా ఎనిమిదవ వికెట్ జంట అయిన ఆలమ్ (36), మజాఉద్దీన్ (26) 44 పరుగులు చేర్చి కలిగారు. బౌలర్ లలో ఆసిఫ్, కిబ్బల్ రజ్వీ, కృపాల్ సింగ్ పాక్ జట్టు సత్వరపతనానికి ప్రధానకారకులైనారు.

ఈసారి కూడా ఫజల్ మహమ్మద్ 'టాస్' గెలుచుకోవడం విశేషం. వరుసగా 11 పోటీలలో నాణెము ఆయన కోరిన వైపు పడింది.

స్కోరు సంగ్రహ స్వరూపమిది:

పాకిస్థాన్: మొదటి ఇన్నింగ్స్-258.

అలీముద్దీన్-35, బట్-26, సయీద్ అహమ్మద్-27, బర్కీ-46, ముష్తాక్ మహమ్మద్-0, జఫార్ ఆల్టాఫ్-ఎనిమిది, షజావుద్దీ 5-26, ఘని-ఎడు, ఆలం-36, ఫజల్ మహమ్మద్-11 (ఔట్ కాలేదు), మునాఫ్-20, అదినపు పరుగులు-16; ప్రభాకరరావు 58 పరుగులకు రెండు వికెట్లు, రజ్వీ 52 పరుగులకు నాలుగు వికెట్లు, కృపాల్ సింగ్ 93 పరుగులకు నాలుగు వికెట్లు సమపరిచాయి.

వికెట్లు పడినదశలు—1-62, 2-67, 3-115, 4-122, 5-123, 6-149, 7-170, 8-214, 9-230.

దక్షిణమండలం: మొదటి ఇన్నింగ్స్-నాలుగు వికెట్లకు 120.

ఆంధ్రప్రదేశ్ టెన్నిస్ పోటీలు

విజయనగరంలో ఫిబ్రవరి 27 నుంచి ఏర్పాటు

హైదరాబాదు, జనవరి 21: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెన్నిస్ సంఘం సంయుక్త కార్యదర్శి శ్రీ ఆలీ అక్బర్ క్రింది వివరాలు ప్రకటిస్తున్నారు:

"ఆంధ్రప్రదేశ్ లాన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలను లోగడ అనుకొన్నట్లు ఫిబ్రవరి ఎనిమిదినుంచి కాక ఫిబ్రవరి 27 వ తేదీనుంచి విజయనగరంలో నిర్వహించేందుకు నిర్ణయం జరిగింది. అక్కడి సిటీ క్లబ్ ఆ పోటీలను పెద్దఎత్తున నిర్వహిస్తుంది. ఎంట్రీలకు గడువు ఫిబ్రవరి 10.

"పురుషులకు ఒక్కొక్కరికి, ఇద్దరిద్దరికి, బాలురకు ఒక్కొక్కరికి, జంటలకు పోటీలు జరుగగలవు.

"భారతదేశంలోని ప్రముఖ ఆటగాళ్ళను విజయనగరం రప్పించేందుకు తీవ్రకృషి జరుగుతున్నది."

విశ్వవిద్యాలయ టెన్నిస్

మద్రాసు, జనవరి 21: ఇక్కడి క్వీన్ మేరీస్ కాలేజి కోర్టులలో జరుగుతున్న అఖిల భారత అంతర్విశ్వవిద్యాలయ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలలో మైసూరు నిరుటివిజేతలు పంజాబ్‌ను 3-2 మ్యాచీలతో ఓడించి సెమీఫైనల్సు చేరుకొన్నది. ఢిల్లీ - మద్రాసు మధ్య జరిగిన రెండవ సెమీఫైనలులో ఢిల్లీది 2-1 మ్యాచీలతో పైచేయిగావుంది.

శ్రీ కసిరెడ్డి వెంకటేశ్వరరావు స్మారక పోటీలు

కొవ్వూరు, జనవరి 19: ఈ సంవత్సరం సంక్రాంతి పండుగల సందర్భంలో కొవ్వూరు ఫుట్‌బాల్ క్లబ్ ఆధ్వర్యమున శ్రీ కసిరెడ్డి వెంకటేశ్వరరావు మెమోరియల్ ఫుట్‌బాల్ పోటీలు జరిగాయి.

జనవరి 9 నుండి 15 వరకు జరిగిన క్రీడోత్సవాలను సెంట్రల్ ఎక్సయిజు సూపర్నింటెండెంటు శ్రీ పి. సోలమన్ ప్రారంభించారు. క్లబ్ కార్యదర్శి శ్రీ ఎస్. చంద్రశేఖర్, ఈ క్లబ్బు మూడు సంవత్సరముల క్రితం స్థాపించబడిననదనియు, ఈ క్లబ్బులో ప్రముఖ పాత్ర వహించిన శ్రీ కసిరెడ్డి వెంకటేశ్వరరావు క్రిందటి డిసెంబరు 16 వ తేదీన అకాల మరణం చెందినందువల్ల ఈ సంవత్సరం నుండి ఆతని పేరు మీదుగా ఫుట్‌బాల్ పందెములు జరుపుటకు నిశ్చయింపబడినదని చెప్పి, పురప్రముఖులు విరివిగా విరాళములు నిచ్చి క్లబ్బును ప్రోత్సహించవలసిందనిగా విజ్ఞప్తి చేశారు.

ఫుట్‌బాల్ పైనల్సు: (ప్ర) కొవ్వూరు 'ఏ', టీము, (ద్వితీయులు) నిడదవోలు టీము: కొవ్వూరు టీము :—(విజేతలు) సి. హెచ్. నరసింహమూర్తి (కెప్టెన్) జి. ఎస్. ఆర్. సి. హెచ్. మూర్తి (రాంబాబు), కె. వి. రామారావు, ఎం. అప్పారావు, ఎస్. రాము, డి. వి. నారాయణ, మహ్మద్ మీరా మొహిద్దీన్ గార్లు. నిడదవోలు టీము (ద్వితీయులు) :—ఎం పి. గ్రీష్మన్, ఎం. సంజీవరావు, జి. హరినాథ్, ఎం. ఎస్. రాజు, మహమ్మద్ సలామ్, మహమ్మద్ మహబూబ్, జి. కె. ఫ్రాన్సిస్‌గార్లు.

అటలు :—హైజంప్ : కె. వి. రామారావు (ప్రథములు), శ్రీ కె. వెంకటేశ్వర్లు, (ద్వి) : లాంగ్‌జంప్ :—ఎం. అప్పారావు (ప్ర), శ్రీ కె. వెంకటేశ్వర్లు (ద్వి), రన్నింగ్ (1 మైలు)—జి. ఎస్. ఆర్. సి హెచ్. మూర్తి (రాంబాబు) (ప్ర), కె. కృష్ణమూర్తి (ద్వి), 400 మీటర్లు :—పి. నారాయణస్వామి (ప్ర), కె. వి. రామారావు (ద్వి), 200 మీటర్లు :—పి. నారాయణస్వామి (ప్ర), కె. శ్రీనివాసరావు (ద్వి), 100 మీటర్లు :—పి. నారాయణస్వామి (ప్ర), కె. వెంకటేశ్వర్లు (ద్వి), స్లో సైకిల్ రేసు 80 మీటర్లు: టి. ఆర్. దత్తు.

స్పెషల్ ప్రైజులు గెలుపొందినవారు: ఫుట్‌బాల్ : జి. సత్యనారాయణ, పి. సి హెచ్. కె. శాస్త్రి, కె. చంద్రశేఖరరావు, అర్గనైజేషన్ : శ్రీ ఎస్. చంద్రశేఖరన్.

కొవ్వూరు రిసెర్వ్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ కె. దామోదరరెడ్డిగారు నిన్న సాయంత్రం క్రీడోత్సవానంతరం విజేతలకు బహుమతులు పంచిపెట్టారు.

విజేతలకు రజిత పాత్రలు బహూకరించారు. ద్వితీయులకు జైహింద్ అర్జున్ క్లబ్బు (కొవ్వూరు) సమర్పించిన రజితపాత్రలు ఇచ్చారు.

ప్రత్యేక బహుమతులు పొందిన వారికి శ్రీ టి. వి. గోపాలకృష్ణంరాజు, శ్రీ మహమ్మద్ జక్రియాబేగ్. రంగనాథుల ధృవుడు, కంతమని భాస్కరరావుగార్లు సమర్పించిన రజిత పాత్రలు బహూకరించారు.

శ్రీ సి హెచ్. కామేశ్వరరావుగారి వందన సమర్పణతో సమావేశం ఆఖరైంది.

పిమ్మట శ్రీ నవుహూరి ప్రేమమూర్తిగారి దర్శకత్వం క్రింద "అనంతం" అనే నాటికను ప్రదర్శించారు.

నూతన సంవత్సరమునకు ఈ క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు :—(శ్రీయుతులు చామర్తి లక్ష్మీవెంకట రమణారావు (అధ్యక్షులు), ఉపాధ్యక్షులు : శ్రీ మైపాల వీరభద్రరావు, మహమ్మద్ జక్రియాబేగ్, గేలం వీర్రాజుగార్లు, కార్యదర్శి సి హెచ్. సుందర కామేశ్వరరావు, ఎ. వెంకటేశ్వరరావు (సహాయ కార్యదర్శి) ఎ. రామకృష్ణరావు (కోశాధికారి), సి హెచ్. నరసింహమూర్తి (కెప్టెన్), జి. ఎస్. ఆర్. సి హెచ్. మూర్తి (రాంబాబు) (వైస్ కెప్టెన్). సభ్యులు :—కె. వి. రామారావు, ఎం. ఎ. కుర్‌దూస్ జి. కృష్ణారావు, డి. వి. నారాయణ, ఎస్. చంద్రశేఖర్, జి. సత్యనారాయణ, కె. కృష్ణారావు, ఎం. అప్పారావు, మహమ్మద్ గఫూర్, ఎస్. రాము.

మద్రాసు మైసూర్లలో స్కూటర్ల ఉత్పత్తి

మోటారు పరిశ్రమాభివృద్ధికై ప్రభుత్వం చేస్తున్నకృషి: మంత్రి శ్రీ షా వివరణ

బొంబాయి, జనవరి 21: మోటారుకార్ల పరిశ్రమలు-వాటి అనుబంధ పరిశ్రమల రంగంలో పటిష్ఠమైన అభివృద్ధికి, పరిశోధనలకు చాలా అవకాశమున్నదని కేంద్ర పారిశ్రామికమంత్రి శ్రీ మనూభాయ్ షా నేడిక్కడ చెప్పారు.

అఖిలభారత ఆటోమోటివ్-వాటి అనుబంధ పరిశ్రమలసంఘం ప్రథమ వార్షికసమావేశంలో ఉపన్యసిస్తూ కేంద్ర మంత్రి శ్రీ షా ఇలా చెప్పారు.

"మోటారుకార్ల పరిశ్రమలు, వాటి అనుబంధ పరిశ్రమలు స్వయంగా సహకార పరిశోధనాసంస్థలను నెలకొల్పే పథకం కూడా శాస్త్రీయ పారిశ్రామిక పరిశోధనామండలి యిటీవల ఆమోదించింది. ఈసంస్థలకు సాలు సరి అయ్యే ఖర్చులో రు 5 లక్షలకు మించకుండా 50%, వాటి స్థాపనకయిన మొత్తం వ్యయంలో రు 15 లక్షలకు మించకుండా 50 శాతపు వ్యయంను విరాళమిచ్చేందుకు కేంద్రప్రభుత్వం అంగీకరించింది. శ్రీ రాలీ చంద్ హీరాచంద్ అధ్యక్షతన ఒక సంఘంనుకూడా 'పరిశోధనామండలి' ఇటీవల నియమించింది. ఈసంఘంలో వివిధ మంత్రిత్వ శాఖల ప్రతినిధులు, మోటారుకార్ల పారిశ్రామిక వేత్తలు ఉన్నారు.

మోటారుకార్ల పరిశ్రమ శీఘ్రాభివృద్ధికి ప్రభుత్వం ఇంతవరకూ కృషి చేస్తూనేఉన్నది. ఈపరిశ్రమకు ఉద్దేశించిన లక్ష్యాన్ని సాధించటానికి మూడవ ప్రణాళికను అమలుపరచడంలో మోటారుకార్ల పారిశ్రామికవేత్తలు పూర్తిగా సహకరించాలని కోరుతున్నాను."

మోటారుకార్ల పరిశ్రమాభివృద్ధిని సమీక్షిస్తూ "మోటారుకార్ల ఉత్పత్తి త్వరితగతిన పెరుగుతున్నది. 1959 లో కుటాయించిన మొత్తానికి సమానమైన మొత్తంతో 1960 లో ఎక్కువ మోటారుకార్లను ఉత్పత్తి చేయగలటం చాలావిశేషము. వేరేవిధంగా చెప్పాలంటే దేశంలో మోటారుకార్ల విడిభాగాల ఉత్పత్తి పెరిగింది" అన్నారు.

1960 లో మోటారుసైకిళ్ళు, స్కూటర్లు, మొదలైనవాటి (అనుబంధ పరిశ్రమలో తయారయ్యేవి) ఉత్పత్తి 1956, 59 లలో కంటె చాలా పెరిగింది. మైసూరులో ఒకటి, పరీదాబాద్‌లో ఒకటి మోటారుసైకిళ్లి కర్మాగారాల స్థాపనకు లైసెన్సులు ఇవ్వబడినవి. ప్రస్తుతము మద్రాసులోని కర్మాగారములోకూడా స్కూటర్లు తయారు చేయబడుతవి. వచ్చే రెండేండ్లలో సాలుసరి రు 20 కోట్లు విలువకు సమానంగా అనుబంధ పరిశ్రమల (మోటారు సైకిళ్ళు వగైరా) ఉత్పత్తిని పెంచాలి" అన్నారు.

బ్రాహ్మణులకు ఉపకార వేతనాలు

ఎర్నాకులం, జనవరి 20: కుల విచక్షణ లేకుండా ఆర్థిక స్థితిగతులబట్టి విద్యార్థులకు ఉపకార వేతనాలు యివ్వవలసిన ఆగత్యం గురించి కేరళ ముఖ్యమంత్రి శ్రీ పట్టంథాను పిళ్లే నేడు యిక్కడ వక్కాణించారు.

స్థానిక ప్రభుత్వ కళాశాల వార్షికోత్సవం అధ్యక్ష స్థానంనుంచి ఆయన ప్రసంగిస్తూ, బీద విద్యార్థులు, సహాయం అవసరమైనవారూ హరిజనులలోను, వెనుకబడిన తరగతులలోను మాత్రమే లేరని, బ్రాహ్మణులు, నాయర్‌లు, క్రైస్తవులలో సయితం కలరని ఆయన అన్నారు.

లఫీర్, విల్సన్‌లకు కడపటి పోటీ

జాతీయ స్నూకర్

బొంబాయి, జనవరి 21: సింహళం ఆటగాడు ఎం. జె. ఎం. లఫీర్ బెంగాల్ ఆటగాడు శ్రీ ఎస్. ఎన్. విల్సన్‌ల మధ్య 5-1 ఫ్రేములతో 66-39, 38-67, 65-19, 70-47, 50-49, 69-27 పాయింట్లప్రకారం పోడించి జాతీయ స్నూకర్ ఫైనల్ చేరుకొన్నారు.

బొంబాయి ఆటగాడు శ్రీ విల్సన్ జోన్స్‌కు, శ్రీ లఫీర్‌కు 25-వ తేదీన ఫైనలుపోటీ జరుగుతుంది.

నిరుడుకూడా వీరుభయులు ఫైనల్లో పోటీచేయగా జోన్స్ గెలుపొందారు.

బందరులో చెడుగుడు పోటీలు

బందరు, జనవరి 18: సంక్రాంతి పండుగ సందర్భంలో బందరుయువజన సంఘం వారు ఖాలేఖాన్ పేటలో చెడుగుడు పోటీలు నిర్వహించారు. 22 టీములు పోటీల్లో పాల్గొన్నాయి.

శ్రీయుతులు టి. అర్జునుడు, టి. సుబ్బులు గార్లు రిఫరీలుగా వ్యవహరించారు.

ఫైనల్సులో విజేతలైన కృష్ణా మెమోరియల్ జట్టు వారికి, రన్నర్సు చంద్రకళా మెమోరియల్ జట్టువారు శ్రీయుతులు రామినేని పిచ్చయ్య, కరింశెట్టి శాస్త్రుల్ గార్లు బహుమతులు సమర్పించారు.

విజ్ఞులు శ్రీయుతులు ఎం. రామచంద్రరావు, కె. వీరాస్వామి, పి. రామమోహనరావు, టి. మాధవరావు, పి. వీరభద్రరావు, ఎస్. వెంకటేశ్వరరావు, డి. ముద్దుకృష్ణారావుగారు.

ఆర్గనైజరు శ్రీ కె. కృష్ణమూర్తి గారు వందన సమర్పణ చేశారు.

సంగారెడ్డిలో కార్యక్షేత్ర సదస్సు

వచ్చే 3 నుంచి ప్రారంభం

హైదరాబాద్, జనవరి 17: ఇక్కడికి 32 మైళ్ళ దూరంలోని సంగారెడ్డి గ్రామంలో ఫిబ్రవరి 3 తేదీ నుండి 6 వరకు 'లోక కార్యక్షేత్రాల' గూర్చి ప్రథమంగా జాతీయ సదస్సు జరుగుతుంది. ఫిబ్రవరి 3 న ముఖ్య మంత్రి శ్రీ సంజీవయ్య సదస్సుకు ప్రారంభోత్సవం చేస్తారు. ఫిబ్రవరి 6వ తేదీ గవర్నర్ శ్రీ సచార్ వందన సమర్పణ చేస్తారు.

జాతీయ సదస్సు కార్యదర్శి శ్రీ చక్రధారి అగర్వాల్ నిన్న ఇక్కడికి వచ్చి, సంగారెడ్డి గ్రామంలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. గ్రామీణ ప్రాంతాలలోని కూలీల ఉపయోగం, అదనంగా ఉద్యోగవసతులు కల్పించటంపై ముఖ్యంగా చర్చ జరుగుతుంది. భారతీ సేవక్ సమాజ్ ఏర్పాటు చేస్తున్న ఈ సదస్సుకు స్వచ్ఛంద సంస్థలు, కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు, భారత్ సేవక్ సమాజ్ ప్రతినిధులు సుమారు 150 మంది హాజరవుతారు.

శ్రీ కె. కృష్ణమాచారి ఎం. యల్. ఎ. అధ్యక్షులుగాను, శ్రీ వి. నారాయణ కరణ్ రెడ్డి కార్యదర్శిగాను తగు ఏర్పాట్లు చేసేందుకు ఆహ్వానసంఘాన్ని ఏర్పాటుచేశారు.

లోక కార్యక్షేత్ర కార్యక్రమ ప్రజల ఆధారాల ఉపయోగించి జాతీయ వికాస కృషిని ప్రోత్సహించేందుకు తీయగుచేసిన జాతీయ ప్రయోగాత్మక పథకం. ఇంతవరకు 75 లోక కార్యక్షేత్రాలను ఏర్పాటుచేశారు. ఈసంవత్సరాంతంలోగా యింకొక 25 క్షేత్రాలను ఏర్పాటుచేస్తారు. మూడవ ప్రణాళికాకాలంలో 600 క్షేత్రాలను నెలకొల్పాలని ప్రతిపాదించారు.

ఆదాయానికి గరిష్ఠ పరిమితి

సింహళ ప్రభుత్వ యోచన

కొలంబో, జనవరి 21: ఆదాయానికి గరిష్ఠ పరిమితి నిర్ణయిస్తూ ఒక బిల్లును ప్రతిపాదించాలని ఆర్థికమంత్రి శ్రీ పెలికన్ డియస్ బండారునాయకే ఆలోచిస్తున్నట్లు ప్రఖ్యాతి ఉదయం పత్రిక "సిలోన్ డెయిలీ న్యూస్" నేడు ప్రకటించింది.

పన్నులు పోయిన తరువాత సాలీనా ఆదాయాన్ని రు 20 వేలకు పరిమితిని చేయదలచారు.

ఈ వార్తపై వ్యాఖ్యానించటానికి అధికారులు నిరాకరించారు.

ఈ పరిమితి పథకము వ్యాపారఖు చేసుకు సేవారికి, ఇతరులకు అందరికీ వర్తిస్తుందని కూడా డెయిలీ న్యూస్ ప్రకటించింది.

అమెరికా విదేశాంగ శాఖ మంత్రి

రస్క్ నియామకానికి సెనెట్ ఆమోదం

వాషింగ్టన్, జనవరి 21: అధ్యక్షుడు శ్రీ జాన్ కెనెడీ పరిపాలనలో విదేశ వ్యవహారాల మంత్రిగా శ్రీ డీన్ రస్క్ నియామకమును అమెరికా సెనెట్ నేడు ఆమోదించింది. మంత్రి మండలి నిర్ణయమునకు లన్నింటినీ సెనేటు ఆమోదించవలసి వున్నది.

దృఢకాయులైన విద్యార్థులు, విద్యార్థినులు సైన్యంలో చేరాలి

రక్షణమంత్రి విజ్ఞప్తి: నిర్బంధ సైనిక సమీకరణ సంకల్పం లేదని వివరణ

న్యూఢిల్లీ, జనవరి 21: దృఢకాయులైన, అర్హతగల విద్యార్థులు, విద్యార్థినులు జాతీయ సైనికదళంలో చేరవలసిందిగా రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణ మీనన్ నేడు కోరారు.

దేశంలోని వివిధప్రాంతాలకు చెందిన 1000 మంది విద్యార్థి సైనికులు నేడిక్కడలాంఛనంగా విద్యాసంచేశారు. ఆఫీసర్ల శిక్షణవిభాగానికి చెందిన 150 మంది విద్యార్థినులు, 40 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్యాసానంతరం రక్షణమంత్రి శ్రీ మీనన్ ఉపన్యసిస్తూ ఇలా అన్నారు:

"దేశరక్షణలో విద్యార్థి సైనికులు ప్రముఖపాత్ర వహించవలసి వున్నది. జాతీయ విద్యార్థి సైనికదళం ప్రయోగాత్మక దశను దాటేసింది. ప్రస్తుతము విద్యార్థి సైనికులు పటిష్ఠమైన విద్యార్థి సైనికవ్యవస్థను నిర్మించుకోవాల్సివుంది. ఆఫీసర్ల శిక్షణపొందిన విద్యార్థులను క్రమంగా శిక్షణయిచ్చే అధికారులుగా నియమించాలి.

ప్రభుత్వం నిర్బంధ సైనికశిక్షణను ప్రవేశపెట్టదు. ఎందుకంటే యుద్ధ సమయాలలోను, ప్రజల్లో తగు ఉత్సాహము లేనప్పుడుమాత్రమే నిర్బంధము అవసరము. ఇంతవరకు జాతీయవిద్యార్థి సైకదళాభివృద్ధికి విద్యార్థులు బాగా ఉత్సాహము చూపుతున్నారు."

బ్రహ్మానందరెడ్డి ఢిల్లీ ప్రయాణం

సంజీవరెడ్డితో చర్చలనిమిత్తం

హైదరాబాదు, జనవరి 22: ఆర్థిక మంత్రి శ్రీ కోసు బ్రహ్మానందరెడ్డి గత రాత్రి ఢిల్లీ వెళ్ళారు. ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనాయకులు శ్రీ సంజీవరెడ్డిని కలుసుకుని మాట్లాడతారు. బహుశః ప్రధానమంత్రి శ్రీ నెహ్రూనుకూడా ఆయన కలుసుకోవచ్చు.

తిరువాతి పంజాబ్ రాష్ట్రంలో శ్రీ బ్రహ్మానందరెడ్డి పర్యటిస్తారు.

హైదరాబాదు, జనవరి 22:— మైసూరు మహారాజా జనవరి 29.న శ్రీశైలం రావలసివున్నది కాని ఆ కార్యక్రమాన్ని వారు రద్దుచేశారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు - ఉ: 7; మ॥ 1-50; సా॥ 7.
ఆంగ్లంలో వార్తలు - ఉ: 8; మ॥ 1-30; సా॥ 6; రా॥ 9]

మంగళవారం, జనవరి 24

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

ఉ. 6—30 కార్యక్రమ వివరణ, 6—40 భక్తిరంజని, 7—15 విజయవాడవలె, 7—45 సంగీత శిక్షణ, 8—15 కిహిం. వా. 8—30, జియాఉల్‌హసన్ : సితార్ వర్‌జవుల్‌పురి.

మ. 12—30 కార్మికుల కార్యక్రమము 1—00 ఉమాశశి భలేరావ్ : భజన్, 1—15 యశోదాబాయ్ గౌడ్ సారంగ్, 1—30 (విజయవాడనుండి రిలే) 2—00 యశోదాబాయ్ : ఖయాల్ భిన్‌పలాసి, 2—10 ఉ. వా. 2—20 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ) 2—50 వాతావరణ సూచన. 3—45 వాతా ఉన్నత పాఠశాలలకు.

సా. 6—00 స్థానికప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 కన్నడ శ్రోతలకు, 7—15 మరాటి శ్రోతలకు సుగమ్ సంగీత్ 7—30 సాహిత్యనందిని: స్త్రీయ వివిత— కథానిక, 7—45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ) 7—50 ప్రసంగం (ఉర్దూ) 8—00 శ్రోతలు కోరిన పాటలు, 8—30 యశోదాబాయ్ : ఖయాల్‌పురియా 8—45 జియాఉల్ హసన్ : సితార్ 9—15 ఉ. వా. 9—30 ఢిల్లీనుంచి రిలే, 10—00 జియా ఉల్ హసన్ : సితార్, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

(49.02 మీటర్లు)

ఉ. 6—30 ఎ వలె.

(30—86 మీటర్లు)

మ. 12—30 ఎ వలె, 2—10 వయొలిన్ : నిలయ విద్వాంసుడు, 2—20 జి. మీనాక్షి, 2—50 వాతావరణ సూచన, 3—45 ఎ వలె.

(60—12 మీటర్లు)

సా. 6—00 ఎ వలె, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—15 (గ్రామస్థుల కార్యక్రమము, 7—30 ఎ వలె, 7—45 వీణ: నిలయ విద్వాంసుడు, 8—00 ఎ వలె, 9—15 బేసిక్ విద్య విధానము: (సంగము), 9—25 విరామ సంగీతం 9—30 ఎ వలె 10—30 వాతావరణ సూచన, (ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ. 6—30 అఖండ గౌతమి (భాషుక) దేశభక్తి గేయము, 6—40 భక్తిరంజని : నారాయణతీర్థులవారి తరంగాలు, 7—15 జి. కె. సుబ్రహ్మణ్యం, 7—45 సంగీత శిక్షణ, 8—15 కిహిం. వా.

మ. 12—30 (హైదరాబాద్‌నుండి రిలే) 1—00 పేరంటం: స్త్రీల కార్యక్రమము, 1—30 జాతీయ రూపక కార్యక్రమము (తెలుగు) 3—30 ఘంటసాల, 3—45 (హైదరాబాద్‌నుండి రిలే) 4—15 వాతావరణ సూచన.

సా. 6—00 స్థానికప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 (హైదరాబాద్‌నుండి రిలే, 7—45 బొమ్మరిల్లు పాటలు, 8—00 జి. కె. సుబ్రహ్మణ్యం, 8—30 కల్పలత (శ్రోతలు కోరిన పాటలు, 9—15 (హైదరాబాద్‌నుండి రిలే), 9—30 (ఢిల్లీనుండిరిలే,) 10—00 నారాయణతీర్థ కథా కాలక్షేపం, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ. 6—55 మంగళగానం, 7—00 తుడిప్పాడలగల్, 7—10 నేటి కార్యక్రమ వివరణ (తమిళము) 7—15 త. వా. 7—30 ఎ. ఎస్. చెంగల్వరాయన్, 8—00 మధుర గీతం.

మ. 12—30 మాధ్యమిక పాఠశాలకు (తమిళం) 1—00 భజన కీర్తనలు, 1—15 వాద్యగోష్ఠి, 1—30 గానమంజరి, 1—40 హిం. వా. 1—50 గీతమంజరి, 2—00 త. వా. 2—10 ఉన్నత పాఠశాలకు (తమిళము) 2—40 వాతావరణ సూచన.

సా. 5—30 ఎ. పద్మనాభన్ 6—05 (ప్రాంతీయ కొయిదిగల్ 6—15 (తిరుచ్చినుండి రిలే), 7—15 త. వా. 7—30 చిత్రగానం, 7—45 తిరుచ్చివలె, 9—00 సంగీత మాల, 9—15 హిందీ పాఠము : పి. వి. చలపతీశ్వరరావు, 9—30 తిరుచ్చివలె, 9—50 తిరుచ్చివలె, 10—00 సంగీతామృతం, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)

(211.3 మీటర్లు)

ఉ. 6—55 ఎ వలె, 7—15 సంగీత మంజరి, 7—30 ఎ వలె.

మ. 12—00 కార్మికుల కార్యక్రమము (తమిళము) 12—30 ఎ వలె, 1—00 ఎ వలె, 1—40 గాన మంజరి, 2—00 మధురగీతం.

సా. 5—30 పాశ్చాత్య సంగీతము, 5—50 స్థానిక ప్రకటనలు (ఆంగ్లము) 6—05 ఎ వలె, 6—15 కార్యక్రమ వివరణ (తమిళము) 6—20 పి. ఆర్. లక్ష్మి 7—15 గోటువాద్యం : నిలయ విద్వాంసుడు, 7—30 అసియావిల్ ఎలుచ్చి (ప్రసంగం (తమిళము) 7—45 ఎ వలె, 9—15 పురుషాళ్వార్ వాచిన (తమిళము) 9—30 ఢిల్లీ నుండిరిలే), 10—00 ఎ వలె 10—30 ప్రసార సమాప్తి.

ప్రజాసోషలిస్టుపార్టీ ఉండేదీ ఊడేదీ ఐదేళ్లలో తేలుతుంది

కాంగ్రెస్‌పై విమర్శలే పనిగాపెట్టుకోక గట్టిగా కృషి చేయాలనికార్యకర్తలకు అశోక మెహతా హెచ్చరిక

అహమ్మదాబాద్, జనవరి 21:— ప్రజాసోషలిస్టుపార్టీ గొప్పనవాలును ఎగురగొట్టుకుంటున్నది. వచ్చేవ్ ఏండ్లలో పార్టీ కార్యకర్తలు చేసేకృషిపై పార్టీ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని ప్రజాసోషలిస్టుపార్టీ అధ్యక్షుడు అశోక మెహతా నేడిక్కడ చెప్పారు.

గుజరాత్ ప్రజాసోషలిస్టు పార్టీ (రెండురోజుల) సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ మెహతా ఇలా చెప్పారు: "వచ్చే 5 ఏండ్లలో ప్రజాసోషలిస్టుపార్టీ చరిత్రాత్మకస్థాయి నైనా అందుకోవాలి లేదా లేకుండానయినా పోవాలి. ఇదే మనకు సవాల్. ఈసవాలును కార్యకర్తలు ఎదుర్కోవలసి వుంది. కాంగ్రెసును విమర్శించడం ద్వారాకాక, కార్యకర్తలు సోమరితనం వదలుకొని పార్టీని పటిష్ఠంచేయటం ద్వారా ఈసవాల్‌ను ఎదుర్కోవాలి. కాంగ్రెసును మర్చిపొండి. పార్టీకి, ప్రజలకు ఎంతవరకు కృషిచేయగలరో యోచించండి." పార్టీ కార్యకర్తల ఉద్దేశించిచిమాట్లాడుతూ శ్రీ మెహతా యింకా యిలాఅన్నారు:

"పార్టీకి ఆశాభంగం కల్గించేవి, మనలోని లోపాలు, సోమరితనం, క్రమశిక్షణ రాహిత్యాలేనని జ్ఞాపకముంచుకోవాలి. మనలో మార్పు లక్ష్యము. గత 3, 4 మాసాల్లో పార్టీ కార్యకర్తల కృషిఫలితంగా ముఖ్యంగా బీహార్, ఉత్తరప్రదేశ్‌ల పార్టీ విభాగాల్లో వచ్చిన మంచి మార్పుకు సంతోషము.

ప్రజాస్వామ్యదేశంలో సామ్యవాద సంస్కరణలు అమలు జరుపడం కష్టమని బర్మా, ఇతర ఆసియాదేశాలవల్ల తెలుసున్నది. ప్రజాస్వామ్యాన్ని త్యాగం చేయకుండా భారత సామ్యవాద సంస్కరణలు చెయ్యదలచుకుంటే ప్రజలు ఐక్యతను కాపాడాలి. సామ్యవాద సంస్కరణల అభిప్రాయాన్ని ప్రజల్లో కల్గించేందుకు పార్టీ కార్యకర్తలు కృషిచేయాలి.

విజ్ఞానశాస్త్రం, టెక్నాలజీల ఉపయోగాలు కొంతమందికి మాత్రమే కాక సంఘానికంతకు చెందటమే సామ్యవాదమని నా భావము.

సామ్యవాదాన్ని ఆమోదిస్తే భారత అభివృద్ధి చెందదని స్వతంత్రపార్టీ చెబుతున్నది. భారత్‌లో పెట్టుబడి విధానంను తిలలిస్తే దేశం చిన్నాభిన్నమవుతుందని ప్రజాసోషలిస్టు పక్ష్యం సిస్తున్నది. విశ్వసించినంతే మాత్రాన ప్రయోజనముండదు. విప్లవశక్తులను తీవ్రంగా ఎదుర్కోవాలి.

చైనా ఆక్రమణలాంటి సమస్యల నెదుర్కోవడానికి ప్రజలు ఐక్యశక్తి నాన్ని సంపాదించుకోవాలి. దేశంలో కీలక పారిశ్రామికాభివృద్ధికి కృషిచేయాలి.

'లావోస్‌ను కొరియా మాదిరి కానివ్వం'

అమెరికా సేనాపతి హామీ

పర్యవేక్షకసంఘం పునరుద్ధరణకు పూనుకోవాలని రష్యాకు బ్రిటన్ సూచన

వియంతియేన్, జనవరి 22: లావోస్‌కు అమెరికా ఇంకా ఎక్కువగా సైనిక సహాయం చేయవచ్చునని, అయితే అది మరో కొరియా కాకుండా నిరోధించటానికి యత్నిస్తుందని ఇక్కడి అమెరికా సైనికబృందం నూతన అధిపతి జనరల్ ఆండ్రూ జె. బాయిల్ నేడు విశదం చేశారు.

అమెరికాకు అనుకూలుడైన జనరల్ భూమిబోనీసవాన్ ప్రస్తుతం అమెరికా చేస్తున్న సహాయం చాలదని భావించే పక్షంలో తాము దానిని హెచ్చించవచ్చునని ఆయన సూచించారు.

లావోస్ ప్రభుత్వం, అంతర్రాష్ట్రీయంగా ఎదుర్కొంటున్న చిక్కులను పరిష్కరించుకు నేటట్లు చేయటమే తమ ఆశయమన్నారు.

జనరల్ భూమి బలపరుస్తున్న బౌన్ ఓమ్ ప్రభుత్వానికి తాము సప్లయి చేసిన ఆయుధాలు పురాతనమైనవనీ కేవలం ఆత్మరక్షణకు మాత్రమే అవి పనికి వస్తాయనీ అమెరికా కొత్తఅధిపతి విశదం చేశారు.

ఒక వేళ సోవియట్ యూనియన్ గనుక కమ్యూనిస్టు అనుకూలురైన తిరుగుబాటుదారులనురకర కాలఅస్త్రాలు ఇచ్చేపక్షంలో తాముకూడా అధునాతనమైన ఆయుధాలను లావోస్ కు సరఫరా చేయవలసి రావచ్చునని ఆయన చెప్పారు.

ఇక్కడ జరుగుతున్న పోరాటంలో ఒక్క అమెరికా పౌరుడు కూడా పాలొని ఉండలేదన్నారు. లావోస్‌లో మొత్తం 235 మంది అమెరికన్ సైనికులు ఉన్నట్లు జనరల్ బాయిల్ వెల్లడించారు.

అంతర్రాష్ట్రీయ సంఘం: రష్యాకు బ్రిటన్ ప్రతిపాదన

మాస్కో, జనవరి 21: లావోస్‌లో శాంతిస్థాపనకు అంతర్జాతీయ యుద్ధ విరమణ సంఘాన్ని తిరిగి పంపాలని బ్రిటన్, సోవియట్ యూనియన్‌కు గట్టిగా ప్రతిపాదించింది.

ఇక్కడి బ్రిటిష్ రాయబారి సర్ ఫ్రాంక్ రాబర్ట్స్, విదేశాంగశాఖ కార్యాలయానికి వెళ్లి సోవియట్ ప్రథమ ఉప విదేశాంగమంత్రి శ్రీరాసిలీ కుజ్నెత్‌సావ్‌కు ఈ ప్రతిపాదనలను మౌఖికంగా తెలియజేసినట్లు ఇక్కడి అధికారవర్గాల ద్వారా తెలియవచ్చింది.

ఇండో చైనాను గురించిన జినీవా సమావేశ సహాధ్యక్షులుగా బ్రిటన్‌కు గత డిసెంబర్ 22 న పంపిన ఒక సోవియట్ లేఖను పురస్కరించుకొని బ్రిటిష్ రాయబారి ఇప్పుడీ ప్రతిపాదనలు అందజేశారు.

యుద్ధ విరమణతోపాటు, భారతదేశము, హాలెండ్, కెనడాలతో గూడిన ఈ అంతర్జాతీయసంఘాన్ని తిరిగి పంపటమే తమ ప్రధాన ఆశయమైనట్లు, ఇతర ప్రతిపాదనలేవీ ప్రస్తుతం బ్రిటన్‌కు ఇష్టం లేనట్లు సర్ రాబర్ట్స్ తెలియజేశారు.

ఈ సంఘాన్ని పునరుద్ధరించాలన్న ప్రతిపాదనను శ్రీ నెహ్రూ ప్రప్రథమంగా సూచించి ఉన్నారు.

దక్షిణ లావోస్‌లో ఉత్తర వియత్నామ్ పటాలాలు

వియంతియేన్, జనవరి 21: దాదాపు మూడు వేలమంది దాకా ఉన్న మూడు ఉత్తర వియత్నామ్ పటాలాలు దక్షిణ లావోస్‌లోని సవన్నఖేట్, సరవనే రాష్ట్రాల్లో ప్రవేశించినట్లు లావోస్ ప్రభుత్వం నేడు తెలియజేసింది.

ఇన్నాళ్లకు స్వగృహంలో ఐక్యమత్యం

స్వగ్రామంలో పౌరులసన్మానం

గాట్లిన్‌బర్గ్ (టెన్నిస్సీ), జనవరి 22: అధ్యక్షుడి భవనంలో ఎనిమిదేళ్లు గడిపి ఇప్పుడుమూలూలు పోగుడైపోయిన శ్రీ ఐజాక్ హోవర్ గత రాత్రి ఇక్కడకు (స్వగ్రామానికి) తిరిగివచ్చారు. పుర ప్రజలు ఘనంగా స్వాగతమిచ్చారు.

అమెరికా అంతర్యుద్ధ కాలంలో రణరంగమైన ప్రదేశానికి ఎదురుగా ఎత్తయిన ప్రదేశంలోవున్న ఈచిన్న పట్టణం ప్రజలు ఒక హోటలులో ఐకదంపతుల గౌరవార్థం విందు చేశారు.

ఐక దంపతులు స్వగృహంలో స్థిరపడడం వారిజీవితంలో ఇదే మొదటిసారి.

న్యూఢిల్లీ, జనవరి 20: స్టాండర్డు వాక్యూమ్ రిఫైనింగ్ కంపెనీ యాజమాన్యులు వారి కార్మికులకు 1956 సంవత్సరంలో అలవెన్సులు లేకుండా గ్రేడులు వేయటాన్ని బోనస్‌గా యివ్వవలసినదని నిర్ణయించిన బొంబాయి పారిశ్రామిక న్యాయస్థానం తీర్పు సక్రమమేనని [illegible] తీర్పునిచ్చాయపట్టింది.

హరిజన శాసన సభ్యుల మహాసభ

ఫిబ్రవరి 4 న ప్రారంభం: జరిగిన ఏర్పాట్లు సమీక్ష

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 22: అఖిలభారత హరిజన (షెడ్యూల్ తెగలు, కులాల) శాసనసభ్యుల మహాసభ ఆహ్వానసంఘం గురువారం నాడు యిక్కడ సమావేశమై ఏర్పాట్లన్నీ నిర్ణయించింది. కేంద్ర సమాచారశాఖ ఉపమంత్రి శ్రీ వి. యస్. మూర్తి అధ్యక్షత వహించారు.

షెడ్యూల్ కులాల తెగల శాసన సభ్యులు, యం. యల్. సీలు; ప్రముఖ నాయకులందరూ సమావేశానికి హాజరయ్యారు.

చరిత్రాత్మకమైన అఖిలభారత హరిజన గిరిజన శాసనసభ్యుల మహాసభకు ఫిబ్రవరి 4 వ తేదీ ఉదయం 11 గం॥ కు ప్రధాని నెహ్రూ ప్రారంభోత్సవం చేస్తారు. కేంద్ర సమాచారమంత్రి శ్రీ జగజీవన్‌రామ్ అధ్యక్షత వహిస్తారు. ఫిబ్రవరి 5 వ తేదీ హరిజన గిరిజన కార్యకర్తల సదస్సుకు కేంద్రమంత్రి శ్రీ వి. యస్. దాతార్ ప్రారంభోత్సవం చేస్తారు. మైసూరుమంత్రి శ్రీ యస్. బాజయ్య అధ్యక్షత వహిస్తారు. శాసన సభ్యుల మహాసభ, సదస్సు—రెండూ సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో జరుగుతవి.

జార్జి చక్రవర్తినాటి దేరానగరే నేడు రాణి దర్శిస్తున్న ఢిల్లీనగర్

న్యూఢిల్లీ, జనవరి 22: బ్రిటిష్ రాణి భారతదేశంలో పాదమోపిన ఈతరుణంలో, చిరస్మరణీయమైన ఒక క్రతువు చూసుకుంటే, 1911 లో 5 వ జార్జి చక్రవర్తి దంపతులు ఢిల్లీలో పట్టాభిషేక మహోత్సవానికి వచ్చినప్పటికీ ఇప్పటికీఎంతో వ్యత్యాసం గోచరిస్తుంది.

నేడు ఎలిజబెత్ రాణి న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవనంలో విడిదిచేశారు. ఈ భవనంలో 345 గదులు వున్నాయి. మహోన్నతమైన సచివాలయ భవనాలు మనోహరమైన పార్లమెంటు భవనం, పామింగ్ పేంటర్, కౌనట్ ప్లేస్, నేడు న్యూఢిల్లీని కన్నుల పండువుగా అలంకరిస్తున్నాయి. జార్జిచక్రవర్తి ఆనాడు ఢిల్లీ వేంచేసినప్పుడు, 'న్యూఢిల్లీ' ఉద్భవించనేలేదు. కలకత్తా నుంచి ఢిల్లీకి ప్రభుత్వ కార్యాలయాన్ని తరలించటానికి నిర్ణయమైందని తొలి సారిగా కొరవేడ్ దర్బారులో చక్రవర్తి వెల్లడిచేశారు. తర్వాత మూడు రోజులకు, అనగా డిశంబరు 15 న, 'న్యూఢిల్లీ' నగర నిర్మాణానికి వారు శంకుస్థాపన కావించారు. ఈనాటి వైభవం ఆనాడు ఢిల్లీలో మచ్చుకైనా లేదు. 'రిడ్జ్' ప్రాంతంలోని 25, 30 చ. మైళ్ల స్థలంలో గుడారాలుపఱచి చక్రవర్తికి స్వాగతమిచ్చారు. రాజ కుటుంబం, ఆనాటిరాజులు, కేంద్రప్రాంతీయప్రభుత్వాధికారులు, అందరూ తెల్లని కాన్వాస్ గుడ్డతో నిర్మింపబడ్డ జేరాలలో విడిదిచేరారు. సమకాలీన రచయితలు ఆనాటి కోలాహలాన్ని సముచితంగా అభివర్ణించారు.

ప్లాగ్ స్టాఫ్ టవర్‌కు పడమరగా చక్రవర్తి గుడారం నిర్మించారు. చక్రవర్తికి విందు ఏర్పాటు చేసిన విశాలమైన ప్రభుత్వ 'పామైనా'లకు కుడివైపున చక్రవర్తి అనుచరులకు జేరాలు వేశారు. ఎదుగుదారున్న వలయాకారపు ప్రదేశంలో, రాజచిహ్నమైన జండా ప్రతిష్ఠింపబడి వున్నది. పూలు, మొక్కలతో మైదానం శోభాయమానంగా వున్నది. ఈ గుడారాల లోపలి భాగంలో అలంకరణకు, భారతసత్రాలానికి, సామ్రాజ్యానికి చిహ్నాలైన తేలికై, ముదురు నీలం రంగు, గులాబీరంగు పుష్పాలు వుపయోగించారు. చక్రవర్తి దర్బారు గుడారానికి విశ్రాంతి గది, డ్రాయింగు రూం, తదితర గదులలో గులాబీ రంగుతోనూ అందంగా అలంకరణలు చేశారు.

మనోహరమైన తేలికరంగులతో చక్కని తివాసీలు వాటికి తగిన కుర్చీలు సోఫాలతోనూ. కళానైపుణ్యం వెదజల్లే వస్తువులతోనూ గదులన్నింటినీ చేదుకగా అలంకరించారు. ప్రసిద్ధ చిత్రకారులు రచించిన కమనీయ దృశ్యాలను గోడలకు వ్రేలాడదీశారు. కలకత్తా స్కూలు ఆఫ్ ఆర్టు నుంచి, మణిపూసలవదగిన రెండు కళాఖండాలను తెచ్చి తెరలుగా వుపయోగించారు. వీటిమీద భారతదేశంలోని రకరకాల రంగు ఈకల పక్షులు, సెమర్లను అత్యద్భుతంగా చిత్రించారు.

భారతదేశ చక్రవర్తుల గుడారాలలో ప్రాచ్యదేశ వైభవం అంతా భాగులు దీర్చి నించుంది. హైదరాబాదు నవాబు జేరా గూర్చి, కాశ్మీర్ మహారాజు జేరా గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాల్సివుంది. హైదరాబాదు నవాబుకు వేయబడిన గుడారం, ముందరిభాగంలో విలాసంగా అందచందాలు సమకూర్చబడిన బహిరంగస్థలంతో సువర్ణ కాంతులతో తీర్చిదిద్దుకున్న అలంకారాలతోనూ వేడుక చేసింది. సగిషీ చేసిన పట్టు దిండ్లు, కాశ్మీర్ నివాసీలు భారతదేశ కళాకారుల పుణ్యానికి తార్కాణాలుగా నిలచాయి.

కాశ్మీర్ మహారాజు గుడారంలో ముందరి భాగాన్ని కాశ్మీర్ పనివాడితను వెదజల్లే వస్తు సముదాయంతో కన్నులపండువుగా అలంకరించారు. దీపాలకాంతిలో ఈ వైభవాన్ని చూడటానికి రెండుకళ్లు చాలవు.

రాకపోకలు జరిగే సింహద్వారం అందమైన పనితనాలతో నల్లని చెక్కతో చేయబడి, మధ్యలో వున్నది.

ఇప్పుడోదగ్గ మరోవిశేషం ఏమంటే, ఆనాడు దర్బారుప్రాంతంలో ప్రత్యేకంగా రైల్వేసర్వీస్ నడిపారు. దీంతో రద్దీ చాలావరకు తగి పని తేలికయింది. ఇందుకుగాను విశాలమైన ప్లాటుఫారమ్‌లతో కింగ్స్‌వే రైలుస్టేషను ఏర్పాటు చేశారు. ఆ సమయంలో ఢిల్లీ నుంచి రోజుకు 150 రైళ్ళు గాకపోకలు సాగించినప్పటికీ ఎటువంటి ప్రమాదాలు జరుగలేదు.

ప్రత్యేక తింతితిపాలా సౌకర్యాలు చేయబడినవి. 11 మంది వున్నతాధికారులు, 200 మంది గుమస్తాలు అమిత శ్రద్ధతో తమపని సక్రమంగా నిర్వర్తించారు.

పని తొందరగా సాగటానికి ప్రత్యేకంగా కొంతమందిని నియమించుకోవటం కూడా జరిగింది. మిలిటరీ, సివిల్ క్యాంపుల మధ్యలో కింగ్స్‌వే రైల్వే స్టేషనుకు సమీపంలో తపాలాశాఖ ప్రధాన కార్యాలయం వున్నది. ముఖ్య గుడారాలన్నింటిలోనూ ఒక్కొక్క తపాలాపెట్టె చొప్పున మొత్తం 125 అమర్చారు. రోజుకు బట్వాడా చేయవలసిన వస్తువులు దాదాపు 50,000 వుండేవి. ప్రాంతీయ భాషలన్నింటిలో వ్రాసిన వస్తువులు అనేకం వుండేవి. ఇందుకోసం ప్రత్యేకంగా నియమింపబడ్డ గుమస్తాల సహాయంతో, నిరీక్షణమయంలో బట్వాడా చేసేవారు.

దర్బార్ ప్రాంతంలోని వారి సౌకర్యార్థం తొమ్మిది సైనిక తంతి కార్యాలయాలు ఏర్పాటు చేయబడ్డాయి. కలకత్తా, బొంబాయి, ఆగ్రా, కంచీ మొదలైన ముఖ్యకేంద్రాలతో ప్రధాన కార్యాలయమును కలిపి చేశారు.

ఈ ప్రాంతంలో విద్యుద్దీపాలు అమర్చడానికి 7,500 స్తంభాలు నాటారు. 750 మైళ్ళ తీగెను వాడారు.

ఈసందర్భంలో ఒకప్రత్యేక పసువుల కొట్టంకూడా ఏర్పాటుచేశారు. రోజుకు 25,000, 30,000 పౌన్లపాలు సరఫరా చేయటానికి 2000. పశువులకు ఇందులో పోషణ జరిగేది.

ప్రత్యేకంగా చక్రవర్తి దంపతుల ఉపయోగార్థం వారి గుడారంలో భారతి, యూరోపియన్ అవుటతో కూడిన ఒకప్రత్యేక పశువుల శాల వేశారు.

ఆల్జీరియా ప్రజోద్యమం

ఆసియా, ఆఫ్రికామద్దతు: కృశ్చేవ్ సందేశం

కైరో, జనవరి 22: ఆల్జీరియాలో ప్రజల స్వాతంత్ర్యోద్యమాన్ని, కాంగోలో సుస్థిరతకు ప్రజలు సాగిస్తున్న ఆందోళనను బలపరచే మార్గాలుగురించి నిన్న నిక్కడ జరిగిన ఆసియా, ఆఫ్రికా సమైక్యతాభివృద్ధి సంఘం ప్రత్యేక సమావేశంలో చర్చ జరిగింది.

కాంగో, ఆల్జీరియాలలో సామ్రాజ్యవాదుల కుటిలతను ఖండిస్తూ సోవియెట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్ పంపిన సందేశాన్ని సభలో చదివి వినిపించారు.

సంయుక్త అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ నాసర్, గినీ అధ్యక్షుడు శ్రీ సెకూటోరే, చైనా ప్రధాని శ్రీ చౌఎన్‌లై, మొరాకోరాజు మహమ్మద్ కూడా సందేశాలు పంపారు.

ఫ్రెంచి ప్రభుత్వం ఉత్తర్వు

పారిస్, జనవరి 21: ఆల్జీరియాలో అధికార వికేంద్రీకరణకు ఫ్రెంచి ప్రభుత్వం ఐదు ఉత్తర్వులను జారీచేసింది. ఇంతవరకు ఆల్జీర్స్‌లోని డెలిగేషన్-జనరల్ వహిస్తున్న అధికారాలు 12 ప్రాంతీయశాఖలకు ఈ డిక్రీల పరంగా బదిలీకాగలవు.

జనవరి ఎనిమిదవ తేదీన ప్రకటించిన రిఫరెండం నియమావళిలోని ఒక నిబంధన ననుసరించి పైడిక్రీలు జారీచెయ్యబడినవి.

ఆల్జీరియాలో ప్రజాపాలనకు నాందిగా స్వయం నిర్ణయాధికారం యివ్వవలెనా, లేదా అన్న అంశంపై జనవరి ఎనిమిదవ తేదీన జనావళి తీసుకొన్న విషయం పాఠకులకు విదితమే. అట్టి అధికారం యివ్వవలెనని వోటర్లు అత్యధిక సంఖ్యలో కోరినవిషయంకూడా పాఠకులకు తెలిసినదే.

గత 24 గంటలలో ఫ్రెంచి సైన్యం తీసుకొన్న చర్యలలో 14 మంది ఆల్జీరియన్ విప్లవకారులు నివాసులైనారని, లేదా గల్లంతుఅయినవారని ఫ్రెంచి సైనికాధికారులు నేడిక్కడ ప్రకటించారు.

ఉత్తర ఆల్జీరియాలోని టెజిజ్ జూ పటణం పెద్దబజారులోని రోటెలదుకాణాలు రెండింటిలో బాంబులు పేలగా యిద్దరు యూరోపియను స్త్రీలు, ఒక యూరోపియనుపాప, మరినలుగురు మరణించారని, 24 మంది గాయపడ్డారని ఇక్కడకు వార్త చేరింది.

పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ మీ పరిస్థితి దర్శనుసరించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీగ్రామాయు తేదీ, పేరు వివరములున్నూ, మీ పరిస్థితుల చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపండి. జ్యోతిషశాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోని మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచి చెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము. పగ నేరిగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధిని జేపములు, లాటరీ, అకస్మాత్ద్రవ్యలాభము మొదలగువానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి గు. 1-25 న. పైలకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి.పి. ఛార్జీలు ప్రత్యేకం). గుప్తక్రమము లేదైనా వున్నయెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము. వివరములకు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భాగట్లా మీకు తృప్తిగా లేనియెడల పైకము వాపసు. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. Dev Dutt Shastri, Raj Jyothish (AP-3) JULLUNDUR CITY.

ది మద్రాసు సర్కిల్ పైపు డీలర్సు అసోసియేషన్ లిమిటెడ్

(బి. సి. బి. అల్కథీన్ పైపులకు మరియు అల్కథ్లాన్ ఫిట్టింగులకు దక్షిణ ఇండియాలో స్టాకిస్టులు.)

6, అర్మీనియన్ వీధి, మద్రాసు-1.

టెలిఫోన్: 3901, 3902 & 3903. టెలిగ్రాం: 'GALVANIZE'

"ఆల్కథీన్" పైపులు

"ఆల్కథ్లాన్" ఫిట్టింగులు

ప్లంబింగ్ పనులకు, చన్నీటి సర్వీసులకు పాదుపుతో, తేలికగా వాడుటకు తగినవని కనుగొనబడినవి. ఇవి మా హెడ్ ఆఫీసునందు, మా బ్రాంచీలలోను సిద్ధముగా లభించును.

మీకు అవసరమైన పైపులకు, ఫిట్టింగులకు, మీకు సమీపమందున్న యీ క్రింది మా బ్రాంచీలలో విచారించ గోరదమైనది.

బ్రాంచీలు:

సికిందరాబాద్ - దండూ బిల్డింగ్సు, 1-రాష్ట్రపతి రోడ్, సికిందరాబాద్
బెంగుళూరు-చాకర్ బిల్డింగ్సు, సిల్వర్ జూబ్లీ పార్క్ రోడ్, బెంగుళూరు-2
కొచ్చిన్ - 4/6, బజారు రోడ్, మట్టాంచేరి, కొచ్చిన్.
మంగుళూర్ - టి. ఎస్. నెం. 16/764, బందర్ రోడ్, మంగుళూరు.
విజయవాడ- గోగినేని బిల్డింగ్స్, రంగయ్యప్పారావు వీధి, విజయవాడ-1
కోయంబత్తూరు - 4/2, టేస్ కోర్స్ రోడ్, కోయంబత్తూరు-1.

From DISCOMFORT TO RESTFUL SLEEP

Joshina

జోషీనా జలుబువల్ల గలుగు ఒళ్ళు నొప్పిని, జ్వరమును పోగొట్టును. విశేష వైద్యానుభవంచే ఇది జలుబు, గొంతునొప్పి, పైత్యాతిసారములకుగలుగుబాధలకు నమ్మకమైన ఔషధం. నిరపాయముగా, శీఘ్రముగా పనిచేయును.

జోషీనా శీఘ్రముగా శాంతి నివారణ నిచ్చును.

Hamdard DELHI - Kanpur - Pune

GAYN:542

నెహ్రూ విధానాలపై రంగా తీవ్రవిమర్శ

మేడిచల్ సభలో స్వతంత్ర పార్టీ ఆశయాల వివరణ

హైదరాబాద్, జనవరి 22: మహాత్మాగాంధి మట్టిలోనుంచి మనుజుల్ని సృజిస్తే నెహ్రూ మనుషుల్ని మట్టి చేసివేస్తున్నాడని స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్. జి. రంగా మొన్న గురువారంనాడు మేడిచల్‌లో ఉపన్యసిస్తూ అన్నారు.

ఆవూళ్లో జరిగిన బహిరంగ సభలో శ్రీ రంగా ఇట్లా ఉపన్యసించారు: మహాత్మాగాంధి ఏపని చేసినా త్రికరణశుద్ధిగా చేయాలనేవారు. కాని నెహ్రూ తలోచేదొకటి, చెప్పేది ఇంకొకటి, చేసేది మరొకటి. అటువంటి మనిషిని నమ్మి వ్యవహరించటం చాలా ప్రమాదకరం. తన విధానాలను ఆచరణలో పెట్టటంలో పూర్తిగా విఫలుడైన విషయం నెహ్రూకు బాగా తెలుసు. కాని అమాట ఒప్పుకోడు. పైగా తప్పులు కప్పిపుచ్చుకునేందుకు కొత్తసిద్ధాంతాలు తెచ్చిపెడతాడు. మహాత్మాగాంధి మట్టినుంచి మనుజుల్ని సృజిస్తే నెహ్రూ అవినీతినీ, నైతికపతనాన్ని ప్రేరేపించి, ప్రోత్సహించి మనుషుల్ని మట్టిచేసి వేస్తున్నాడు.

వ్యాపారస్తులు, రైతులు, చేతివృత్తుల వారు మొదలైన స్వయం నియోజకవృత్తులవారు తమకుతాము పెరవు ఏర్పరచుకోవటమేకాక, ఇతరులెందరికో జీవనోపాధి కల్గిస్తున్నారు. ఆరీత్యా నిరుద్యోగతను తగ్గించటానికి తోడ్పడుతున్నారు. నిజానికి అట్టివారికి ప్రోత్సాహం ప్రోద్బలాలు ఇవ్వటం ప్రభుత్వం యొక్క పవిత్రకర్తవ్యం. కాని మన ప్రభుత్వం ఏమి చేస్తోంది? జాతీయం చేసివేతల మంటూ కోరినందరిని నౌకర్లుగా, కూలీలుగా మార్చివేయ ప్రయత్నిస్తోంది. ఇందువల్ల ఈ వివిధవృత్తుల వారిలో నిరుద్యోగతి హెచ్చి, అసలే ప్రబలంగా వున్న ఆ సమస్య మరింత పెద్దదయేటట్లు చేస్తుంది. ఈ 80 కోట్ల స్వయం నియోజకులను నౌకర్లుగా, కూలీలుగా మార్చటమనేది దురాశతోపైన విషయం. కాంగ్రెస్ పార్టీయొక్క ఇటువంటి ఆత్మహత్యా సదృశ విధానాలను స్వతంత్రపార్టీ ప్రతిఘటిస్తుంది. మానవసౌఖ్యం ఎప్పుడూ కూడా స్వతంత్రంగా వుండాలని అనుకోవటమే. ఎవరి శక్తి మేరకు వారు జీవించ కలిగి వుండాలి. ఇప్పుడు అధికారంలో వున్న పక్షంవారి జాతీయీకరణ విధానం పూర్తిగా వ్యతిరేకం. ఈ విధానం జనాన్ని జీతగాళ్లుగా, నౌకర్లుగా కూలీలుగా చేసివేస్తుంది.

నెహ్రూ జాతీయాభివృద్ధిమండలి అంటూ ఒకటి ఏర్పాటు చేశారు. అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులూ అందులో సభ్యులు. కాని నెహ్రూ నొక్కివచ్చిన తీవ్రవాదే. తనకు నోచినవీ, నచ్చినవీ వారందరూ ఒప్పుకొనేటట్లు చేస్తున్నాడు. నెహ్రూ విప్లవ ఆచరణసాధ్యం కాని, అనుచిత విధానాలతో ప్రజలందరి కళ్ళూ కప్పి మాయ జేస్తున్నాడు.

భూసంస్కరణల పేరిట రైతుకు నష్టం

తర్వాత ప్రదేశ్ స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ టి. రామానందారెడ్డి ఉపన్యసిస్తూ సహకారసేద్యాన్నీ, ప్రభుత్వ వ్యాపారపద్ధతినీ గుప్పుమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం భూసంస్కరాలు పేరిట రైతులకు నష్టదాయకమైనపనులు చేస్తోందనీ, వాటివల్ల ఫలసాయం పెగుగకబోగా తగ్గిపోతుందనీఅన్నారు. భూమికి గరిష్ఠపరిమితి నిరియించటం ద్వారా భూములు ఛిన్నాభిన్నం అయిపోవటం, తరతరాలుగా వస్తున్న సమిష్టి కుటుంబవ్యవస్థ విచ్ఛిన్నం కావటం జరుగుతుందన్నారు.

కాంగ్రెస్ వారు ఎన్నికలపట్ల అనుసరిస్తున్న ధోరణే అనీతికరంగా వున్నది. ఇద్దరిలోనూ వారు ఎన్నికల ఖర్చులకు వోట్లు పోగు చేశారు. అంటే అది ఒక విధంగా వోట్లను కొనటమే అవుతుంది. స్వతంత్రపార్టీ ఇటువంటి దుష్టపద్ధతులను అనుసరించదు. నిర్మాణాత్మకమైన తన సిద్ధాంతాలమీద ఆధారపడుతుంది. ప్రజల వ్యక్తిగత హక్కులను పరిరక్షించటం, వెనుకబడిన వర్గాలను ఉద్ధరించటమే స్వతంత్రపార్టీ ఆశయం. ఎట్టి క్లిష్ట పరిస్థితులపైనా ఎదుర్కొని సత్ఫలితాలనూ సాధించటానికి కంకణం కట్టుకొని, నీతిగా నడుచుకొనే శక్తిగలవారు స్వతంత్రపార్టీకి కావాలి అని శ్రీ రామచంద్రారెడ్డి అన్నారు.

శ్రీ శంకర రెడ్డికూడా స్వతంత్రపార్టీ ఆశయాలను వివరిస్తూ ప్రసంగించారు.

విశ్వవిద్యాలయాల గ్రాంట్ల సంఘం అధ్యక్షుడు పదవీస్వీకారానికి డా॥ వి. ఎస్. కృష్ణ (ఇంతవరకు ఆంధ్ర విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్) 13 వ తేదీన ఢిల్లీకి బయలుదేరబోయేముందు ఆంధ్ర విశ్వవిద్యాలయ ప్రిన్సిపాల్, ప్రొఫెసర్లు విమానాశ్రయంలో వీడ్కోలిచ్చారు. ఈ ఫోటోలో (ఎడమనుంచి కుడివైపుకు) డా. భాస్కర రెడ్డి (ఆంధ్ర మెడికల్ కాలేజి ఫార్మాకాలజీ ప్రొఫెసర్) లెఫ్టినెంట్ కర్నల్ ఎం. వి. రమణమూర్తి, డా. పిచ్చయ్య, డా॥ సుబ్బారావు (వైస్ ప్రిన్సిపాల్) డా॥ పి. నరసింహారావు (ఆంధ్ర మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్) డా. ఎల్. నూర్నినారాయణ, డా. వి. ఎస్. కృష్ణ (పూలదండ మెడలో ఉన్నవారు.) శ్రీ కె. వి. గోపాలస్వామి (రిజిస్ట్రార్) డా. గోవిందరెడ్డి (పాథాలజీశాఖ డైరక్టర్) డా. పి. తిరుమలరావు (పీడియాట్రిక్స్ శాఖ ప్రొఫెసర్) డా॥ మహాదేవన్ (ఆంధ్ర విశ్వవిద్యాలయ ప్రిన్సిపాల్) డా. టి. ఎస్. మూర్తి.

ఇటలీ రాయబారి ఆగ్రహం

ఇటలీ పత్రికలపై ఆంక్షలు

రోమ్, జనవరి 21: ఇటలీ రాయబారి ఆగ్రహం కారణంగా ఇటలీ పత్రికలపై ఆంక్షలు విధించారు. ఇటలీ పత్రికలు ఇటలీ రాయబారి ఆగ్రహానికి గురికావటం ఇదే మొదటిసారి.

ఇటలీ రాయబారి ఆగ్రహం కారణం ఇటలీ పత్రికలు ఆయన పేరు ప్రస్తావించి ఆయన ఇటలీ ప్రభుత్వానికి వ్రాసిన లేఖలు ప్రచురించటమే. ఇటలీ ప్రభుత్వం ఆ లేఖలు ఆయన వ్రాసినవేనని ధృవీకరించింది.

ఇటలీ రాయబారి ఆగ్రహం కారణంగా ఇటలీ పత్రికలపై ఆంక్షలు విధించటం ఇటలీ ప్రభుత్వం ఆ పత్రికలకు ఇచ్చే సబ్సిడీలు నిలిపివేయటమే కాక, ఇతర రకాలుగా ఆర్థికపరమైన ఆంక్షలు విధించింది.



ఈనాటి గృహిణులు చెప్పుచున్నారు...

మీరు ఇంతకు ముందు ఎప్పుడూ చూచియుండనంత అమిత తెలుపును...

సర్ఫ్‌వల్ల సులభంగా పొందగలరు.

మీరు సర్ఫ్‌తో ఉతుకు వస్త్రము లెన్నిండ్లయిన "శుభ్రంగా" మాత్రమేగాక మీరు ఇదివరకెప్పుడూ చూచియుండనంత అమిత తెల్లగా వుంటాయి. రంగు బట్టలుకూడా చాలాశాంతిగాను, శుభ్రంగానువుంటాయి! అట్టుండుటకు సర్ఫ్‌యొక్క ఉతికే అధిక శక్తి వల్లనే!

మీరు ఈ ఆదునిక సుందరదరిని ఉతుకునప్పుడు ఎక్కువ శ్రమపడ వక్కర లేదు, రుద్దక్క రేదు. సర్ఫ్ యొక్క సమృద్ధియైన సురగ ప్రతి మరికి అణువును ఎట్లు తొలిగించివేస్తుందో చూడండి. ఈనాటి వేలకొలదీ గృహిణులు చేయుచున్నట్లు బట్టలన్నిటినీ సర్ఫ్‌తో ఇంట్లో ఉతకండి ... షర్టులు, చీరెలు, ప్రాంలు, తువ్వాళ్లు! మొదలైన ఇంట్లోగల బట్టలన్నిటనీ!

Surf AMAZING BLUE POWDER FOR THE CLEANEST WASH EVER!

నీలం సర్ఫ్ అన్నిటికంటె అమిత తెల్లగా ఉతుకుటకు

ఇంట్లో బట్టలుతుకుటకు

(SU.13-X94 TE)

కవిరాజ త్రిపురనేని 18 వ వర్ధంతి

విజయవాడ సభలో జోహార్లు

విజయవాడ, జనవరి 18: కవిరాజ కీర్తిశేషుడు శ్రీ త్రిపురనేనిరామస్వామి చౌదరి ఆంధ్ర సాహిత్యంలో 30 వ శతాబ్ది నాయకుడని శ్రీ పింగళి లక్ష్మీకాంతం అభివర్ణించారు.

నిన్న సాయంకాలం పార్లమెంటు సభ్యుడు శ్రీ నార్ల వెంకటేశ్వరరావు అధ్యక్షతను రామమోహన గ్రంథాలయం హాలులో జరిగిన కవిరాజ 18 వ వర్ధంతి సభలో శ్రీ లక్ష్మీకాంతం మాట్లాడుతూ శ్రీ రామస్వామి తమకు అన్న గారనీ, తాముభిధియాలా బందరులో శ్రీ శెట్టి విశ్వ వెంకటశాస్త్రిగారి వద్ది అధ్యయనంచేశామనీ చెప్పుకొచ్చారు. తమకు 1909 లో తొలిపరిచయం అయిందంటూ ఆయన ఇలా అన్నారు. "అప్పటికి శ్రీ రామస్వామి నోబుల్ కళాశాలలో ఎఫ్. ఎ. చదువుతున్నారు. భారతి వ్రాసిన కిరాతార్జునీయంలో కొన్ని భాగాలు ఆయనకు సంస్కృత పాఠ్యపుస్తకంగా ఉంది. రాత్రి వేళ ఆయన శ్రీ వెంకటశాస్త్రి గారి వద్దకు వచ్చి భారవి చదివేవారు. అప్పుడు నన్నూ కూర్చోమని శాస్త్రిగారు చెప్పారు. ఈ విధంగా శ్రీ రామస్వామి గారితో సతీర్థ్యుడనే కాక సహపాఠిని కూడా అయ్యాను."

శ్రీ రామస్వామి ప్రజ్ఞా విశేషాలను వల్లడిస్తూ, ఆయన గొప్ప ఫుట్ బాల్ ఆటగాడనీ, ఆయన రాజమండ్రి ఆర్ట్స్ కళాశాలలో అదాగ్యన్నిగా చేరక ప్రతి ఏటా బందరు నోబుల్ కళాశాల హాండ్ బాల్ కాక్ ఫుట్ బాల్ టోర్నమెంటులో విజయాన్ని సాధించారనీ చెప్పారు.

తమ గురువు 'పాండవ విజయం' వ్రాస్తే, దానికి వ్యతిరేకంగా దుర్యోధనుని చర్యలే సరియైనవని నిరూపిస్తూ 'పరుశు శ్రేణి సంగ్రామం' నాటకం వ్రాసి దానిపై గురువుల మెప్పు పొందిన ఘనుడన్నారు.

అనంతరం శ్రీ ఏటుకూరి బలరామమూర్తి మాట్లాడుతూ, సంఘ సంస్కర్తగా శ్రీ రామస్వామి కృషిని వివరించారు. ఆయన రచనలలో హేతువాదం ప్రబలియుండడంవల్ల సంఘ సంస్కరణ ఆశయం అంతగా సఫలం కాలేజేసిరా అన్నారు.

శ్రీ నార్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, శ్రీ రామస్వామి చౌదరి మాదిరిగా తెలుగునుడి కారాన్ని వారస్యంగా వాడేవారు లేరన్నారు. ఎన్ని విషయాలు సాధుతున్నా భావ విప్లవం యీ నాటికైనా వచ్చిందా అన్నది అనుమానమే నన్నారు. సాంఘిక, రాజకీయ వ్యవస్థలను సంస్కరించుకుంటే సమానత్వం, సౌభ్రాతృత్వం ఏర్పడుతాయన్నారు.

ప్రారంభంలో శ్రీ సజ్జా వీరయ్య పద్యం పఠనం చేశారు. శ్రీ జాస్తి రంగన్న, కొడాలి దామోదయ్య, కె. వసంతరాజులు కూడా మాట్లాడారు. తర్వాత శ్రీ రామస్వామి మనుమడు చిరంజీవి రామస్వామి, మనుమరాలు చిరంజీవి చంద్రస్మృతి భరతనాట్య ప్రదర్శన చేశారు.

తెనాలి న్యాయవాది సంఘం

తెనాలి, జనవరి 20:

తెనాలి బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ సి.హెచ్. శివరామయ్య చౌదరి, ఉపాధ్యక్షులుగా శ్రీ అబ్బిరాజు రామసుబ్బరావు, కార్యదర్శిగా శ్రీ లక్కరాజు వెంకటనత్య హనుమంతరావు, డి. రాజేశ్వరరావు ఎన్నికైనారు.

(స్వ. వి.)

సహకారవ్యవసాయం:

సర్వవర్ణసంఘాలస్థాపనకు హరిజన నాయకుల విముఖత

ప్రభుత్వవిధానాలపై కేంద్రమంత్రి శ్రీ మూర్తి, శ్రీ కూర్మయ్యల విమర్శలు

(స్వకీయ విలేకరి)

ఏలూరు, జనవరి 20: రాష్ట్రంలోని పాలముపనివారల సహకార సంఘాలన్నింటినీ, వెంటనే సహకార సమితి వ్యవసాయ సంఘాలుగా మార్చువేసి, వానికి అవసరమైన వరపతి, విత్తనాలు, ఎరువులు మొదలైన సౌకర్యాలన్నింటినీ సమకూర్చాలని ఈ మధ్యాహ్నం ఇక్కడ జరిగిన ఆంధ్రప్రదేశ్ పాలముపనివారల సహకార సంఘాల ప్రతినిధుల మహా సభలో తీర్మానించారు. సమావేశానికి శ్రీ వేముల కూర్మయ్య అధ్యక్షత వహించారు. కేంద్ర ఉపమంత్రి శ్రీ బి. ఎన్. మూర్తి ప్రారంభించారు.

రాష్ట్ర సహకార మంత్రి శ్రీ చంద్రమౌళి ప్రసంగించారు. అన్ని జిల్లాలనుంచి సుమారు 300 మంది ప్రతినిధులు వచ్చారు. ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల రిజిస్ట్రార్ శ్రీ జి. చంద్రశేఖరం, జాయింట్ రిజిస్ట్రార్ శ్రీ నరసింహం, డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ కుమార స్వామి మున్నగువారు సహకార మార్కెటింగ్ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ వీరమాచనేని వెంకట నారాయణ, శ్రీయుతులు మాగంటి సీతారామదాసు, శ్రీ ఎస్. కె. వి. కృష్ణావతారం మున్నగువారు హాజరయ్యారు.

కేంద్ర ఉపమంత్రి శ్రీ మూర్తి తన ప్రసంగంలో ఆదివాసీ హరిజనుల అభ్యున్నతి కొరకు ఫీల్డు లేబరు సొసైటీలు ఏర్పడికొంత పని చేసినా, ప్రభుత్వ సహాయ సహకారాలలోపంవలన తగినంత ప్రయోజనకరంగా పని చేయలేకపోయాయన్నారు. అదీగాక, వానికి లంకభూములు మొదలైన వానిని ప్రభుత్వం కౌలుకు ఇవ్వడంచూచి, ఇతర కులములవారు ఆ ఉద్యమాన్ని భగ్నం చేయతలంతో అనేక వన్నాగులు వన్నారని, చివరకు సర్వవర్గములవారి సహకార సంఘాలపేర కుహనా సహకార సంఘాలు ఏర్పాటు చేయడం ప్రారంభించారనీ, ఈ సహకార సంఘాల నిర్మాణం హరిజనులనోట మట్టికొట్టుటతప్ప వేరు కాదనీ విమర్శించారు. పెద్ద భూస్వాములు కూడా ఈ విధమైన సహకార సంఘాల ఏర్పాటు ద్వారా ప్రభుత్వం తలపెట్టిన భూమి గరిష్ఠ పరిమితి చిక్కులలోనుండి తప్పించుకొనుటకు పన్నుగడలు పన్నారని అన్నారు. ప్రభుత్వం ఈ విషయంలో ఏమరుపాటులేక ఉండాలన్నారు.

మంత్రి శ్రీ కల్వూరి చంద్రమౌళి ఉపన్యసిస్తూ, సహకార వ్యవసాయ విధానం దేశానికి ఏమీ కొత్తది కాదనీ, అనాదినుండీ గ్రామ జీవిత విధానం కుటుంబ వ్యవస్థ, సహకార సూత్రములమీద ఆధారపడి నడుస్తున్నదన్నారు. "సహకార వ్యవసాయ విధానం నిర్బంధంగా అమలు చేస్తామని ఎవ్వరూ అనలేదు. ఈ విధానంవలన ఎవరికీ చెరుపు లేదు. ఎందుకీ విధానంపట్ల ప్రాతికూల్యం వెల్లడించబడుతున్నదో అర్థం కావడంలేదు" అన్నారు. అనంతరం శ్రీ కూర్మయ్య తమ అధ్యక్షోపన్యాసం చదివారు.

సొసైటీల చిక్కులు

ఆయన తన ప్రసంగంలో ఇలా అన్నారు: "కాంగ్రెసు ప్రభుత్వము వచ్చిన తరువాత లంక భూములను, తదితర భూములను పాలపనివారల సంఘములకు గతము మాదిరిగానే కౌలుకు యిచ్చుచు వచ్చిరి. కాని కాంగ్రెసు ప్రభుత్వముకూడ ఈ సంఘముల అభివృద్ధికి తోడ్పడుటకు బదులు అనేక మార్పుల ద్వారా సంఘములకు ఉపకారముకంటె అపకారము ఎక్కువ చేయుచున్నది. ఉదాహరణకుగతములో లంకభూములను, తదితర భూములను సంఘములకు 3 సంవత్సరములనుండి 15 సంవత్సరముల వరకు ఆ భూములను కౌలుకు యిచ్చుచుండెను. కాని కాంగ్రెసు ప్రభుత్వము వచ్చిన తరువాత 3 సంవత్సరములనుండి 15 సంవత్సరములవరకు యిచ్చు వద్దతిని మానివేసి "ఏక్ సాలు" కౌలు పద్ధతిని మొదలుపెట్టినది. ఈ మార్పులవలన సంఘములో ప్రతి సంవత్సరము రెవెన్యూ యిన్స్పెక్టరు, తాలూకా గుమాస్తా దగ్గరనుండి సెక్రటేరియట్ వరకు చివరకు మంత్రివరకు వందల రూపాయలు ఖర్చువడి సంవత్సరము పొడుగున అనేక సారులు తిరిగినగాని కౌలు మంజూరుకాదు. చివరకు కౌలు మంజూరయ్యేవరకు వ్యవసాయం తరుణము పోవుట, ఆ యా సంఘములు వ్యవసాయము చేయలేకపోవుట, దానివలన బకాయి పడుట, ఆ బకాయిలవలన ఆ భూమిని తిరిగి సొసైటీలకు కౌలుకు ఈయక, బహిరంగ వేలము చేయుట మొలగునని జరుగుచున్నవి. చాల సంవత్సరములు ఆ యా కౌలు భూములు ఆ యా సంఘముల స్వాధీనములో నుండి నప్పటికి తిరిగి కౌలు నకాలములో రానందున ఆ గ్రామములోగల రైతులు, కరణము సొసైటీలమ తగు కాలములో వ్యవసాయపనులు చేసుకొననీయకుండ అడ్డు తగులుచు అనేక చిక్కులు సొసైటీ మెంబర్లను పెట్టుచున్నారు. ఈ చిక్కులేకాక, కాంగ్రెసు ప్రభుత్వము ఆ యా సొసైటీలకిచ్చిన లంక భూములను తిరిగి సొసైటీలనుండి లాగుకొని రైతుల హస్తగతముచేయు నుద్దేశ్యముతో ఆ యా సొసైటీలకిచ్చిన భూములలో 3 వ వంతు భూమిని బహిరంగ వేలము ద్వారా అమ్ముటకు జి. ఓ. లు ప్యాసుచేసి అనేక సంవత్సరములనుండి సంఘములో స్వాధీనములోగల భూములు గత 5 సంవత్సరములనుండి వేలము చేయుచుండిరి. సొసైటీలకిచ్చిన కౌలు భూములపై గతములో నిర్ణయించిన కౌలు మొత్తము శిస్తుమీద 40% అధికముగా శిస్తు వేయుటయేకాక, ఆ యా కౌలు కిచ్చిన లంకభూములలో పాగాకు పైరు వేసిన మొత్తముపై అధనముగా 3 వ వంతు శిస్తు విధించిరి. ఈ పై విధముగా పాలము పనివారల సంఘములను ప్రభుత్వము ప్రోత్సహించి వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పడుటకు బదులుగా నిరుత్సాహపరచి, అనేక కష్టములకు గురి చేయుచున్నది. ఈ పద్ధతి ప్రజా ప్రభుత్వము అవలంబించుటవలన సహకార వ్యవసాయ ఫర్దతి సహకార సంఘముల ద్వారా అభివృద్ధి పరచుటయా? లేక, సహకార వ్యవసాయ పద్ధతిని నిరుత్సాహపరచుటయా? ప్రజలే యూహించుకొన వలెను.

ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 13 వందల ఫీల్డు లేబరు కో ఆపరేటివ్ సంఘములు కలవు. దానిలో సుమారు 990 లంక ఫీల్డు కో ఆపరేటివ్ సంఘములు గలవు. ఈ 13 వందల సంఘములకు ప్రభుత్వము, ప్రభుత్వ భూములను కౌలు కిచ్చుట తప్ప మరి ఏ ఇతర సౌకర్యములు యింతవరకు చేసియుండలేదు. భూములు కౌలుకిచ్చు పద్ధతిలో గూడ దాల చిక్కులు గలవు. ఎవుడో 37 సంవత్సరముల క్రితము ద్వంద్వ ప్రభుత్వముచే స్థాపింపబడిన ఈ సంఘములు యిప్పటివరకు దిక్కుదివాణములేని సంఘములుగా పరిగణింపబడుచున్నవి. ప్రజా ప్రభుత్వము ఏర్పడిన తరువాత ప్రభుత్వము భూస్వాముల చెప్పు చేతలలో యుండుటవలన యింతవరకు ఈ సంఘముల అభివృద్ధికి ఎంతమాత్రము తోడ్పడుట లేదని చెప్పుటకు నేను వెనుకంజ వేయను. ప్రభుత్వము స్టేటు, సెంట్రల్ బ్యాంకులకు ప్రజల ధనమును రిజర్వు బ్యాంకులనుండి కోట్లకొంది ధనము రైతుల సౌకర్యములకొరకు అప్పులు యిచ్చుచున్నది. అంతేకాక ప్రభుత్వము కూడా తక్కావి, తదితర ఋణములు రైతుల అభివృద్ధి కొరకు తక్కువ వడ్డీపైన యిచ్చుచున్నది. యింతవరకు పాలము పనివారల సంఘములకు సెంట్రల్ కో ఆపరేటివ్ బ్యాంకుగాని, ప్రభుత్వముగాని ఏ విధముగాను ధన సహాయము చేసియుండలేదు. పాలముల పనివారల సంఘములలో సభ్యులుగా యుండువారు భూమిలేని హరిజనులు, గిరిజనులు, తదితర వెనుకబడిన సంఘములవారు. ప్రభుత్వముగాని కోఆపరేటివ్ సెంట్రలు బ్యాంకుగాని ఈ సంఘములకు యింతవరకు డబ్బు రూపేణాగాని, వస్తు రూపేణాగాని, ఎరువుల రూపేణాగాని, మంచి విత్తనముల ద్వారా గాని యిచ్చియుండలేదు. కనీసము ఈ సంఘములను సెంట్రల్ కో ఆపరేటివ్ బ్యాంకు ఎఫిలియేషన్ కూడ చేసుకుని యుండలేదు. కావున వెంటనే ఈ సంఘములన్నిటిని ఆ యా జిల్లా కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకులకు ఎఫిలియేషను చేయించి, వాటి ద్వారా తగు అప్పులను, సహాయమును ఈ సంఘములకు చేయించి, సర్వీసు కో ఆపరేటివ్స్‌నుండి తగిన మంచి విత్తనములు ఎరువులు వగయిరాలు సన్నయి చేయించు విధానమును ప్రభుత్వము అమలు పరచవలెను."

నిడదవోలు అభ్యుదయ సమితి

దశమ వార్షికోత్సవాలు

నిడదవోలు, జనవరి 17: నిడదవోలు అభ్యుదయ సమితి "దశమ" వార్షికోత్సవాలు స్థానికోన్నత పాఠశాల ఆవరణలో జరిగాయి. సంప్రదాయాన్ని అనుసరించి ప్రథమంలో వేదమౌన అనంతరం శ్రీ పెమ్మరాజు సూర్యారావు గాన కచేరీ జరిగింది. శ్రీ గోవరాజు వెంకటానందం అధ్యక్షతను ఏలూరు వాస్తవ్యులు శ్రీ ఖమ్మంమెట్టు వెంకటసుబ్బారావు గారిని అకాడమీ సభ్యులుగా నియమించినందుకు సన్మానం చేశారు. శ్రీ సుబ్బారావు తమను సన్మానించినందుకు కృతజ్ఞతను తెలిపారు.

అనంతరం వార్షికోత్సవ సభకు శ్రీ జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తి అధ్యక్షత వహించారు. సమితి అధ్యక్షులు శ్రీ కొంపెల్ల కామేశ్వరరావు సదస్యులకు, అతిథులకు స్వాగతం చెప్పారు. కార్యదర్శి తమ వార్షిక నివేదిక, పెద్దలు పంపిన సందేశాలు చదివారు. సహాయ కార్యదర్శి శ్రీ అయ్యగారి సూర్యప్రకాశరావు జమాఖర్చులు నివేదించారు.

మహాసభను గుంటూరు హిందూ కళాశాల తెలుగు శాఖాధికారి శ్రీ పి. వి. ఎల్. వి. ప్రసాదరావు "సిద్ధసందేశం" గురించి ఉపన్యసించారు. వరంగల్లు వాస్తవ్యులు శ్రీ నేరెళ్ల వేణుమాధవ్ నటన నాట్యం ఉపన్యసించారు. పెట్టిపేట యువ నాట్య మండలివారు 'పరీక్ష' నాటికను ప్రదర్శించారు.

రెండవ రోజు కార్యక్రమంలో హాస్య నటులు శ్రీ గండికోట జోగీనాథం తమ నాటకానుభవాలను గూర్చి ఉపన్యసించారు.

పందలపర్రు వాస్తవ్యులు శ్రీ మేడిచర్ల జగన్నాథం 'దుర్యోధన' పాత్ర నభినయించారు. స్థానిక రాఘవ కళా నిలయం వారు "సంస్కారం" అను నాటకం ప్రదర్శించారు. శ్రీ కొంపెల్ల కామేశ్వరరావు వందనాలతో కార్యక్రమం ముగిసింది. మూడవ రోజు కార్యక్రమం శ్రీ స్వామి సత్యప్రకాశ్ ఆధ్వర్యాన ప్రారంభమైంది. పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి కొమరాజు అచ్చమాంబ "ప్రసూతి, శిశుపోషణ, సంతాన నిరోధం" అను విషయాలను గురించి ప్రసంగించారు.

నిడదవోలు యువ నాట్యమండలి వారు "అంతర్వాణి" నాటకం ప్రదర్శించారు. శ్రీ పుట్టా సుబ్బారావు అధ్వర్యాన కృష్ణా యువతి బాలికలు 'శాసన పితృభక్తి' బుర్రకథ చెప్పారు. నిడదవోలు నెహ్రూ బాలసంఘం కూడా బుర్రకథ చెప్పింది.

విద్యార్థులలో పోటీలు నిర్వహించి బహుమతులు పంచిపెట్టారు. నాటికలలో ఉత్తమమని నిర్ణయించిన పరీక్ష నాటికకు, నటనలో ఉత్తమముగా వచ్చిన శ్రీ యీమని వెంకటశాస్త్రికి బహుమతి ప్రదానం జరిగింది. కార్యదర్శి వందన సమర్పణతో వార్షికోత్సవాలు ముగిశాయి.

భీమవరం పప్పు వ్యాపారుల సంఘం

భీమవరం, జనవరి 20: భీమవరం పట్టణ తాలూకా పప్పు వ్యాపారుల సంఘానికి కింది కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనది. శ్రీయుతులు బొండాడ బంగారురాజు (అధ్యక్షులు) సాగిరాజు రామరాజు (ఉపాధ్యక్షుడు), తటవర్తి వెంకన్నగుప్త (కార్యదర్శి), తమ్మన లక్ష్మీనారాయణ, చిట్టూరి కోటేశ్వరరావు, బొండా సత్యనారాయణమూర్తి, కురిసేటి రామలింగేశ్వరరావు, తటవర్తి వెంకటరత్నం, నాపరాజు సుబ్బారావు, మోటువర్తి వీర్రాజు (సభ్యులు).

ప్రారంభంలో ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ నంబూరి శ్రీనివాసరావు (ఎం. ఎల్. ఏ) అతిథులను, ప్రతినిధులను ఆహ్వానించారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలవారు అనుసరిస్తున్న సహకార వ్యవసాయ విధానాన్ని ఈ సభవారు హృదయపూర్వకంగా ఆమోదిస్తూ, ఆ విధానం ఇంకా చురుకుగా విస్తృతంగా అమలు పర్చాలని కోరుతూ తీర్మానించారు.

తగిన వరపతి సౌకర్యాలు లేనందున పాలము పనివారల సహకార సంఘాలు అభివృద్ధి చూపజాలకపోయినవని ఆ సంఘాలు నత్రైన పోమీయివ్వకేవనే కారణంవల్ల కేంద్ర సహకార బ్యాంకులు వానికి అప్పులిచ్చుటలేదు. కనుక ఆ బ్యాంకులు వానికి కూడా అప్పులయిచ్చి, వాని కృషికి తోడ్పడేటట్లు చేయవలసిందని కోరుతూ, మరొక తీర్మానం చేశారు.

ఇదివరలో ఈ సహకార సహాయ కివ్వబడి, వారిచే చాలా అభివృద్ధి చేయబడిన భూములు వారినుండి తీసికొని వ్యక్తులకు మంజూరు చేస్తున్న విధానాన్ని ఈ సభవారు ఖండిస్తూ, ఇకముందీ విధంగా వ్యక్తులకు భూములు మంజూరు చేసే విధానం నిరమించవలసిందని పాలము పనివారల సహకార సంఘాలకు భూములు కౌలు కిచ్చుటలో "ఏక్‌సాలు" విధానం రద్దుచేసి 10 సంవత్సరాల కౌలు విధానం అమలు పర్చవలసిందని ప్రభుత్వాన్ని కోరారు.

హరిజనులకు మాత్రమే భూమి పనివారల సహకార సంఘాలు ఏర్పాటుచేసి భూములు కౌలు కిచ్చే విధానానికి బదులుగా యిటీవల అన్ని ఇతర వర్గములవారి సహకార సంఘాలను ఏర్పాటుచేసి వారికి కూడా భూములు కౌలుకిచ్చే విధానం ప్రభుత్వం అవలంభించడంవలన, హరిజనులకు తీరని నష్టం కలుగగలున్నది కనుక, సర్వవర్గ సహకార సంఘాల స్థాపన విరమించవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ మరోతీర్మానం ఆమోదించారు.

అభివృద్ధికి హరిజనుల స్వయంకృషి అవసరం

కేంద్ర ఉపమంత్రి శ్రీ మూర్తి స్పష్టీకరణ: కాకినాడ, రాజోలు, ఒంగోలులలో పర్యటన

(స్వకీయ విలేఖరి)

కాకినాడ, జనవరి 17: "చిత్తం చిత్తం అంటూ చేతులు జోడించుకుని, కష్ట నిష్ఠురాలను మనవి చేసుకునే రోజులు పోయాయి. జాతీయత్వం, వెట్టి చాకిరీయుగం అంతరించింది. హరిజనులు తాము హీనులమనుకునే మనస్తత్వాన్ని అంతరింపచేసుకొనాలి. హరిజనులు, తమ ఆర్థిక, సాంఘిక, సంస్కృతిమానికి కూడా స్వయం కృషి చేయాలి. ప్రభుత్వం మీదనే ఆధారపడటం శ్రేయస్కరంకాదు. వరులేదో చేస్తారని, ఎదురు చూడకుండా గాంధి మహాత్ములు బోధించినట్లు, అహింసా శాంతి విధానాలతో మనం కష్టించి, ఆర్థిక, సాంఘిక సంక్షేమాన్ని సాధించుకొనాలి. అప్పుడే కులతత్వం నశిస్తుంది" అంటూ కేంద్ర ప్రభుత్వ, సహకారశాఖలో డిప్యూటీ మంత్రి శ్రీ బి. యస్. మూర్తి రేవర్లపేటలో హరిజనుల సంఘాలు సమర్పించిన సన్మాన పత్రాలకు జవాబు చెప్పుతూ అన్నారు.

ఈ సన్మాన సభకు హరిజన సంఘ నాయకుడు శ్రీ పాము రామమూర్తి అధ్యక్షత వహించారు. శ్రీ వచ్చిపాల రామస్వామి స్వాగతం చెప్పారు. ఈ సభకు ప్రారంభోత్సవం చేసిన జిల్లా కలెక్టరు శ్రీ బి. ప్రతాపరెడ్డి, నిమ్న జాతులవారు తాము హీనులమనే మనస్తత్వాన్ని పోగొట్టుకొననిదే, అభ్యుదయం సాధ్యపడదని అన్నారు. ఇటువంటి సన్మాన సభల్లో ప్రభుత్వ ఉద్యోగులను ఇరికించటం ఉచితం కాదని నలపో యిచ్చారు. "స్వయంకృషితో ఉన్నతస్థాయినందుకొన్న శ్రీ బి. యస్. మూర్తి మీకు ఆదర్శప్రాయులు — వెనుకబడిన ఈ వర్గపు పురోభివృద్ధికి ప్రభుత్వమే కాకుండా, పెద్దలూ, నాయకులూ కూడా కృషి చేయాలి" అని కూడా జిల్లా కలెక్టరు శ్రీ ప్రతాపరెడ్డి అన్నారు.

పార్లమెంటు సభ్యులు శ్రీ తిరుమలరావు ప్రసంగిస్తూ, "విద్యాభివృద్ధి, నిశీక్షయు వీటి ద్వారా, ఏ వర్గమైనా అభివృద్ధి పొందుతుంది. మీరు వీటిని సాధించాలి. వెనుకబడిన వర్గాలనుంచి ప్రతిభావ్యక్తులుగల శ్రీ సంజీవయ్య, మన రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యారు. కేంద్ర ప్రభుత్వానికి కూడా శ్రీ జగజీవన్‌రాం ప్రధాన మంత్రి అయ్యే రోజు రాకపోదు" అని అన్నారు. రేవర్లపేట అభివృద్ధివల్ల కాకినాడ మునిసిపాలిటీ శుద్ధ చూపటం లేదంటూ, వినతి పత్రంలో పేర్కొన్న విషయాన్ని ప్రస్తావిస్తూ శ్రీ తిరుమలరావు "కాకినాడ 36 కార్పొరేషన్లదీ, తలోక దారిగా వున్నది. రేవర్లపేట వార్డు కేకాదు, నగరంలో ఏ వార్డుకు కూడా మ్యునిసిపల్ కౌన్సిల్ చేయవలసిన పనులు చేయటంలేదు" అని చెప్పుతూ, వార్డు ప్రజలు అందుకు ఆందోళన చేయాలని సూచించారు.

మంత్రి శ్రీ బి. యస్. మూర్తి తమ ప్రముఖోపన్యాసంలో ఇలా అన్నారు :—"మనం స్వాతంత్ర్యంపొంది 14 సంవత్సరాలయింది. ఈ 14 సంవత్సరాలలోనూ, హరిజనుల అభ్యుదయం ఎంతవరకూ సాధింపబడింది అని ప్రశ్నించుకుంటే, అభివృద్ధిని సాధించామని చెప్పుకోగలం. కాని జరగవలసినంత పని జరగలేదు. హరిజనులు పూర్తిగా అభివృద్ధిని సాధించుకొనలేకపోవటానికి కారణం, హరిజనుల స్వకీయ కృషిలో లోపంగా ఉంది. ప్రభుత్వ కృషితోపాటు, హరిజన సంఘాలు కూడా కృషి చేయాలి.

మూడవ పంచవర్ష ప్రణాళిక ప్రారంభం కానున్నది. 40కోట్ల భారతీయులలో సుమారు 8 కోట్ల మంది హరిజనులున్నారు. వీరి అభ్యుదయానికి ప్రథమ, ద్వితీయ ప్రణాళికల కాలంలో ఎంత వ్యయమైనది ? అని ప్రశ్నించుకుంటే, జరుగవలసినంత కేటాయింపు జరగలేదేమోననిపిస్తుంది. ప్రథమ, ద్వితీయ పంచవర్ష ప్రణాళికల కాలంలో సాధించిన ఫలితాలను సింహావలోకనంచేస్తే, పేదవారు పేదవారుగానే ఉండిపోవటం తటస్థించింది. శ్రీమంతులు మరింత శ్రీమంతులైనారు. ఈ పరిస్థితిని గుర్తించి తృతీయ ప్రణాళిక కాలంలో సన్నకారు రైతులకూ, సామాన్య జనానికి సరక్షేమం సిద్ధించటానికి, సహకార పరిశ్రమలకూ, సహకార వ్యవసాయానికీ ఎక్కువ ప్రాధాన్యమియ్యదలిచారు. పేదలు, సాదలూ, సన్నకారువారూ, శ్రీమంతులూ అంతా చెయ్యి చెయ్యి గలిపి ముందు నడక సాగించి, సంపూర్ణమైన అభివృద్ధిని సాధించగలం.

శ్రీ బి. యస్. మూర్తి రేవర్లపేట బెటర్ లివింగ్ సొసయిటీ సమర్పించిన సన్మాన పత్రానికి జవాబు చెపుతూ, హరిజన స్త్రీలు చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ, గృహ పరిశ్రమల సందర్భంగా వారి అవసరాలను ప్రభుత్వానికి తెలియచేయాలని, ప్రభుత్వ, సాంఘిక సంక్షేమశాఖ తగిన ఆర్థిక సహాయాన్ని చేయగలదని సూచించారు. ఈ సన్మాన సభకు పలువురు పురప్రముఖులు హాజరైనారు.

రాజోలు తాలూకాలో పరటన

రాజోలు, జనవరి 16: కేంద్ర ప్రభుత్వ ఉపమంత్రి శ్రీ బి. యస్. మూర్తి తమ స్వగ్రామమైన నగరం పరిసర ప్రాంతాలలో ఈనెల 13, 14 తేదీలలో పర్యటించారు. వీరితో తూర్పు గోదావరిజిల్లా పరిషత్తు కార్యదర్శి శ్రీ టి. త్రియంబకరావు, అమలాపురం రెవెన్యూ డివిజనల్ ఆఫీసరు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ రుద్రరాజు రామలింగరాజు, తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నైనాల గణేశ్వరరావు, కార్యదర్శి శ్రీ మండెల విశ్వనాథం, రాజోలు పంచాయతి సమితి అధ్యక్షులు శ్రీ మంగిన వేణుగోపాలం, నగరం సమితి అధ్యక్షులు శ్రీ బోళ్ల సత్యనారాయణ ప్రభృతులు కూడా ఉన్నారు.

ఆదుర్రులోని బౌద్ధస్తూపాలను దర్శించారు. అచట జరిగిన బహిరంగ సభలో ఉపన్యసించారు. గోగుబలుతెంలో శ్రీ సాగిరపోల రాజు ఇంట విందారగించి మగటవల్లిలోని శివాలయంలో హరిజన దేవాలయ ప్రవేశం జరిపించారు. శ్రీ సూరిశెట్టి వెంకట నరసింహారావుగా ఇచ్చిన తేనేటి విందు స్వీకరించారు. శ్రీయుతులు నైనాల గణేశ్వరరావు, శ్రీ రుద్రరాజు రామలింగరాజుగార్ల సన్మాన సభకు అధ్యక్షత వహించారు. కడలి, పాన్సమండ మండల కాంగ్రెస్ సంఘాధ్యక్షుల సన్మానపత్రము స్వీకరించి, హరిజన, హరిజన కాంగ్రెస్ సంఘాలు ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఉపన్యసించారు.

రాజోలు మేజరు పంచాయతి వారిచ్చిన తేనేటి విందు స్వీకరించి పంచాయతి సిబ్బంది యావన్మందికీ పంచాయతివారిచ్చిన రెండేసి జతల మాతన వస్త్రాలను బహూకరించారు. అధ్యక్షులు శ్రీ వేదునూరి గోరీపతిరావు ఇచ్చిన సన్మాన పత్రానికి సమాధానంగా రాజోలు ప్రాంతానికి కూడా త్వరలో జాతీయ వికాస కేంద్రం ఏర్పాటు కాగలదని తెలియజేశారు. శ్రీ వీరభాను పురమందిరంలో శ్రీ నున్న నారాయణరావు అధ్యక్షతను జరిగిన బహిరంగ సభలో ఉపన్యసించారు. (స్వ. వి.)

ఒంగోలులో

కేంద్ర డిప్యూటీ మంత్రి శ్రీ బి. యస్. మూర్తి ఒంగోలులో పంచాయతి సమితి ఆఫీసును దర్శించారు. అది నిర్వహిస్తున్న పనుల గూర్చి విచారించారు. అల్లూరి గ్రామంలో ఎరుకల, యానాది వారి కాలనీ ఆయన చూచారు. ఇక్కడ సభలో ఆయన సహకార వ్యవసాయం విశిష్టతనుగూర్చి ముచ్చటించిరి. ప్లానింగ్ శాఖవారు నిర్వహిస్తున్న పనులలో ప్రజల సహకారం అర్థించారు.

తత్పూర్వ కొత్తపట్నంవెళ్లి ఔస్తవారికి ప్రభుత్వం సన్నయి చేసిన మర బోటును చూచారు. శ్రీ కె. రామలింగారెడ్డి (ఒంగోలు పంచాయతి సమితి అధ్యక్షులు) పశ్చైవారికి నైలాన్ వలలు, మర పడవలుదొరకడం కష్టంగా వున్నదని చేపల రవాణాకు సదుపాయములు కల్పించాలని కోరారు. చెరువుపాలెంలో మహిళా సంఘం, సహకార పారిశ్రామిక సొసైటీ, సమష్టి సౌకర్యాల కేంద్రం చూశారు. శ్రీ పూసపాటి కోటిరెడ్డి మంతికి విందు ఏర్పాటు చేశారు. శ్రీ యుతులు రాండా నారపరెడ్డి (యం. పి.), వేమూరి నాగేశ్వరరావు (జిల్లా పరిషత్ అధ్యక్షులు, వి. సి. కేశవరావు (యం. పి.) యస్. సంతానం (కలెక్టరు) మంత్రివెంట వున్నారు. ఒంగోలులో శ్రీ గోనుగుంట బాలయ్యసెట్టి, బైసాని సత్యనారాయణ, యాగ్‌మార్కు నేతి సప్లయి కంపెనీని, దర్శించారు. ఇక్కడమంత్రితోపుర ప్రముఖులకు కంపెనీవారు అల్పాహార విందు ఏర్పాటు చేశారు.

రాష్ట్ర రాజకీయాల్లో కృష్ణాజిల్లా ప్రభావం

పరిషత్ అధ్యక్షులు శివరామప్రసాద్ వివరణ

బందరు, జనవరి 20: "పరిపాలన సక్రమంగా నడిచేటందుకు ప్రభుత్వానికి జిల్లాలోని సానిక పరిపాలనకుమధ్యే తగిన పట్నింబంధాలు అవసరమని కృష్ణాజిల్లా నిరూపిస్తున్నది. 1932 లో ఆనాటి శాసనసభ్యులు శ్రీ కొళందరెడ్డి వెప్పినట్టు కృష్ణాజిల్లాబోర్డు రాజకీయాల వల్లనే మద్రాసు రాష్ట్రంలో పాలనగల్లు రాజా మంత్రివర్గం, సుబ్బరాయన్ మంత్రివర్గం, మునిస్వామినాయుడు మంత్రివర్గం పడిపోయాయి. చివరకు ఆంధ్రరాష్ట్రంలో ప్రకాశం మంత్రివర్గంకూడా కృష్ణాజిల్లా రాజకీయాల వల్లనే దిగిపోవలసి వచ్చింది" అని కృష్ణాజిల్లా పరిషత్తు అధ్యక్షులు చల్లపల్లి రాజా శ్రీ వై. శివరామప్రసాద్ (ఎం. ఎల్. ఏ.) జిల్లా కలెక్టరు శ్రీ గంగోపాధ్యాయకు జరిగిన వీడ్కోలు సభలో చెప్పారు. శ్రీ గంగోపాధ్యాయ కేంద్ర నీటిపారుదల విద్యుచ్ఛక్తి శాఖలో డిప్యూటీకార్యదర్శిగా బదిలీఅయిన సందర్భంలో ఆయన, ఆయనసతీమణి గౌరవార్థం జిల్లాపరిషత్తు కార్యాలయంలో శ్రీ శివరామప్రసాద్ విందును ఏర్పాటుచేశారు.

ఈవిందులోనే శ్రీ శివరామప్రసాద్ ప్రసంగిస్తూ, జిల్

బెల్జియన్లపై లుముంబా అనుచర ప్రభుత్వ ప్రతీకారం

బ్రాస్లీవిల్లీలో 60 మంది యూరోపియన్లకు సమితి అధికారుల ఆశ్రయం

లియోపాల్డ్‌విల్లీ, జనవరి 21: శ్రీ పాట్రిస్ లుముంబాను ధిస్విల్లీ జైలు నుంచి కటంగాలోని మరొక జైలుకు మార్చినందుకు ప్రతీకారంగా ఓరియంటేల్ రాష్ట్రంలో అధికారంలోవున్న అనుచర అనుయాయులు అక్కడి బెల్జియన్లనూ, తెల్లవాళ్లనూ జైలులో పెకుతున్నారు.

సమితి ప్రతినిధులు కలుగజేసుకోగా, 'శ్రీ లుముంబా విడుదల విషయంలో కూడా ఇంతశ్రద్ధ చూపించండి' అని జవాబుచెప్పారు.

ఆరాష్ట్ర అధికారులు రెండురోజుల క్రితం బ్రాస్లీవిల్లీలోని పన్నెండుమంది బెల్జియన్లనుపట్టి బంధించారు. 5 లక్షల కాంగో ఫ్రాంకులు పుచ్చుకొని నేడు వారిని విడుదలచేశారు. అయితే మళ్లీ వెంటనే మరో '12 మందిని బంధించారు.

ఈ రెండుజట్ల బెల్జియన్లుకూడా అక్కడి ప్రముఖ వ్యాపారస్థుల కుటుంబాలకు చెందినవారేనట. మెదటిజట్టును విడిపించటానికి 5 లక్షల ఫ్రాంకులనూ అక్కడివున్న 900 మంది బెల్జియన్లూ చందా చేసుకొని పోగుచేశారట.

బ్రాస్లీవిల్లీలోని 60 మంది యూరోపియన్లు సమితి ఆశ్రయం అర్థించారనీ, వారికి అది సమకూర్చబడిందనీ సమితి ప్రతినిధి ఒకరుచెప్పారు. ఆ 60 మంది లో చాలామంది బెల్జియన్లేనట.

ఇతర యూరోపియన్లు చాలామంది బ్రాస్లీవిల్లీ విడిచిపెట్టి పోతున్నారనీ, ఇంకా చాలామంది సమితి ఆశ్రయం కొరచ్చువనీకూడా సమితి ప్రతినిధి చెప్పారు.

లియోపాల్డ్‌విల్లీలోని దౌత్యప్రతినిధి వర్గాలు నాయకులు ఇవ్వాళ సమితి ప్రత్యేక ప్రతినిధి శ్రీ రాజేశ్వర్ దయాళ్‌ను కలుసుకుని యూరోపియన్లకు అపాయకరంగా పరిణమించిన పరిస్థితినిగురించి మాట్లాడారు. ఎక్కడెక్కడ ఈ అపాయ పరిస్థితిని విర్పడింపో ఆ ప్రాంతాలకువెళ్లి అక్కడి అధికారులతోమాట్లాడటానికి దౌత్యప్రతినిధులు వర్గం ఒకటి సమితిఆమోదం, అండదండలతో వెళ్ళవచ్చునని తెలుస్తోంది.

ఇదిట్లావుండగా, ప్రస్తుతం బ్రాస్లీవిల్లీలోవున్న సమితి సామరస్యసాధన సంఘంవాళ్లు, అక్కడి పరిస్థితిదృష్ట్యా ఇంకా కొన్నిరోజులు అక్కడే వుండటానికి నిర్ణయించుకున్నారు. అసలు, వారు ఇవ్వాళే బయలుదేరి ఎలిజబెత్‌విల్లీ (కటాంగా) వెళ్ళవలసింది.

సమితి సేనాధిపతికి లుముంబా పక్షులు హామీ

ఈ తెర కటంగాలో మన్నోనో అనే పట్టణాన్ని స్వాధీనం చేసుకున్న శ్రీ లుముంబా అనుయాయులు అక్కడినుంచి ఇకముందు సాగమని సమితి కొత్తసేనాధిపతి జనరల్ సీన్ మెక్‌ఆవెన్‌కు హామీఇచ్చినట్లు తెలిసింది.

జనరల్ మెక్‌ఆవెన్ నిన్న మన్నోనో వెళ్ళి వారితో మాట్లాడాడు. అసలు వారు అపట్నాన్ని కాళీజేసి వెళ్ళిపోయేటట్లు చేయాలనే ఆయనవచ్చాడు. కాని అందుకు వారు ఒప్పుకోలేదు. ముందుకు సాగమనిమాత్రం హామీ ఇచ్చారు.

షోంబే మొబూటూ సైనికబంధం

ఇదిట్లావుండగా కటంగా అధ్యక్షుడు షోంబే కర్నల్ మొబూటూ ఏర్పాటు చేసుకున్న సైనిక మైత్రి ఏర్పాటుచేసుకోనే ప్రయత్నం చేస్తున్నారు. ఉభయుల ప్రతినిధులూ ప్రస్తుతం ఎలిజబెత్ విల్లీలో ఈ విషయమై సంప్రతింపులు సాగిస్తున్నారు.

న్యాయ నిర్వహణ యంత్రాంగం అవస్యకత

కర్నల్ మొబూటూ ఏర్పాటు చేసిన కాలనామండలి అధ్యక్షులు జస్టిస్ బొంబోకో ఇవాళ లియోపాల్డ్‌విల్లీలో మాట్లాడుతూ, శ్రీ లుముంబాపై విచారణ నాటకం ప్రకారం, అన్ని సరుపాయాలతో జరిపిస్తామన్నారు.

అయితే ప్రస్తుతం ఇక్కడ న్యాయ నిర్వహణ యంత్రాంగం అనేది లేదనీ, వెనుకవున్నదాన్ని శ్రీలుముంబా నిర్మూలించివేశారనీ, కనుక ముందు ఆ యంత్రాంగాన్ని ఏర్పాటు చేయవలసి వున్నదనీ ఆయన అన్నారు.

తగినంతమంది మేజస్ట్రేట్లు లేనీ, బెల్జియన్లను తిలుమిస్తామంటే సమితి ఒప్పుకోనక తానే అందుకు తగ్గవారిని పరిశీలనా చేస్తానంటున్నదనీ, కాని ఇంతవరకూ ఆపని చేయలేదనీ కూడా ఆయన తెల్పారు.

లుముంబావిచారణవిషయమై సమితి ప్రధాన కార్యదర్శి హామర్ షెల్డ్ మాంబేకు ఒక లేఖవ్రాసివున్నారు. దానికి సమాధానంగానే బొంబోకో ఈ ప్రకటన చేశారు.

లుముంబాను, సైనికుల తిరుగుబాటుకు దోహదమిచ్చే స్థితిలో వుండనివ్వరాదనే వుద్దేశంతో నే, కటంగాకు పంపించారనీ, ఆయనను జైలులో వుండనివ్వటమే మంచిదని భావించారనీ కూడా ఆయన అన్నారు.

కివూ రాష్ట్రంలోని లుముంబా అనుచరులు అక్కడికలిసిన కొందరు అమెరికన్లనే మూతిపడం చేయించారనీ, ఇటువంటి చర్యలు సమితి ప్రతినిధులు సమక్షంలోనే జరిగాయనీ కూడా బొంబోకో అన్నారు.

ప్రాంతీయ భాషలో బోధన అవసరం

విద్యామంత్రి సలహా

హైదరాబాదు, జనవరి 21:— హైదరాబాదులోని ఆల్ ఇండియా సెయింట్స్ హైస్కూల్సు వార్షికసమావేశానికి అధ్యక్షతవహిస్తూ, విద్యామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు నేటి సాయంకాలం జరుగు, ఆటలలో ఆపాఠశాల సాధించిన ఘనవిజయానికి పాఠశాల నిర్వాహకులను ప్రశంసించారు.

గ్రందటి సంవత్సరం హైస్కూల్ ఎస్. సి. పరీక్షకువెళ్ళిన 71 మంది విద్యార్థులలోనూ 70 మంది ఉత్తీర్ణులయ్యారు. ఈ సంవత్సరం నూటికి నూరుమందీ ఉత్తీర్ణులవ్వాలని వారు ఆశించారు.

ఈ ఉన్నత పాఠశాలలో విద్యాబోధన ఇంగ్లీషులో చేయబడుతున్నప్పటికీ, ప్రవేశానికివచ్చే విద్యార్థులసంఖ్య అపరిమితం. ప్రాంతీయభాషలోకూడా విద్యాబోధన ప్రవేశపెట్టడానికి మేనేజ్‌మెంటు వీలుంటే శ్రద్ధతీసుకోవాలని వారు సూచించారు. ఇంగువల్ల ఇంగ్లీష్‌లో విద్యాబోధన చేయటంవల్ల వారికి అసమ్మతి వున్నదని అపోహపడవద్దని చెప్పారు. వారు అధికారంలోవున్నంతవరకూ అవిశ్రాంతంలో భిన్నపడాల్సిన అవసరం లేదని హామీకూడా ఇచ్చారు.

వైజయంతి నాట్యం

హైదరాబాదు, జనవరి 22: హైదరాబాదులోని న్యూసైన్సు కళాశాల, నృపతుంగ వున్నత పాఠశాల కార్యనిర్వాహకులు ఆ విద్యాలయాలకు సంబంధించిన నూతన నిర్మాణాలకు విరాళాలు సేకరించటానికి సమిష్టిగా ఏర్పాట్లు చేసుకున్నారు.

మార్చి 5న, ప్రఖ్యాతి నర్తకి, కుమారి వైజయంతీమాలచే సహాయ నాట్య ప్రదర్శన జరుపబడుతుంది. ముఖ్యమంత్రి డి. సంజీవయ్య ఈ కార్యక్రమానికి ముఖ్య పోషకులు. పి. డబు. డి. మంత్రి శ్రీ ఎ. సత్యనారాయణరాజు పోషకులు.

అభివృద్ధి కార్యక్రమాల్లో స్త్రీలపాత్ర

మంత్రి శ్రీమతి మసూమా బీగం విజ్ఞప్తి

హైదరాబాదు, జనవరి 21: ప్రణాళికా వారోత్సవాల సందర్భంలో నిన్న సాయంకాలం హైదరాబాదు ఆంధ్రయువతీ మండలం హాలులో జరిగిన మహిళాసమావేశానికి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి మసూమా బీగం, అధ్యక్షత వహించారు. జాతీయ పునర్నిర్మాణ కార్యక్రమాలలో స్త్రీలు నిర్వహించవలసిన పాత్రను గురించి వారు వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను స్త్రీలు సద్వినియోగం చేసుకోవాలని వారు విన్నవించారు.

మహిళలు తమబాధ్యతలను సక్రమంగా నిర్వహించి తమ గమ్యస్థానం చేరుకోవటానికి స్త్రీలకు ప్రత్యేకంగా ఒక దృఢమైన సమిష్టిసంఘం నెలకొల్పబడాలని హార్టికల్చర్ మంత్రి సభ్యురాలు శ్రీమతి సీతాపరమానంద్ చెప్పారు.

నూరత్ లో జరిగిన మహిళాసమావేశాలగూర్చి ఈ సమావేశంలో నివేదించారు. శ్రీమతి ప్రేమలతాసుప్తా, నిజాం కళాశాలలోని ఆర్థిక శాస్త్రోపన్యాసకుడు శ్రీ సుబ్రహ్మణ్యం వుపన్యసించారు.

పచ్చి ఎన్నికలలో ముస్లింలీగ్ పోటీ

హైదరాబాదు, జనవరి 21: తెలంగాణా ముస్లింలీగ్ వర్కర్స్ సమావేశంలో అధ్యక్షుడు శ్రీ ఉస్మాన్ బిన్ యతీ అల్రెడ్డీ, రానున్న ఎన్నికలలో పార్లమెంటు, శాసనసభ నియోజకవర్గాలకు ఆంధ్రప్రదేశ్ ముస్లింలీగ్ పోటీ చేయనున్నదని వెల్లడించారు. ఎన్నికలకు పోటీచేస్తారో మొత్తంసంఖ్య ఎన్నికల సంఘం నిర్ణయిస్తుంది.

5 దొంగతనాలలో 5 నెలల శిక్ష

హైదరాబాదు, జనవరి 21: శంకరయ్య అనే దొంగకు, హైదరాబాద్ మేజస్ట్రేట్, 5 దొంగతనం కేసుల్లో ఒక్కొక్క నెల కఠిన కారాగారశిక్ష విధించారు.

ఈ శంకరయ్య విధుల్లో కుళాయిలు తిరితిర చోట్లకువెళ్లి అక్కడి బిందెలూ, బెంబులూ పట్టుకుపోతుండేవాడు.

పాకిస్తాన్ చైనాల సరిహద్దు చర్చలు

భారతదేశంతో వివాదగ్రస్తమైన పాంతాల విషయమే: కరాచీ అధికార్ల వెల్లడి

రావల్పిండి, జనవరి 21: చైనా పాకిస్తాన్‌ల సరిహద్దు నిర్ణయంపై ప్రాథమిక చర్చలకుగాను చైనా ప్రభుత్వ ప్రతినిధివర్గం ఒకటి పాకిస్తాన్ సందర్శించగలదని అధికారవర్గాల ద్వారా నేడిక్కడ తెలియవచ్చింది.

చైనా ప్రతినిధివర్గం ఏ తేదీన వచ్చేదీ ఇంకా నిర్ణయం కాలేదు.

సరిహద్దు నిర్ణయానికి పాకిస్తాన్ చేసిన అభ్యర్థనను చైనా అంగీకరించిందన్న పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ మంజూర్‌కాదిర్ ప్రకటనను విశదీకరిస్తూ, భారత పాకిస్తాన్‌ల మధ్య వివాదంలో ఉన్న సరిహద్దు ప్రాంతాల నిర్ణయాన్నిగురించి తాము చర్చించదలచటంలేదని ఈ వర్గాలవారు పేర్కొన్నారు.

గత సంవత్సరం ఆరంభంలో సరిహద్దు నిర్ణయాన్ని గురించి పాకిస్తాన్ చైనాను అభ్యర్థించినప్పుడు, భారత పాకిస్తాన్ల మధ్య వివాదంలో ఉన్న సరిహద్దు ప్రాంతాల నిర్ణయం విషయంలో తనతో సంప్రదింపులు జరపటానికి చైనా పాకిస్తాన్ తాహతును గురించి పిల్చించి ఉన్నట్లు ఈ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

భారతి భూభాగాలపై చైనా గురాక్రమణ జరపటం, గిల్గిట్ సరిహద్దుల్లో ఈశాన్య హిన్సా ప్రాంతంలోని పాకిస్తాన్ భూభాగంలో చైనా సైన్యాలు పాడుగటాయని వార్తలు రావటం, ఈ మొదలైన సంఘటనలు జరిగినమీదట సరిహద్దు నిర్ణయాన్ని గురించి పాకిస్తాన్, చైనాతో రాయబారాలు ప్రారంభించింది.

అయితే పాకిస్తాన్ మాత్రం, తమ భూభాగంలోకి చైనా సైన్యాలు రావటమేలేదని చెప్తూ వచ్చింది.

ఉద్యోగులు ఉద్యోగాలు

హైదరాబాదు, జనవరి 20: ఒంగోలు అసిస్టెంటు సెషన్స్‌జడ్జి కోర్టులో అదనపు పబ్లిక్‌ప్రాసిక్యూటరుగా భార్జీ తీసుకున్నప్పటినుంచి మూడు సంవత్సరాలు శ్రీ జి. సత్యనారాయణ (అడ్వకేటు, ఒంగోలు)ను ప్రకా. పట్టాభిరామయ్య బదులుగా ప్రభుత్వంవారు నియమించారు.

అనంతపురం న్యాయవాది శ్రీ ఎమ్. వెంకన్న అనంతపూరుజిల్లా ప్రభుత్వ న్యాయవాదిగా మూడు సంవత్సరాల పాటు నియమింపబడ్డారు.

ఇప్పుడు ప్రభుత్వ న్యాయవాది, పబ్లిక్ ప్రాసిక్యూటరు అయినటువంటి శ్రీ జి. వెంకన్న రెడ్డి అనంతపూరుజిల్లా సెషన్స్‌జడ్జి కోర్టులో పబ్లికు ప్రాసిక్యూటరుగా పనిచేస్తారు.

శ్రీ ఎమ్. ఎస్. గుండప్పపెట్టి రెండవ తరగతి మేజస్ట్రేటు అధికారములతో కర్నూలు మేజస్ట్రేటు బెంచిలో సభ్యుడుగా నియమింపబడ్డారు.

శ్రీమతి శారదా నాయక్, శ్రీ బి. ఎస్. లాల్, శ్రీ మొహ. పి. అబ్దుల్ అజీజ్, శ్రీ కె. వెన్నయ్య అనే బెంచి కోర్టుకి మూడవతరగతి మేజస్ట్రేటుఅధికారములతో నియమింపబడ్డారు.

హైదరాబాదు సెరిపరిశోధకశాఖ సెరిభాగంలో డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ వసంత్ రావుతాత్కాలికంగా పోలీసు డిప్యూటీకమిషనర్ (హైదరాబాదు)గా నియమింపబడ్డారు.

శ్రీ ఎమ్. వెంకటరమణరెడ్డిని కెలవు నుంచి పిలిపించి తాత్కాలికంగా కరీంనగర్ పోలీసు సూపరింటెండెంటుగా నియమించారు.

శ్రీ డి. వి. ఎల్. నరసింహమూర్తి ప్రాచేస్ సూపరింటెండెంటుగా ప్రాంతీయ రవాణా ఆఫీసరుగా నియమింపబడ్డారు.

మొదటితరగతి మేజస్ట్రేటుగా వున్న శ్రీ ఎస్. కె. రావు కర్నూలుజిల్లాలో అదనపు జిల్లామేజస్ట్రేటుగా నియమింపబడ్డారు.

శ్రీ ఎమ్. ఎ. ఖాదర్ ఖాన్ నల్గొండ సెషన్స్ విభాగంలో అసిస్టెంటు సెషన్స్‌జడ్జిగా నియమింపబడ్డారు.

మద్రాసులో అక్కౌంటెంటు జనరల్‌గా పదవీ విరమణచేసిన శ్రీ ఎస్. నటరాజన్ ఆంధ్రప్రదేశ్ అక్కౌంటెంటు జనరల్ తరఫున, ప్రభుత్వం తరఫున, మిగిలివున్న పెన్షన్ కేసులను పరిష్కరించేందుకు స్పెషల్ ఆఫీసరుగా నియమింపబడ్డారు.

పి. డబ్ల్యు. డి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ ఎస్. సత్యనారాయణ శెలవు అయినవంటనే డిప్యూటీ చీఫ్ ఇంజనీరుగా పనిచేస్తారు. ప్రస్తుతం అంగుళూరు వున్న కె. వేదాచార్యులు తుంగభద్ర ప్రాజక్టు సూపరింటెండింగ్ ఇంజనీరుగా నియమింపబడారు. అందులో పని చేస్తున్న డిప్యూటీ చీఫ్ ఇంజనీరు (ఇరిగేషన్) శ్రీ ఎమ్. సీతారామశర్మని రిలీవ్ చేస్తారు.

కలకత్తా, జనవరి 22: భూటాన్ మహారాజు, మహారాణి ప్రధాని జవహర్‌లాల్ నేడిక్కడికి వచ్చారు. వారం రోజులపాటు వారు ఢిల్లీ వెళ్ళితారు.

నాగప్రాంత సమస్య

నెహ్రూకు త్వరలో స్కాట్ విజ్ఞాపనం

షిల్లాంగ్, జనవరి 19:— నాగవిద్రోహి నాయకుడు ఫిజో తెరఫున తాము నిర్వహింపవచ్చిన కార్యాన్ని గురించి త్వరలోనే ప్రధాని నెహ్రూకు ఒక విజ్ఞాపనాన్ని అందచేయనున్నట్లు రెవరెండ్ మైకేల్ స్కాట్ ఇవ్వాళ ఇక్కడ తెలిపారు.

స్కాట్ ఈ దేశంవచ్చి మూడు వారాలైంది. ఇక్కడికి వచ్చి రెండు రోజులైంది. ఇవ్వాళే కలకత్తామీదుగా లండన్ బయలు దేరివెళ్తారు. శ్రీ నెహ్రూకు సమర్పించందే ఆ విజ్ఞాపనలో వుండే అంశాలను వెల్లడించటం ఉచితంకాదని ఆయన అన్నారు.

నాగప్రాంత సమస్యను గురించి మొత్తంమీద మీకు ఏమనిపించింది అని అడిగా, 'అవధం వాటిల్లదనే ఆశిస్తున్నాను' అని ఆయనన్నారు. 'అవధం' అంటే మీ వుద్దేశం ఏమిటని అడిగితే, నాగజాతివారిలో అంతర్యుద్ధం అన్నారు. వివిధ వ్యక్తులతో మాట్లాడితే అటువంటిది సంభవించగలదని మీకు అనిపించిందా అని అడిగా, నాగా గుట్టల ప్రాంతానికి తాము వెళ్ళే వీలులేకపోయిందనీ, అక్కడివారు ఏమనుకొంటున్నారో తనకు తెలియదనీ, ఆ అవధం వాటిల్లకుండా నివారించబడగలదనే తాము ఆశిస్తున్నారనీ స్కాట్ అన్నారు. అటు నాగజాతిలో వివిధ వర్గాలమధ్యా, ఇటు నాగజాతికీ భారత ప్రభుత్వానికీ మధ్య సామరస్యం ఏర్పడగలదనే ఆశిస్తున్నామని కూడా ఆయన అన్నారు.

గయవద్ద ప్యాసింజర్ రైలుకు ప్రమాదం

8 పెట్టెలు, ఇంజను పడిపోయిన వైనం

గయ, జనవరి 21: గయకు 94 మైళ్లి దూరంలో తూర్పురైల్వే మండలంలోని ముతాణీ సేమన్ సమీపాన ప్యాసింజర్ రైలుబండికి చెందినకి పెట్టెలు ఇంజను నేటి ఉదయం పట్టాలు తప్పిపోయినవి. ముతాణీ సేమన్‌గయా—మొగల్‌సరాయ్‌మార్గంలో వున్నది. ప్రమాదాలేవీ జరుగలేదని రైల్వే అధికారులు తెలియజేస్తున్నారు. ఈ ప్రాంతంలో రైలు ప్రమాదం సంభవించడం గత మూడునెలలలో ఇది రెండవసారి. మొదటి పాట్నా సమీపంలోని ఫుల్ హామద్ది జరిగింది.

ఖట్మాండూ, జనవరి 21: ప్రజాసోషలిస్టుపార్టీ జనవరి 15 న భారతదేశంలో 'నేపాల్ దినాన్ని' జరిపినందుకు నిరసనగా భారతిపబ్లిక్ దినోత్సవం రోజున జనవరి 26 నేపాలీ రాజధాని నగరంలో అందరూ పెట్రోలు జగుపలపలిసి నదిగా నేపాల్ జాతీయ విద్యార్థి యూనియన్ విజ్ఞప్తి చేసింది.

భారతదేశానికి వ్యతిరేకంగా కరపత్రాలు పంచిపెట్టటంలో ఈ యూనియన్ ఇటీవల ఎక్కువగా పని చేస్తున్నది.

మైసూరు విశ్వవిద్యాలయం

ఫిజిక్స్ బ్లాకుకు సి. వి. రామన్ శంకుస్థాపన

మైసూరు, జనవరి 17: మైసూరు విశ్వవిద్యాలయంయొక్క నూతన పోస్టుగ్రాడ్యుయేట్ పరిశోధనా కేంద్రంలో, నేడు డాక్టర్ సి. వి. రామన్, ఫిజిక్స్ బ్లాకుకు శంకుస్థాపన గావించారు. ఈ పరిశోధనాకేంద్రం మానస గంగోత్రిలో వున్నది.

అత్యద్భుతమైన మానసిక నిజ్ఞానాన్ని, యోగవిద్యోత్సాహాలతో, ధైర్యస్థైర్యాలతో, శాస్త్ర పురోభివృద్ధికి వినియోగింపవలసిందిగా విద్యాలయాచార్యులకు వారు విజ్ఞప్తి చేశారు.

అట్లాస్ లా-ఓ ఫ్యాక్టరీ భవన ప్రారంభోత్సవం

సేలం, జనవరి 20: జట్లాస్ ఏవియేషన్ డైరక్టర్లలో ఒకరైన డా॥ ఎన్నెస్టు యం. సంతిసింగ్ 14 వ తేదీన ఇక్కడి లా-ఓ బాట్లింగ్ కంపెనీ భవనమునకు ప్రారంభోత్సవము జరపటంతో అంతర్జాతీయ ఖ్యాతి పొందిన లా-ఓ పానీయమునకు దక్షిణ భారతములో ప్రజాదరణ ఎక్కువ అయింది.

స్వల్ప కాలంలో పానీయమును సీసాలో పట్టుటకు మంచి ఏర్పాటులు చేసి అందుకు భవనమును కూడా అమర్చినందుకు సేలంజిల్లాకు ప్రతినిధి అయిన శ్రీ ఎస్. యం. పిళ్లేను ఆయన అభినందించారు. ఇతర ప్రాంతాలలోని వారు ఇల్లాంటి ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ లా-ఓ పానీయంతో పాటు గ్రీన్‌టాప్ అనే కొత్తి పానీయం కూడా ఫిబ్రవరి 1 నుండి విక్రయానికి వుంచుతారని డైరెక్టరు చెప్పారు.

నూతన బహుమతి పథకమును విశదము చేస్తూ ఈ పథకము క్రింద 20 బహుమతులు వున్నాయనీ ప్రథమ బహుమతి క్రింద ఇంగ్లండుకు విమాన ప్రయాణ టికెటు ఉచితముగా ఇస్తారని కూడా అట్లాస్ ఎస్టేట్స్ డైరెక్టరు తెలియచేశారు. మధ్య ప్రాచ్య దేశాలలో కూడా మంచి ఆదరముపొందిన ఈ పానీయాలను ఉత్తర భారతదేశములో కూడా ప్రచారము చేయదలచినట్లు చెప్పారు.

శాంతిసౌభాగ్యాలకు చిత్తశుద్ధితో కృషి

సహకారానికి సంసిద్ధత: క్రుశ్చేవ్‌కు కెనెడీ జవాబు

వాషింగ్టన్, జనవరి 22: మానవజాతికి శాంతిసౌభాగ్యాలు చేకూర్చే మహత్తరకార్యక్రమాన్ని చిత్తశుద్ధితో నిర్వహించేరాజ్యాలతో సహకరించడానికి అమెరికా సిద్ధంగావున్నదని అధ్యక్షుడు శ్రీ జాన్ కెనెడీ సోవియెట్ ప్రధాని శ్రీ క్రుశ్చేవ్‌కు నిన్న పంపిన ఒకసందేశంలో పేర్కొన్నారు.

శాంతి సౌభాగ్యాలకై సమష్టిగా జరిగే కృషిలో పాల్గొనాలని అమెరికా ఎంతో కుతూహలపడుతున్నట్లు కూడా శ్రీ కెనెడీ తెలియజేశారు.

శుక్రవారంనాడు అమెరికా అధ్యక్షుడు పదవీస్వీకారం చేసిన శ్రీ కెనెడీనిఅభినందిస్తూ శ్రీ క్రుశ్చేవ్, సోవియట్ అధ్యక్షుడు శ్రీ బెజ్నేవ్ సందేశం పంపారు. దానికి సమాధానంగా శ్రీ కెనెడీ నిన్న పంపిన కేబుల్‌లో పై అంశాలు పేర్కొన్నారు.

శాంతిసాధనకై పునః ప్రయత్నం విషయంలో శ్రీ కెనెడీ చాలా జాగ్రత్తగా వ్యవహరించనున్నట్లు తెలిసింది.

రాయబారాలద్వారా శాంతిసాధనకై కృషిచేస్తామని మొన్న శుక్రవారం నాడు పదవీ స్వీకారం చేసినప్పుడు శ్రీ కెనెడీ చేసిన చారిత్రాత్మక ప్రకటనమట్టకే, రష్యా అమెరికాల సంబంధాలను ముందు తుష్ణంగా శ్రీ కెనెడీ పరిశీలించవచ్చని, ఈ సందర్భంలో విదేశాంగశాఖలో అనుభవజ్ఞులైన అధికారుల సలహాను ఆయన పాటించదలిస్తే, బహుశా మాస్కోలోని అమెరికన్ రాయబారి థాంప్సన్‌కు చర్చలకు పిలిపించవచ్చునని రాజకీయ పరిశీలకులు అంటున్నారు.

మాస్కోలో నిన్న సోవియట్ ప్రధాని శ్రీ క్రుశ్చేవ్ అమెరికన్ రాయబారితో దీర్ఘసంప్రతింపులు జరిపారు. వసంత ఋతువులో అధినాయక సమావేశం జరగాలన్న తన ఆకాంక్షను అమెరికా రాయబారికి నచ్చచెప్పడం క్రుశ్చేవ్ ప్రయత్నమై ఉంటుందని వీరి అభిప్రాయం.

వియత్నాం, లావోస్ తటస్థులపై రష్యాతో సంప్రదింపులకు సిద్ధమో శ్రీ కెనెడీ ప్రభుత్వం స్పష్టం చేయగల సూచనలు గోచరిస్తున్నవి.

భారత గెజటీర్ల ప్రచురణ

హుమయూన్ కబీర్ వివరణ

న్యూఢిల్లీ, జనవరి 19: భారత భౌగోళిక పరిస్థితులను, జీతోష్ణస్థితి, భూమలు, సాంఘిక, సంస్కృతిక చరిత్రలను తెలిపే భారత గెజటీర్ల ప్రచురణ ఈ సంవత్సరం డిసెంబరు చివరలో మొదలుపెడతారని శ్రీ హుమయూన్ కబీరు గెజటీర్ల కేంద్ర సలహా సంఘ సమావేశంలో అన్నారు. 500 పుటలతో మొదటి భాగం డిసెంబరులో మొదలవుతుంది.

మొదటి భాగం పూర్తవగానే రెండవ భాగాన్ని తయారు చేస్తారు. జనాభా లెక్కలు పూర్తవగానే పదేళ్ళలో మార్పు చెందిన ప్రజల సాంఘిక ఆర్థిక జీవనాలు యిందులో వుంటాయి. శ్రీ కబీర్ పై సంఘానికి అధ్యక్షులు.

అంగ్లంలో ప్రచురించిన పిదప, తక్కిన భారతీయ భాషల్లోకి అనువదిస్తారు. ఈ ప్రచురణా కార్యక్రమం బీహారు, బొంబాయి, యు. పి. మద్రాసు, మైసూరు, కేరళ రాష్ట్రాలలో జరుగుతుంది. పది జిల్లా గెజటీర్లను ప్రచురించారని తెలుస్తోంది. ఇంకా కొన్ని తయారవుతున్నాయి.

పంచదార ధరనిర్ణయ సూత్రంలో మార్పు

టారిఫ్ కమీషన్ ప్రశ్నావళి జారీ

బొంబాయి, జనవరి 18—చెరకు ఉత్పత్తిదారులకు పంచదార ఫ్యాక్టరీలవారు చెల్లించవలసిన ధరలను నిర్ణయించేందుకు వీలుగా పంచదార ధరల నిర్ణాయక సూత్రాన్ని పునర్వ్యవస్థీకరించటంపై టారిఫ్ కమీషన్‌వారు ఒక ప్రశ్నావళిని జారీ చేశారు.

గతంలో చెరకు ఉత్పత్తిదారులు తాము అనంవత్సరంలో సరఫరాచేసిన చెరకును పంచదారగా మార్చటంలో ఫ్యాక్టరీవారికైన నికర ఖర్చు దామాషాగా ధరలను నిర్ణయించుకునే వారు. ఈ పద్ధతి 1958—59 నుండి అమలులో ఉన్నది.

టారిఫ్ కమీషన్‌వారు ఈ సంవత్సరం పంచదార ధరల వ్యవస్థను పరిశీలించి పంచదార ధరల నిర్ణయానికి వాలుగు ప్రాంతీయ షెడ్యూలులను తయారు చేశారు. ఈ సిఫార్సులను ప్రభుత్వం ఆమోదించింది. అందువల్ల పంచదార ధరల నిర్ణాయక సూత్రంలో అవసరమైన మార్పులు చేయవలసిన పరిస్థితి ఏర్పడింది.

తిరుపతిలో ఆరోగ్య వసతులకు సహాయం

దక్షిణాది మంత్రులకు సన్మానసభలో పురపాలకసంఘం అభ్యర్థన

(స్వకీయ విలేఖరి)

తిరుపతి, జనవరి 20: ఆరోగ్య శాఖా మంత్రి శ్రీ పి. వి. జి. రాజు స్థానిక పురపాలక సంఘంవారు ఆంధ్ర, మద్రాసు, మైసూరు, కేరళ రాష్ట్రాల ఆరోగ్య శాఖా మంత్రులకు ఏర్పాటు చేసిన సన్మాన సభలో ప్రసంగిస్తూ, దక్షిణాది రాష్ట్రాలు పరస్పరం సహకరించుకొనడానికి పెక్కు మార్గాలు కలవన్నారు. కృష్ణా, గోదావరి నదీ జలాల పంపిణీవంటి సమస్యలపై తాత్కాలికమైన చిక్కులు ఏర్పడినా, చివరకు వివాదాలన్నీ పరిష్కారమై "మన అవసరాలు తీరగా మిగిలిన జలాలు అన్ని ప్రాంతాలకు సహాయంగా వినియోగపడగలవనే" భావించవచ్చునన్నారు.

ఆర్థిక నిపుణులు సామాన్యులకు భీతి కలిగించే అంకెలను చూపినప్పటికీ, అయిదు లేదా ఆరవ ప్రణాళిక నాటికి మీగులు నదీ జలాలన్నీ వ్యవసాయానికి వినియోగపడగలవనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

దక్షిణాది ఆరోగ్యశాఖా మంత్రులకు 16 వ తేదీ సాయంకాలం కౌన్సిల్ హాలులో చెయిర్మన్ శ్రీ పి. మునిరెడ్డి స్వాగతపత్రం సమర్పించారు. మద్రాసు మంత్రి శ్రీ మాణిక్యవేలు, మైసూరు మంత్రి శ్రీ కె. కె. హెగ్డే, కేరళ మంత్రి శ్రీ వి. కే. వేలాయుధన్ సన్మాన సభలో పాల్గొన్నారు.

పురపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ మునిరెడ్డి వీరికి సమర్పించిన సన్మానపత్రంలో చిరకాలనుంచి సంస్కృతికి, విజ్ఞానానికి నిలయంగావున్న తిరుపతి పట్టణం, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ స్థాపనతో హఠాత్తుగా అభివృద్ధి చెందడం ప్రారంభించిందన్నారు. దక్షిణాది ఆరోగ్య మంత్రుల సభ జరిపినందుకు మంత్రి శ్రీ రాజును అభినందిస్తూ, అంటు వ్యాధుల వ్యాప్తికి సంబంధంవున్న తిరుపతివంటి యాత్రా స్థలంలో ఒక ప్రాంతం ఆరోగ్య సమస్యలను చర్చించడంలో విశిష్టత కలదన్నారు. ప్రజలకు, యాత్రీకులకు చక్కని సౌకర్యాలు కలిగించడంలో ఒకప్పుడు తిరుపతి ప్రసిద్ధి చెందిందని, కాని ఈనాడు యాత్రికులు, వచ్చే పోయే మామూలు జనాభా అభివృద్ధితో సమస్యలు పెరిగాయి కాని ఆర్థిక వనరులు పెరగలేదన్నారు. ప్రయాణికులలో పెక్కుమంది బస్సులమీద ప్రయాణం చేస్తున్నందున రైలు యాత్రీకుల పన్నువల్ల వచ్చే రాబడి తగ్గిపోతున్నదని, కనక బస్సుల మీద వచ్చేవారిమీద కూడా యాత్రీకుల పన్ను విధించాలనే సూచనను పునరుద్ఘాటనచేశారు. దక్షిణాదిలోని అన్ని రాష్ట్రాలనుంచి యాత్రీకులు ఇక్కడికి రాగలరు కనక తిరుపతి ఆరోగ్య సమస్యను దక్షిణ రాష్ట్రాల ఉమ్మడి సమస్యగా పరిగణించాలని కోరారు. అంటువ్యాధుల విస్తరణను అరికట్టాలన్న లక్ష్యం దక్షిణాది ఆరోగ్య మంత్రులకు కలదు కనక, తిరుపతిలో ఆరోగ్య సౌకర్యాలను పెంచడానికి వారందరూ ప్రయత్నించాలన్నారు. ఆరోగ్యపు సెస్సు అనేది విడిగా విధించాలని, ఆరోగ్య వసతుల అభివృద్ధికి ఇది ఉత్తమ మార్గం కాగలదని చివరకు శ్రీ మునిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

సన్మానానికి మైసూరు మంత్రి శ్రీ హెగ్డే ముందుగా సమాధానం చెబుతూ, ఆంధ్ర—మైసూరుల సన్నిహిత సంబంధాలను వివరించారు. ఉభయ రాష్ట్రాల మధ్య, సుదీర్ఘమైన సరిహద్దు కలదని, అందులో స్వల్పమైన సర్దుబాట్లు అవసరమైతే సులభంగానే జరిగిపోగలవన్నారు. కన్నడ, తెలుగు భాషల మధ్య వ్యత్యాసం స్వల్పం కనక ఉమ్మడి లిపిని రూపొందించడానికి జరుగుతున్న ప్రయత్నాలు జయప్రదం కాగలవనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఆరోగ

భాషాప్రయుక్త రాష్ట్రాలు ఐక్యతకు గొడ్డలిపెట్టు

శ్రీ సంజీవరెడ్డి హెచ్చరిక

సిల్చార్, జనవరి 21: సిల్చార్ ప్రజలు సమర్పించిన సన్మాన పత్రానికి సమాధాన మిస్తూ, కాంగ్రెసు అధ్యక్షుడు, శ్రీ సంజీవరెడ్డి నిన్న ఇక్కడ భాషా వివాదాలగూర్చి ఒక సమావేశంలో చర్చించుకుని సక్రమంగా పరిష్కరించుకోవటం సముచితమని వెల్లడి చేశారు.

"ఇటువంటి స్వల్పవిషయాలపై కాకుండా దృష్టి దేశపురోగమనం మీద, ఏకీకరణమీద కేంద్రీకరింపబడాలని వారుపేర్కొన్నారు. నిరక్షరాస్యత, దారిద్ర్యం సమూలంగా పెకలించివేసి ఆరిక సౌభాగ్యానికి, సమైక్యతకు భారతీయులు కృషి చేయాలి. దేశాన్ని భాషాప్రయుక్త రాష్ట్రాలుగా విభజించటం సమైక్యతను చన్నగిల్ల చేస్తుందని, అటువంటి కోరికను కలిగివుండటం అనుచితం అని వారు పేర్కొనిరి.

తెనాలికి పారిశ్రామిక నగర్

అసిస్టెంటు డైరెక్టర్ వివరణ

తెనాలి, జనవరి 20: పరిశ్రమల శాఖ అసిస్టెంటు డైరెక్టరు (గుంటూరు) శ్రీ కె. ఎల్. నరసింహారావు ఇక్కడ పారిశ్రామికుల, వ్యాపారుల సమావేశంలో ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన స్వయం సహాయక పారిశ్రామిక నగరాల లక్ష్యాలు, ప్రయోజనాలు వివరించారు.

కనీసం 25 ఫ్యాక్టరీల విభాగాలు ఉన్నప్పుడు ఈ నగర్ నిర్మాణ ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తుంది. విద్యుచ్ఛక్తి, నీటి సన్నలు, రహదార్లు, మురుగు వసతులు ఉమ్మడిగా ఏర్పరచి, చిన్న పారిశ్రామికులుగా స్థిరపడేందుకుగా భూములను దీర్ఘకాలపు కౌలుకు ఇస్తుంది. వీనిలో పారిశ్రామిక సంస్థల భవన నిర్మాణపు ఖర్చులో నూటికి 70 వంతులు రాష్ట్ర పెట్టుబడి సంస్థ లేదా పారిశ్రామిక ఫలాయ చట్టం క్రింద యిస్తారు. పరిశ్రమల యంత్రాలు వగైరాలు కిరీదు చేయడానికి వాని ఖర్చులో నూటికి 75 వంతుల వరకు ఇస్తారు. నిర్వహణ నిధికి అప్పులు స్టేట్ బ్యాంకి, లేదా రాష్ట్ర పెట్టుబడి సంస్థ నుంచి పొందవచ్చు. ఈ పారిశ్రామిక నగర్‌లోని పారిశ్రామికులకు ఒక సంవత్సరానికి సరిపోగల ముడిపదార్థాలు వస్తలు చేస్తారు. పరికరాల కేంద్రం కూడా ప్రభుత్వం ఖర్చుమీద అమరుస్తారు.

తెనాలి చుట్టుపట్ల పారిశ్రామికాభివృద్ధికి గల అవకాశాలను కూడా శ్రీ నరసింహారావు వివరించారు. ఆ తర్వాత జరిగిన చర్చలో పరిశ్రమల వివరాలు తెలుసుకొన్నారు. జిల్లా రైసు మిల్లర్ల సంఘం కార్యదర్శి శ్రీ కె. రోశయ్య పారిశ్రామిక నగర్ ఆవశ్యకతను వివరించారు. సమావేశంలో పాల్గొన్న ప్రతినిధుల ప్రశ్నలకు అసిస్టెంటు డైరెక్టరు సమాధానం చెప్పారు.

తర్వాత పారిశ్రామిక నగర్ ప్రోత్సాహక సంఘం (శ్రీయుతులు గొడవర్తి వెంచయ్య, బమినిచెట్టి వెంకట్రావు, ఆర్. శ్రీనివాసాచారి అన్నవరపు రామనుబ్బారావు, వై. నారాయణరాజు, బి. ఆర్. కె. శాస్త్రి, చుండూరి ఉమామహేశ్వరరావు, వి. నాగభూషణం, బి. వెంకటరెడ్డితో ఏర్పడదారు.

వ్యవసాయానికి చైనా ప్రాధాన్యం

పార్టీ ప్రకటన

పెకింగ్, జనవరి 21: చైనాలో వ్యవసాయ సమస్యలకు ప్రాధాన్యం యికముందు కూడా యివ్వాలని చైనా కమ్యూనిస్టు పార్టీ కేంద్ర సంఘం గత వారంలో సమావేశం జరిపిన మీదట చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నది.

అన్ని వార్తా పత్రికలూ ఈ ప్రకటను పూర్తి పాఠాన్ని ప్రముఖంగా ప్రచురించినవి.

కమ్యూనిస్టుపార్టీ విధానాలు, కమ్యూనులు దేశానికి తగినవని, సరిఅయినవని, అనుభవంబట్టి వెల్లడి అయినదని, అయితే ప్రతికూలతలను తుదముట్టించడానికి కొత్త ఉద్యమం అవసరమని కేంద్ర సంఘం తన ప్రకటనలో విశద పరచింది.

వరుసగా రెండు సంవత్సరాలు వ్యవసాయోత్పత్తి బాగా దెబ్బ తిన్నందువల్ల 1961 లో వ్యవసాయరంగంలో తీవ్ర కృషిజరగాలని, జానీయు ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయం మూలాధారంగా పరిగణించదగునని పార్టీ కేంద్ర సంఘం అభిప్రాయపడింది.

ప్రకృతి ప్రకోపంవల్ల ముడిపదార్థాలు తగినన్ని తత్ఫలితంగా పరిశ్రమల సమస్యలను అధిగమించడానికి చిన్న పరిశ్రమల ద్వారా కృషి సాగించదగునని సూచించింది.

1961 లో భారీ పరిశ్రమలపై కొత్త పెట్టుబడులు తగ్గించి, ఉన్న పరిశ్రమలలో ధాన్యోత్పత్తి, వాణ్యానికి వాణ్యమూ ఇవ్వడానికి తీవ్ర కృషి సాగించాలని విశదపరిచింది.

ప్రభుత్వ అధీనంలోని పరిశ్రమలు

అశోక్ మెహతా అభిరణ

బొంబాయి, జనవరి 17: మన ప్రభుత్వ యాజమాన్యానఉన్న సంస్థలు పని చేస్తున్న తీరును పరిపాలనావిధానాన్ని నిర్మాణ వ్యవస్థను క్షుణ్ణంగా పరిశీలించాలని ప్రజా సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ అశోక్ మెహతా నేడిక్కడ అభ్యర్థించారు.

మన సామ్యవాదం నేడు చాల అనాకర్షణీయంగా, కేవలం ఒక పోస్టాఫీసు సోషలిజంగా రూపొందే ప్రమాదం ఉంది. ఈ ప్రమాదం నుండి బయటపడి పరిపాలనావ్యవస్థ జటిలంగా రూపొందకుండా ఉండాలంటే, ఈ ప్రభుత్వ సంస్థ పరిపాలనా, నిర్మాణ, నిర్వహణ వ్యవస్థలను క్షుణ్ణంగా పరిశీలించాలి." అని శ్రీ మెహతా అన్నారు.

"పోస్టాఫీసు సోషలిజం — దీన్ని ఎలా మార్చటం" అన్న అంశంపై ప్రసంగిస్తూ, శ్రీ మెహతా అమెరికా అర్థికవేత్త శ్రీ గాల్‌బెయిత్ అభిప్రాయాలను ప్రస్తావించారు. శ్రీ గాల్‌బెయిత్ భారత ప్రభుత్వరంగాన్ని ఒక పోస్టాఫీసు సోషలిజం అని అభివర్ణించి ఉన్నారు. శ్రీ గాల్‌బెయిత్ అభిప్రాయంపై వ్యాఖ్యానిస్తూ శ్రీ మెహతా, భారత సోషలిజం స్థంభించిపోవాల్సిన అవసరంలేదని అన్నారు.

"బ్రిటన్‌లో అనేక సంఘాలున్నాయి. ఆ యా సంఘాలు ప్రభుత్వ సంస్థల పరిపాలనా వ్యవస్థను పరిశీలించి సిఫార్సులు చేస్తున్నాయి. అందువల్ల అనేకవిధాల పురోభివృద్ధికి అవకాశం కలుగుతూవుంది. అనేక మార్పులు జరుగుతూ ఉన్నాయి. అలాగే మన ప్రభుత్వ సంస్థలను కూడా క్షుణ్ణంగా పరిశీలించాలి.

ప్రభుత్వసంస్థలు పాదుపుకూ, పెట్టుబడికి ప్రముఖరంగంగా రూపొందాలి. ప్రభుత్వ సంస్థలలో లాభమే ఏకైక లక్ష్యం కాకపోయినా, ప్రభుత్వరంగం మన అభివృద్ధి రంగమనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఈ రంగంలో శీఘ్రవ్యాప్తి కనుగుణమైన విపరీతమైన లాభాలు రావాలి.

ప్రభుత్వరంగ యాజమాన్యంలోని సంస్థల నిర్వహణకు ప్రస్తుతం ప్రభుత్వోద్యోగులు నియమించబడుతున్నారు. ఆర్థిక పారిశ్రామిక వ్యవస్థలను ప్రత్యేకించి నిర్వహించకపోతే పోస్టాఫీసు సోషలిజం ప్రభావం మనపై ప్రసరించక తప్పదు. ప్రభుత్వోద్యోగులకు బదిలీలు ఉంటాయి. తరచుగా బాధ్యతలు మారుతూ ఉంటాయి. ఇందువల్ల ప్రభుత్వ సంస్థల స్వయంప్రతిపత్తి దెబ్బ తింటుంది. సంస్థల విస్తృతికి ఈ విధానం ఒక పెద్ద అవరోధం. మన ప్రభుత్వ రంగం చలనరహితంగా రూపొందుతుండటం చాలా ఆందోళనకరం.

ప్రస్తుతంవున్న జాయింటుస్టాకు కంపెనీ విధానంమారి, పబ్లిక్ కార్పొరేషన్‌లను స్థాపించాలి. మరీ పెద్దవిగా రూపొందిన సంస్థలను పరిపాలన కనుగుణమైన విధంగా విభజించాలి. ప్రభుత్వరంగంలో గుత్తవ్యాపారాన్ని తొలగించాలి. జాతీయం చేయబడిన పరిశ్రమలకూ, వ్యాపారరంగ పరిశ్రమలకూ పోటీని ప్రోత్సహించాలి.

హిందూస్థాన్ ఉక్కు కంపెనీ ఒక పెద్ద భూతంలా రూపొందుతూ, బెదిరిస్తూ ఉంది. ఈ కర్మాగారాన్ని విభజించాలి.

ప్రభుత్వంయొక్క కార్మిక విధానం మారాలి. జరుగవలసింది చాలా ఉంది. చిత్తరంజన్‌వంటి సంస్థలలో కార్మికసంఘాలనే అనుమతించటంలేదు. ఉక్కు నగరాలలో తమ కనుకూలమైన కార్మిక సంఘాలను మాత్రమే అనుమతిస్తున్నారు. స్వేచ్ఛగా వోటింగ్‌ను అనుమతిస్తూ, పోటీసంఘాలను కృషిచేయనివ్వటంలేదు. కార్మిక సంఘాలు స్థాపించుకునేందుకు కార్మికులకు తగు ప్రోత్సాహం ఇస్తేనే కాని ఏ ప్రభుత్వసంస్థా జయప్రదంగా కృషిచేయజాలదు.

మన యువక పారిశ్రామిక ఇంజనీర్లు సాంకేతికులలోని నైతికశక్తిని బలహీనపరుస్తున్నాం. అలా జరుగనివ్వరాదు. వారికి తగు ప్రోత్సాహం ఇవ్వాలి. వారికి బాధ్యతను తెలియజెప్పాలి. పెద్దపెద్ద కార్యక్రమాలను నిర్వహించటానికి అర్హతగల యువక సాంకేతికులను నియమించాలి.

ఏ దుర్గాపూర్ విషయమో తప్ప మిగిలిన పారిశ్రామికవాడలన్నీ అంతస్తులకు, హోదాలకు అనుగుణంగా నిర్మితమయ్యాయి. వాడలలో బీదలు అనేక కష్టాల నెదుర్కొంటున్నారు. మురికివాడలు వెలుస్తూఉన్నాయి. ఇలా జరగకుండా ఈ పారిశ్రామికవాడలకు తగు పథకాలను కార్మికశ్రేయస్సు కనుగుణంగా నిర్మించాలి" అని శ్రీ అశోక్ మెహతా అన్నారు.

విద్యార్థులలో జాతీయతా ప్రబోధం

సంపూర్ణానంద్ అధ్యక్షతన పరిశీలకి సంఘం

న్యూఢిల్లీ, జనవరి 17: ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ సంపూర్ణానంద్ కేంద్ర విద్యాశాఖ శిక్షణ శాఖ విస్తృతచేయబడిన ఒక సంఘానికి అధ్యక్షుడుగా వుండేందుకు అంగీకరించారు.

యువతలో జాతీయ దృష్టిని విద్యార్థులలో జాతీయ భావం పెంపొందటానికి ఏ రీతి చేయాలో ఈ సంఘం పరిశీలిస్తుంది.

లోక్‌సభాపతి శ్రీ అనంతశయనం అయ్యంగార్ మద్రాసులో 17-వ తేదీన రోటరీక్లబ్బు సభ్యుల సమావేశంలో ఉపన్యసించారు. క్లబ్బు అధ్యక్షుడు శ్రీ వాసుదేవరావు, కార్యదర్శి ఎతిరాజ్ ప్రభృతులను ఈ చిత్రంలో చూడవచ్చు.

పెద్దాపురంలో తయారుచేసిన దశావతార విగ్రహాలను ఇటీవల శ్రీ తిరుపతి వేంకటేశ్వరునికి బహూకరించారు. డాక్టర్ తిరువెంగళాచారి, ఈరంకి లక్ష్మీనారాయణ, ఈమని వెంకటలక్ష్మీనారాయణ, భారతుల సుబ్బారావు ప్రభృతులు వున్నారు.

ముత్యాలమ్మ జాతర్లో కొట్లాట

జగన్నాథపురంలో 30 మంది అరెస్టు

(స్వకీయ విలేఖరి)

తాడేపల్లిగూడెం, జనవరి 17: ఇక్కడికి పదిమైళ్ళ దూరంలో వున్న జగన్నాథపురంలో ముత్యాలమ్మ జాతర సందర్భంలో వచ్చిన వివాదంలో పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ జక్కా కెట్టి శ్రీ రామమూర్తి, శాలూకా పోలీసుస్టేషను సబ్-ఇన్‌స్పెక్టరు శ్రీ అబ్దుల్ అజీజ్, కొందరు పోలీసులతో సకాలంలో జోక్యం కలిగించుకొని పెద్ద కొట్లాటను తప్పించారు.

ఈ గలాటాలో గాయపడిన ఉభయ పక్షాలకు చెందిన ఎనిమిదిమందిని చికిత్స కోసం ఇక్కడికి తీసుకువచ్చారు. ఉభయపక్షాలకు చెందిన 30 మందిని అరెస్టుచేసి ఇక్కడకు తీసుకువచ్చారు.

గత పంచాయతీ ఎన్నికలనుంచి జగన్నాథపురంలో పార్టీ తగాదాలు వున్నాయి. కులాలవారీగా ఇవి ఏర్పడాయి.

ఈ రోజు ఉదయం గ్రామదేవత ముత్యాలమ్మకు బలిగా ముందు ఎవ్వరి జంతువును ఇవ్వాలనే విషయంలో తగాదావచ్చి కర్రలతో కొట్టుకున్నారు. దీని ఫలితంగా ఎనిమిదిమంది గాయపడ్డారు. ఈ అరెస్టులు జరిగాయి.

కాళిదాస కృతులపై రాజధానిలో గోష్ఠి

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 21: ఉస్మానియా విశ్వవిద్యాలయం సంస్కృతి యం. ఎ. విద్యార్థులు కవికుల గురువగు కాళిదాస కృతులన్నిటిమీద వ్యాసములను ప్రాసి ఒక గోష్ఠి నిర్వహింపబడినది. జనవరి 4 వ తేదీనుండి 20 వరకునున్న కార్యక్రమ మీ క్రింది విధముగా జరిగింది. ప్రతిరోజూ మధ్యాహ్నము 12-40 x॥కు కార్యక్రమము ప్రారంభింపబడినది.

జనవరి 9 వ తారీఖున శ్రీమాన్ సి. రంగాచార్యులవారి అధ్యక్షతన జరిగిన సభలో శ్రీ బి. జి. కుక్క (యం. ఎ. ఫైనల్) ఆంగ్లములో 'ఋతుసంహారము' మీద వ్యాసమును చదివిరి. ప్రతిదినము వ్యాసము, చర్చ సంస్కృతములోనే జరుగవలెనని అధ్యక్షులు సూచించిరి.

10 వ తేదీ నాడు శ్రీమాన్ ఇ. వి. రాఘవాచార్యుల వారు అధ్యక్షతన వహింపగా జి. డి. బేకేల్ గారు (యం. ఎ. ఫైనల్) ఆంగ్లమున కుమారసంభవమును గూర్చి వ్యాసమును చదివిరి. కుమారసంభవము నకు గల ప్రాముఖ్యమును గూర్చియు, దాని భాషాంతరీకరణముల గూర్చియు ఉపన్యసించిరి.

11 వ తేదీన శ్రీమాన్ అగ్నిహోత్రం రామానుజ తాతాచార్య స్వామిగారు రఘువంశమును గూర్చి ఉపన్యసించిరి. శ్రీ ఖండేరావు దేశపాండేగారు అధ్యక్షతన వహించిరి. శ్రీ స్వామిగారు రఘువంశ వాఙ్మయచిత్రమును, ఆనాటి రాజకీయ పరిస్థితులను విశదీకరించిరి.

12 వ తేదీనాడు శ్రీ గోపాల వేదాలంకార్ గారి అధ్యక్షతన మురళీధర కులకర్ణిగారు (ఎం. ఎ.) సంస్కృతిమున 'మాళవికాగ్నిమిత్రము'మీద వ్యాసమును చదివిరి. నాటకమండలి నిర్వాహకుని ప్రాముఖ్యమునుగూర్చి అధ్యక్షులు ఉపన్యసించిరి. 16 వ తేదీ శ్రీ ఖండేరావు దేశపాండేగారు అధ్యక్షతన వహింపగా కె. వి. పటవర్ధన్ (యం. ఎ. ఫైనల్) 'విక్రమోర్వశీయం' మీద వ్యాసమును చదివిరి. కాళిదాసు ఒకటవ శతాబ్దమునకు చెందివుండు నని, విక్రమోర్వశీయం నాటకీయత్వమునుగూర్చి ప్రసంగించిరి. 17 వ తేదీన శ్రీ భట్ అధ్యక్షతన శ్రీ లక్ష్మణమూర్తి (యం. ఎ.-ప్రి) 'శాకుంతలము' మీద ఆంగ్లములో వ్యాసమును చదివెను. కాళిదాసుని ఆధ్యాత్మిక జీవనమునుగూర్చి అధ్యక్షులు ప్రసంగించిరి.

18 వ తేదీ శ్రీ వి. ఆర్. శాస్త్రిగారు అధ్యక్షతన శ్రీ జి. వి. యస్. శర్మగారు 'కాళిదాసు' అను విషయమునుగూర్చి వ్యాసమును చదివిరి. అధ్యక్షులు, కాళిదాస వాల్మీకుల కవిత్వసంపదలి సామ్యములను, కాళిదాస కవితలోని సామ్యములను గూర్చి ప్రసంగించిరి. శ్రీమాన్ (ఎం. ఎ. ఫైనల్) చివరి రోజున జరిగినసభలో కృతజ్ఞతాభి నందనలు సమర్పించారు.

కృష్ణా, ఖమ్మం జిల్లాల్లో గనుల త్రవ్వకం

డైరెక్టరు ఉత్తర్వులు అమలుకాకుండా నిలుపుతూ ఆంధ్ర హైకోర్టు నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 21: కృష్ణా, ఖమ్మం జిల్లాల రిజర్వు అడవుల్లో ఖనిజ తత్వశాలకు సంబంధించిన బోండర్ల పరిశీలనను కొన్ని అర్హతలు, నిబంధనలు నిర్ణయిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గనులు, భూగర్భ పరిశోధనశాఖ డైరెక్టర్ జారీచేసిన ఉత్తరువులకు వ్యతిరేకంగా రాజ్యాంగంలోని 226 వ అధికరణం క్రింద దాఖలు చేయబడిన ఒక రిట్ దరఖాస్తును ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ యస్. శేషాచలపతి అంగీకరించారు.

ఈ విషయంలో గనుల శాఖ డైరెక్టర్ జారీచేసిన ఉత్తరువులను నిలిపి ఉంచదలసినదిగా (స్టే) న్యాయమూర్తి ఆదేశించారు.

1954-57 మధ్య కనీసం 75 టన్నుల ఖనిజాన్ని తక్కువ కాకుండా సాధించిన వ్యక్తులు మాత్రమే బోండర్లు, డైరెక్టరు, వార్తాపత్రికలలో ఒక నోటీసు ప్రకటించి ఉన్నారు. 1961 జనవరి 17 లోగా ఈ బోండర్లు తమకు అందాలని ఆయన సూచించారు.

బోండర్ల పరిశీలనకు డైరెక్టర్ నిర్ణయించిన నిబంధనలను పరిశీలించగా అవి నిరర్థకమైనవని కోరుతూ దరఖాస్తుదారుడు కంట్రాక్టరు - ఈ రిట్ దాఖలు చేశారు. 1954-57 మధ్య 75 టన్నుల ఖనిజాన్ని సాధించినవారికి మాత్రమే డైరెక్టరు ప్రకటించిన నోటీసు వర్తిస్తుందనీ ఈ నిబంధనలను గనుక అమలు జరిపినట్లయితే ఇతరులను మినహాయించి ఏదో ఒక ప్రత్యేకవర్గం వారికి అవకాశం ఇచ్చినట్లు అవుతుందని ఈ కంట్రాక్టరు వాదించారు. రాజ్యాంగంలోని 14 వ అధికరణానికి ఈ పద్ధతి విరుద్ధమని గూడా ఆయన పేర్కొన్నారు.

అడ్వకేట్ జనరల్ శ్రీ యం. సూర్యనారాయణ, టి. యస్. సుబ్రహ్మణ్యం ఆదిదారుల తరఫున కోర్టులో హాజరైనారు.

శ్రీశైల ఆలయ పునరుద్ధరణ

రామస్వామి అయ్యర్ సంఘం ప్రశంస

మంగళగిరిలో క్షేత్రాన్ని సరైన స్థితిలో ఉంచాలని సలహా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, జనవరి 17: ఆంధ్రప్రదేశ్, మద్రాసులలో దేవాలయాల పునరుద్ధరణకు చాలా కృషి జరిగిందని భారతప్రభుత్వం నియమించిన దేవాదాయాల దర్యాప్తు సంఘం అధ్యక్షుడు డాక్టర్ సి. పి. రామస్వామి అయ్యర్ నేడిచ్చట ప్రశంసించారు.

గుంటూరుజిల్లాలోని మంగళగిరి గోపురం, దక్షిణాది గోపురాలన్నింటికంటె పెద్దదని, దీనిని కూడా సరైన స్థితిలో వుంచారన్నారు. పునరుద్ధరణ అనేది దీక్షగా నిరంతరం కొనసాగవలసిన కార్యక్రమం అన్నారు.

దేవాదాయ సంఘం వారు హైదరాబాదు సమీపంలోవున్న యాదగిరి గుట్టలోని ప్రాచీనమైన నరసింహస్వామి ఆలయాన్ని కూడా సందర్శించారు.

కీకారణ్యంలో, కొండల మధ్య, సుందరంగా అందుబాటుకాని చోటవున్న శ్రీశైలదేవాలయాన్ని కూడా కొన్ని గంటలు ప్రయాణం చేసి చేరుకొనేటట్టు చేశారన్నారు. అక్కడి యాత్రీకులకు కలిగించిన సౌకర్యాలు, విరివిగా వచ్చిన విరాళాలను గురించి ప్రస్తావిస్తూ తిరుపతితో సమానంగా శ్రీశైలాన్ని అభివృద్ధి చేసినందుకు పరి. సి. పి. హర్షం ప్రకటించారు. శ్రీశైల ఆలయంలోని పరిశుభ్రత, ఏర్పాట్లలోని దక్షతిమాత్రమే కాక అక్కడ కొనవచ్చిన ఉత్సాహం, ధార్మికచింతన చూచి ఈ సంఘం వారు ఆశ్చర్యపోయారు. ఇలాంటి కేంద్రాలలో మతబోధనకు, పురాణకాలక్షేపాలు, పురాణపఠనం, రోజూ పురాణగోష్ఠులకు కూడా ఏర్పాట్లు వుండాలని తమకుగల అభిప్రాయాన్ని పునరుద్ఘాటన చేశారు.

ఈ సంఘం వారు భద్రాచలం, వాల్తేరు కూడా సందర్శిస్తున్నారు.

అంబూరు సోదరులకు సన్మానం

సుప్రసిద్ధ నాదస్వర విద్వాంసులు అంబూరు సోదరులు కె. సి. శిఖామణి, కె. సి. రాజగోపాలులకు శ్రీ గౌతమీ గ్రంథాలయ ఆవరణలో రాజమండ్రి పుర ప్రముఖులు, శ్రీ రావణం శ్రీరాములు అధ్యక్షతను ఘన సన్మానం జరిపారు. శ్రీయుతులు సీ. ఎం. మునిరామయ్య (తిరుపతి), పి. మునిస్వామి (బెంగుళూరు) డోలువాద్య ప్రసిద్ధులు కూడా అంబూరు సోదరద్వయంతోబాటు సత్కరించబడ్డారు. జిల్లా సుబ్బారావు, వాడ్రేవు బాపిరాజు, భాషా సేవక శ్రీ రంప శంకరశాస్త్రి, వైద్యశేఖర పాన్నాడ వెంకట్రాద్రి, తెన్నేటి రామశంకరం ప్రసంగించారు. కళాకారులు నలుగురూ నాదస్వర కచేరీ జరిపి శ్రోతల నానంద పరచారు.

జాతి రక్షణకు పోరే మార్గంకాదు

శిక్షణ, క్రమశిక్షణ ముఖ్యమని నెహ్రూ సూచన

న్యూఢిల్లీ, జనవరి 20: రక్షణ అంటే అర్థం పోరాటమే గాదని దేశ రక్షణకు ఇంకా అనేక విధాల ప్రజలు సహాయపడవలసి ఉన్నదని ప్రధాని నెహ్రూ చెప్పారు. లోక్ సహాయక్ సేనకు చెందిన 175 మంది సిబ్బంది సమావేశంలో ప్రసంగిస్తూ లోక్ సహాయక్ సేనలో చేరు పొందిన శిక్షణను ప్రశంసించారు. శిక్షణ, క్రమశిక్షణ, ఉంటే ఉత్తమ పౌరులుగా రూపొందగలరని, జాతి కనుపడ ప్రజలపై నే ఆధారపడి ఉన్నదని, కనుక అందరూ తగు శిక్షణ పొందాలని సూచించారు.



మేనర్స్ గ్రైప్ మిక్చర్

వాడి మఖముమీద చిరునవ్వు రావడము చూడండి

ఇది ఒక మేనర్స్ ఉత్పత్తి

మేనర్స్ గ్రైప్ మిక్చర్ పాపాయి యొక్క వాయు రోగము, కడుపునొప్పి, విరేచనాలు రోగమును సౌమ్యముగా నివారించును. పక్షవచ్చేటపుడు కళగు కడుపులోని అన్నవికారాలు రాకుండా చేయుటలో కూడ అది సహకరించును.

టినోపాల్

పిల్లతో స్నేహము చేయండి



మాలు మరియు రేయాన్‌లను తెల్లగా చేసే టినోపాల్ బివిఎన్ క్రొత్త ఆకర్షణీయమైన రంగు రంగుల కార్డును మీద నుండి యీ పిల్లి చిరునవ్వులా చిందుతూ మీకు కనిపిస్తుంది.

ఈ పిల్లి మీకు నాణ్యతకు గ్యారంటీ యిస్తుంది-ఎందుకంటె మీరు కర్తీ సరకు కొనకుండా రక్షణనిచ్చుటకు గెయిగీ ప్రేరు మార్కు రిజిస్టరుచేయబడినది.

ఈ పిల్లి 26 గ్రాముల టినోపాల్ చారవిరోధకమైన పీలుచేయబడి పారదర్శకమైన ప్లాస్టిక్ కంటెయినరులో అందచేస్తుంది.

టినోపాల్ బివిఎన్



తెల్ల దుస్తులను అన్నిటికన్న తెల్లగా చేయును

టినోపాల్ బి. ఆర్. గెయిగి, ఎస్. ఎ. బెసె, స్విట్జర్లాండ్ వారి రిజిస్టరుచేయబడిన ట్రేడు మార్కు.

తయారుచేయువారు : సుహ్రాద్ గెయిగి ప్రైవేట్ లిమిటెడ్, వాడి వాడి బరోడా

ఏకైక డిస్ట్రిబ్యూటర్లు : సుహ్రాద్ గెయిగి ప్రైవేటింగ్ ప్రైవేట్ లిమిటెడ్ పి. ఓ. బాక్సు 965, బొంబాయి 1

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S RadhaKrishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor: Smabhu Prasad. Phone: Madras 2544 & 21747 Hyderabad: 5703.